ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

శుక్రవారం 17, ఫిబ్రవరి 2023 | 16 పేజీలు

## నిర్దేశిత లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలి



16లో...

రాష్ట్ర ప్రభుత్వం ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి

వీడియో కాన్ఫరెన్స్ సమీక్షలో ఉన్నత స్థాయి అధికారులకు ఆదేశాలు




2లో..

# సర్కారు సూచనలు పట్టించుకోని.. బ్యాంకర్లు

రైతులకు తప్పని లీగల్ నోటీసులు

లబోదిబో మంటున్న అన్నదాతలు

**ఖమ్మం ప్రభాతవార్త :** రుణమాఫీపై ఒక స్పష్టతను ఇస్తూ ఇటీవల ప్రభుత్వం బ్యాంకర్‌లకు పలు సూచనలు ఇస్తూ ఆదేశాలు ఇచ్చినా బ్యాంకర్లు పట్టించుకోవడం లేదు. పాత రుణాలు మాఫీ కాక కొత్త రుణాలు పుట్టక వ్యవసాయ రైతులు అప్పుల సుడిగుండంలో కొట్టుమిట్టాడుతున్నారు. పాత రుణాల మాఫీ కాక కొత్త రుణాలు దొరకక వ్యవసాయ రైతాంగం బ్యాంకుల్లో డిఫాల్టర్‌ల జాబితాలో చూపిస్తుండడంతో వ్యవసాయ రైతాంగం ఉక్కిరి బిక్కిరి అవుతుంది. వాస్తవంగా ప్రభుత్వ ఎన్నికల హామీల్లో భాగంగా డిసెంబర్ 11,2018 లోపు ఒక లక్షరూపాయలలోపున్న పంట రుణాలను మాఫీ  చేస్తున్నట్లు హామీలు కురిపించారు. ఇచ్చిన హామీల మేరకు రుణమాఫీ చేస్తున్నట్లు ప్రభుత్వం మార్గదర్శకాలు జారీ చేసింది. మాఫీ చేయనున్న ఒక లక్షరూపాయలలోపు ఉన్న రుణాలను నాలుగు దఫాలుగా రైతుల ఖాతాలో జమ చేయనున్నట్లు విధి విధానాలను ఖరారీ చేసి బ్యాంకర్లకు ఆదేశాలు జారీ చేశారు.



## పాలేరు నుంచి షర్మిల తెలంగాణను పాలిస్తుంది

వైఎస్ఆర్‌కు పాలేరుతో రుణానుబంధం

ఎల్లప్పుడూ ఖమ్మం జిల్లా అండగానే ఉంది

వైఎస్ఆర్ టీపీ కార్యాలయాన్ని ప్రారంభించిన విజయమ్మ

ఖమ్మం రూరల్, ప్రభాతవార్త

పాలేరు నుంచే వైఎస్ షర్మిల తెలంగాణను పాలిస్తుందని వైఎస్ విజయమ్మ అన్నారు. ఖమ్మం జిల్లా ఎల్లప్పుడూ తమ కుటుంబానికి అండగా ఉందని తెలిపారు. గురువారం వైఎస్ఆర్ టీపీ పార్టీ కార్యాలయాన్ని స్థానిక సాయి గణేష్‌నగర్‌లో వైఎస్ విజయమ్మ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఈ కార్యాలయం తాత్కాలికమేనని జూలై 8న వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతి సందర్భంగా శాశ్వత కార్యాలయం ప్రారంభించుకుందామని తెలిపారు. తెలంగాణకు సింహద్వారం ఖమ్మం అయితే.. ముఖ ద్వారం పాలేరు అవుతుందన్నారు. ఇక నుంచి ఎవరికి ఏ కష్టం వచ్చినా ఈ ఆఫీస్ అడ్రస్ అవుతుందని తెలిపారు. పేద ప్రజలంటే రాజశేఖర్‌రెడ్డికి ఎంతో ప్రేమన్నారు. చనిపోయే వరకు వారి కోసమే పరితమించారని తెలిపారు. మాట తప్పని మడిమ తిప్పని వైఎస్ కుటుంబంలో పుట్టిన వైఎస్ షర్మిలమ్మ కూడా ఇచ్చిన మాట తప్పదన్నారు. ప్రజా ప్రస్థానం

2లో..



2లో...

## సీతారామ ప్రాజెక్టుకు నీవెందుకు టెండర్ వేశావు

ధరణిలో నీ భూములు ఎంటర్ కాలేదా

నీకు 120 ఎకరాల భూమి ఉంది

నిజం కాదా

పాంగులేటిపై ఎమ్మెల్సీ తాతా మధుఫైర్

ఖమ్మం కార్పొరేషన్, ప్రభాతవార్త

సీతారామ ప్రాజెక్టు 15 ఏండ్లు అయినా పూర్తి కాదన్న పొంగులేటి శ్రీనివాసరెడ్డి పూర్తి కాని ప్రాజెక్టుకు టెండర్ ఎలా వేశారని  బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సీ తాతా మధు ప్రశ్నించారు.



16లో..

## ఆరోగ్యాల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలి

-ఎస్పీ డాక్టర్ వినీత్.జి ఐపిఎస్

-పోలీసులకు మెగా వైద్య శిబిరాన్ని ప్రారంభించిన ఎస్పీ



9లో...

## జిల్లా కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన భద్రాద్రి దేవస్థానం నూతన ఈవో

# సర్కారు సూచనలు పట్టించుకోని బ్యాంకర్లు

(మొదటి పేజీ తరువాయి..)

తొలి విడత రూ.25వేల లోపు పంటల రుణాలు ఉన్న రైతుల ఖాతాల్లో సదరు నిధులు జమ చేస్తున్నట్లు ఆదేశాలు జారీ అయినా నెలలు గడిచిపోతున్నా నేటికి అనేక మంది రైతులకు రూ.25వేలలోపు ఉన్న రైతుల ఖాతాలో మాఫీ నిధులు జమకు నోచుకోని సంఘటనలు ఈ ప్రాంతంలో కోకొళ్ళలు ఉన్నాయి. మరో దఫా రూ.50వేల లోపు రుణాలు మాఫీ చేస్తున్నట్లు ప్రభుత్వం నుండి మరో దఫా బ్యాంకర్లకు ఆదేశాలు జారీ అయినా నేటికి సుమారుగా రూ.37వేల లోపు రుణాలు మాత్రమే మాఫీ అయినట్లు బ్యాంకర్ల నుండి సమాచారం తెలుస్తుంది. ఇటీవల వాణిజ్య బ్యాంకులు రుణమాఫీ నిధులు రైతుల ఖాతాల్లో జమకు నోచుకోకపోవడంతో రైతులకు లీగల్ నోటీసులు పంపిస్తూ తీవ్రవేధింపులకు గురిచేస్తున్నారని రైతులు ఆవేదన వెలుబుచుతున్నారు. ఇటీవల రుణామాఫీ నిధులు విడుదల చేసిన ఏ రైతుకు ఎన్ని నిధులు జమ అయ్యాయో సదరు వివరాలు సైతం భాధిత రైతులకు బ్యాంకులు వెల్లడించిన వెనుక ఉన్న ఆంతర్యం ఏమిటని పలువురు రైతు సంఘాల ప్రజలు ప్రశ్నిస్తున్నారు. పాత రుణాలు మాఫీ కాక, కొత్త రుణాలు పుట్టక బకాయి రుణాలు చెల్లించలేని రైతులను డిఫాల్టర్ల జాబితాలో బ్యాంకుర్లు చేర్చుతుండడంతో రైతు కుటుంబాలకు మరే ఇతర రుణాలు తీసుకోకుండా సిబిల్స్ కోర్ పడిపోతుంది. ఫలితంగా కనీసం మరే ఇతర బ్యాంకుల్లో ఎటువంటి రుణాలు పొందలేక వ్యవసాయ రైతాంగం ఉక్కిరిబిక్కిరి అవుతుంది. ఇటీవల నిర్వహించిన బడ్జెట్ అసెంబ్లీ సమావేశాల్లో రైతుల రుణాలను మాఫీ చేసినట్లు అసెంబ్లీ సాక్షిగా వెల్లడించినా బ్యాంకర్ల నుండి మాత్రం అన్నదాతలకు రుణాలు చెల్లింపాలనే వేదింపులు మాత్రం ఆగడం లేదు.

# సీతారామ ప్రాజెక్టుకు నీవెందుకు టెండర్ వేశావు

(మొదటి పేజీ తరువాయి..)

ఆర్థికంగా లబి ్ధపొందేందుకు టెండర్ వేసి తర్వాత ప్రాజెక్టు పూర్తవుతుందో లేదోనంటూ కల్లబొల్లి కబుర్లు చెబుతావా అంటూ ధ్వజమెత్తారు.వైరా ఆత్మీయ సమ్మేళనంలో మాజీ ఎంపి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కేసీఆర్ ప్రభుత్వంపై చేసిన విమర్శలపై ఎమ్మెల్యే రాములు నాయక్‌తో కలిసి గురువారం విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. అభివృద్ధికి చిరునామాగా ఉన్న తెలంగాణలో బురద చల్లటానికి ప్రయత్నిస్తే ప్రజాగ్రహంలో కొట్టుకొని పోక తప్పదని అన్నారు. అభివృద్ధి, సంక్షేమానికి బీఆర్ఎస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తున్నదని ఈ క్రమంలోనే చేరికలు జరిగి శ్రీనివాస్ రెడ్డి పార్టీలో చేరారని అన్నారు. తాను ఆస్తులు కూడబెట్టుకుని పార్టీపై నిందలు వేయడం గురివింద సామెతగా ఉందని ధ్వజ మెత్తారు. పార్టీలో ఉన్న నాయకులందరూ సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ నామజపమే చేస్తున్నారని శ్రీనివాస్ రెడ్డి అన్నారని, ఆయన బీఆర్ఎస్ పార్టీలో ఉన్నప్పుడు ఎవరి జపం చేశారని ఆగ్రహించారు. నాడు పొగిడిన నోటితోనే నేడు ఆరోపణలు చేయడం రాజకీయ పరిపక్వతకు అద్ధం పడుతుందని అన్నారు. బీఆర్ఎస్ నాయకులు సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్‌ల గురించి గొప్పగా చెప్పకుండా మోడీ,రాహుల్ గురించి మాట్లాడతామా అంటూ ప్రశ్నించారు. ధరణి తప్పుల కుప్పగా మారిందని పొంగులేటి అంటున్నారని ఆయనకు చెందిన 108 ఎకరాల భూములు ధరణిలో ఎంటర్ కాలేదా అని తాతా మధు ప్రశ్నించారు. పొంగులేటి విమరి ్శంచే ప్రతి మాటకు తన దగ్గర సమాధానం ఉందని ఇప్పుడు తన మానసిక పరిస్థితి బాగోలేదని ఎద్దేవా చేశారు. ప్రజా కోర్టులోతనకు శిక్ష పడటం ఖాయమని ప్రజలు అన్ని గ్రహిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ కూరకుల నాగభూషణం,ఖమ్మం నగర అధ్యక్షులు పగడాల నాగరాజు,జిల్లా రైతు సమన్వయ సమితి సభ్యులు నల్లమల వెంకటేశ్వర్లు, కార్పొరేటర్ కమర్తపు మురళి, మాజీ జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఖమర్, తెలంగాణ ఉద్యమ కారులు సుబ్బరావు తదితరులుపాల్గొన్నారు.

# ఉద్యమ కాలాన్ని మళ్లీ ముదుంచడం నరేంద్రునికి సాధ్యం

## కేసిఆర్ జన్మదినం తూర్పులో పర్వదినం 2వ రోజు

## నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలతో తెలంగాణ ధూంధాం




ప్రభాతవార్త పోచమ్మమైదాన్:

వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్న ముఖ్యమంత్రి కేసిఆర్ జన్మదిన వేడుకలకు మంత్రులు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు మేయర్ హాజరై కేసిఆర్ జన్మదిన వేడుకలు రాష్ట్రాన్ని అబ్బురపరిచేలా జరుగుతున్నాయని కితాబు ఇచ్చిన విషయం తెలిసిందే. గురువారం ఈ వేడుకలకు హాజరైన మాజీ కూడా చైర్మన్ మఱ్ఱి యాదవరెడ్డి, కళాత్మకంగా కళ్లకు కట్టినట్టుగా ఏర్పాటు చేసిన ఫోటో గ్యాలరిని ఎమ్మెల్యే నరేందర్‌తో కలిసి వీరు వీక్షించారు. గ్యాలరీలోఏ ఫోటోలు వీక్షిస్తున్నంత సేపు ఎమ్మెల్యే కూడా చైర్మన్ ఉద్యమంలో ఆనాడు పడ్డ శ్రమ, ఆ పోరాటాన్ని గుర్తు చేసుకోవడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నరేందర్ మాట్లాడుతూ ప్రాణాలను పణంగా పెట్టి తెలంగాణ సాధించిన ముఖ్యమంత్రి తెలంగాణ అభివృద్ధి ప్రధాన కేసిఆర్ జన్మదిన వేడుకలు ప్రతి సంవత్సరం గొప్పగా నిర్వహిస్తున్నామని ఈ సంవత్సరం ఉద్యమ స్పూర్తితో ప్రజలకు అర్ధమయ్యేలా ముఖ్యమంత్రి ఉద్యమ చరిత్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు ఉట్టిపడేలా ఫోటో ఎగ్జిబీషన్, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా మాజీ కూడా చైర్మన్ యాదవరెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే నరేందర్ ఇంత గొప్పగా ముఖ్యమంత్రి కేసిఆర్ జన్మదిన వేడుకలు నిర్వహించడం అభినందనీయం అనిత సాధ్యమని అన్నారు. ప్రతి సంవత్సరం సరికొత్త ఆలోచనలతో వేడుకలను నరేందర్ నిర్వహిస్తున్నాడని ఇలా ఉద్యమ పోరాట ప్రతిమ, అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ఛాయాచిత్రాల రూపంలో చూపించాలనే ఆలోచన రావడం నరేందర్ గొప్పతనమన్నారు. ఉద్యమ సమయంలో లాఠీలు, తూటాలు ఎదుర్కొన్న సందర్భంలోని ఈ ఛాయాచిత్రాలను వీక్షిస్తున్నంత సేపు పాత జ్ఞాపకాలు నెమరు వేసుకన్నామన్నారు. నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నరేందర్ నడిపిస్తున్నాడని భవిష్యత్తు అంతా నరేందర్‌దే అని మర్రి అన్నారు. అనంతరం సాయంత్రం జరిగిన కార్యక్రమాలు జబర్దస్త్ టీం కురిపించిన నవ్వుల జల్లులు, చిన్నారుల కళాత్మక నృత్యాలు, తెలంగాణ సంస్కృతిక వైభవాన్ని చాటిచెప్పిన శీర్షికలు అందరిని అలరించాయి. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, కార్పొరేటర్లు, రాష్ట్ర నాయకులు, కార్యకర్తలు పాల్గొని జనసంద్రంతో అజంజాహి మైదానం కిక్కిరిసిపోయింది.

# నూతన వదూవరులకు ఇనుగాల చారిటబుల్ ట్రస్ట్ జ్ఞాపిక

నడికూడ,ప్రభాతవార్త:

నడికూడ మండలం కౌకొండ గ్రామం ఎండి గౌరి కాలియా దంపతుల పుత్రిక సామియా బేగం వివాహానికి మరియు అదే గ్రామంలోని మేకల ఇందిరా-పోచయ్య కుమారుడు మేకల కిరణ్-భార్గవి రిసెప్షన్ ఫంక్షన్‌కు పరకాల నియోజక వర్గం కాంగ్రేస్ పార్టీ ఇంచార్జ ఇనుగాల వెంకట్రామిరెడ్డి హాజరయి నూతన వదూవరులను ఆశీర్వదించారు.అనంతరం వారికి ఇనుగాల చారిటబుల్ ట్రస్టు నుండి జ్ఞాపికను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఇనుగాలతో పాటు నడికూడ మండల అధ్యక్షుడు బుర్ర దేవేందర్ గౌడ్,ప్రధానకార్యదర్శి మలహాల్‌రావు,గ్రామ కమిటి అధ్యక్షుడు మేకల చిరంజీవి ,పేర్వాల భాస్కర్‌రావు,నాయకులు నవీన్,ఈర్ల చిన్ని,చందుపట్ల రాజిరెడ్డి,దేవ్ రామేష్ తదితరులు పాల్గొన్నారు.



# పాలేరు నుంచి షర్మిల తెలంగాణను పాలిస్తుంది

(మొదటి పేజీ తరువాయి..)

పాదయాత్ర వైఎస్ ఆర్ బంగారు పాలన కోసమేనని అన్నారు. షర్మిలమ్మ అడ్రస్ ఎక్కడంటే పాలేరేనని చెబుతున్నామన్నారు. రానున్న రోజుల్లో రాజకీయంగా షర్మిల పాలేరు నిర్ణయం గుమ్మంగా అవుతుందని తెలిపారు. ప్రతీ కుటుంబంలో షర్మిలమ్మను గుండెల్లో పెట్టుకుంటారన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో పులివెందుల ఎలాగో.. తెలంగాణలో పాలేరు తమకు అటువంటి స్థానం అని అన్నారు. నాలుగు కోట్ల ప్రజలకు అండగా ఉంటూ పాలేరు నుంచే తెలంగాణను పరిపాలిస్తుందని తెలిపారు. మంచి నాయకులుంటేనే మంచి పాలన సాధ్యమవుతుందన్నారు. ఖమ్మం జిల్లా ఎప్పుడూ తమకు అండగా ఉంటుందని, రాజశేఖర్‌రెడ్డి ఉన్నపుడు ఎక్కువ స్థానాలు ఈ జిల్లాలో గెలుచుకున్నట్లు ఆమె గుర్తు చేశారు. వైఎస్ఆర్ సీపీ నుంచి కూడా ఎక్కువ సీట్లు గెలుచుకున్న విషయాన్ని తెలిపారు. వైఎస్ఆర్ పాలనలో మొదలైన ప్రాజెక్టులు నేటికీ పూర్తి కాలేదని, షర్మిలమ్మ చేతుల మీదుగానే ప్రారంభమవుతాయని అన్నారు. ఈ జిల్లా నుంచి మెజార్టీ సంఖ్యతో పాటు ఈ నియోజకవర్గ ప్రజలు షర్మిలను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆమె కోరారు.

# కెసిఆర్ గారడి మాటలు ఇక తెలంగాణలో చెల్లవు

## తూర్పు బిజెపి కంటెస్టెడ్ ఎమ్మెల్యే కుసుమ సతీష్ బాబు

వరంగల్ ప్రభాతవార్త ఫిభ్రవరి 16:

ఎన్నికలు రాగానే గారడి మాటలు చెప్పి తిరిగి అధికారంలోకి రావాలని టిఆరెస్‌ను బిఆర్ఎస్‌గా మార్చినంత ఈజీగా పార్టీని మాటలను మార్చినంత మాత్రాన ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని వరంగల్ తూర్పు బిజెపి కంటెస్టెడ్ ఎమ్మెల్యే కుసుమ సతీష్ బాబు అన్నారు. గురువారం 24వ డివిజన్ పరిదిలో శక్తి కేంద్రం ఇంచార్జి ఆనంద్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన స్ట్రీట్ కార్నర్ సమావేశానికి ముఖ్య అతిధిగా కుసుమ సతీష్ బాబు పాల్గొన్నారు, ఈ సంధర్బంగా ఆయన కాలని ప్రజలతో మాట్లాడుతూ తెలంగాణ బిజెపి రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న ప్రజా గోస బిజెపి భరోస కార్యక్రమంతో బిఆర్ఎస్ అక్రమాలను ప్రజలకు తెలపాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రజలకోసం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను వివరించాలని ఇంచార్జీలకు కార్యకర్తలకు నాయకులకు సూచించారు. నియోజక వర్గ స్థాయిలో ఎమ్మెల్యేతో పాటు అనుచరులు కార్పోరేటర్ల అక్రమాలను ప్రజలకు తెలపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు నంద కిషోర్, రాష్ట్ర కార్యవర్గ సబ్యులు రత్నం సతీష్ షా, సీనియర్ నాయకులు సముద్రాల పరమేశ్వర్, మార్టిన్ లూథర్, ప్రచార కార్యదర్శి భైరి శ్యాం, ఆకారపు మోహన్, సమన్ తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# గూడూరులో ఆధ్యాత్మిక సందడి

గూడూరు, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త

శివనామస్మరణతో గురువారం గూడూరు పట్టణం తెల్లవారింది. పట్టణమంతా పరమేశ్వరుడి భక్తి కీర్తనలు, వేదమంత్రాలతో మారుమోగిపోయింది. మహాశివరాత్రి పర్వదినాన్ని పురసక్కరించుకొని మూడు రోజుల పాటు నిర్వహించనున్న ఉత్సవాలు గురువారం నుండి ప్రారంభమయ్యాయి. ఉత్తవాల నేపథ్యంలో గుడి ప్రాంగణంతో పాటు పట్టణమంతా కాషాయ జెండాలతో నింపారు. ప్రధాన వీధుల వెంట లౌడ్ స్పీకర్లు ఏర్పాటు చేసి భక్తి గీతాలను, పూజా కార్యక్రమాలను వినిపిస్తుండంతో పట ్టణంలో ఆధ్యాత్మిక సందడి నెలకొంది. ఉత్సవాల తొలిరోజు కార్యక్రమంలో భాగంగా సుప్రభాత సేవతో ప్రారంభించి వేదపారాయణం చేసారు. మహా గణపతి పూజ, పుణ్యాహవచనం, పంచగవ్యప్రాశనం, అఖండ ప్రజ్వలన, రక్షాబంధనం, అంకురార్పణ, అగ్నిప్రతిష్టాపన, గణపతి, రుద్ర హోమాలు, మంత్రపుష్ప ఆరాధనలు చేపట్టారు. ఆలయ ప్రాంగణంలోని యాగశాలలో ఇందుకొరకు ఏర్పాట్లు చేసి పూజలు నిర్వహించారు. తీర్థప్రసాద వితరణతో పాటు ఆలయ ప్రాంగణంలో అన్నదాన కార్యక్రమం కూడా నిర్వహించారు. కాగా ఈనెల 17న కూడా ప్రత్యేక పూజా కార్యక్రమాలు, హోమాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటి ప్రతినిధులు తెలిపారు. గురువారం నాటి కార్యక్రమాల్లో ఆలయ కమిటి ప్రతినిధులతో పాటు పలువురు భక్తులు పాలుపంచుకున్నారు.

# నేరుగా వరి విత్తే విధానంతో ఖర్చు తక్కువ

## జిల్లా వ్యవసాయ అధికారి గౌస్ హైదర్

ములుగు, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త :

నేరుగా వరి విత్తే విధానంతో రైతులకు ఖర్చు తక్కువగా వస్తుందని, అలాగే దిగుబడి కూడా వస్తుందని జిల్లా వ్యవసాయ అధికారి గౌస్ హైదర్ అన్నారు. ములుగు మండలంలోని కాశిందేవిపేట గ్రామ శివారులోని వరి పంటలను గురువారం ఏఓ సంతోష్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరి పంటకు నారుమడి వేయకుండా ప్రధాన పొలంలో నేరుగా వరి విత్తడం వలన రైతులకు కూలీల ఖర్చు తక్కువ కావడమే గాక పంట కాలం తగ్గుతుందని తెలిపారు. వరిలో కాండం తొలిచే పురుగు వస్తుందని దీని నివారణకు కార్పస్ హైడ్రోక్లోరైడ్ 2 గ్రాములు లీటరు నీటికి లేదా క్లోరాంత్రిపోర్ 60 గ్రాములు ఎకరాకు లేదా గుళికల రూపంలో ఎకరాకు 4 కిలోలు వాడి నివారించుకోవచ్చని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఓ సంతోష్, ఏఈఓలు, రైతులు పాల్గొన్నారు.

# శివరాత్రికి ముస్తాబైన శివాలయాలు

కల్లూరు, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త

రేపు జరిగే శివరాత్రి ఉత్సవాలకు మండల పరిధిలోని శివాలయాలు ముస్తాబయ్యాయి. కల్లూరు మండల పరిధిలోని పుల్లయ్య బంజర్ రోడ్‌లో గల శివాలయం, చిన్నకోరుకొండిలోని భ్రమరాంబ శివాలయం, చెన్నూరు శివారు రావికంపాడులో గంగ దేవుళ్ళు దేవాలయం, కనకగిరి శివాలయం, కల్లూరు పెద్ద చెరువు



కట్టపై ఉన్న శివాంజనేయస్వామి దేవాలయం, ఎన్ఎస్‌పి క్రాస్ రోడ్‌లో ఉన్న వీరభద్రస్వామి దేవాలయంలలో మూడు రోజుల పాటు జరిగే శివరాత్రి ఉత్సవాలకు శివాలయాలు రంగు రంగులతో, విద్యుత్ దీపాల కాంతులతో ముస్తాబయ్యాయి. ఈ సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలు మూడు రోజుల పాటు ఘనంగా జరిగేందుకు ప్రత్యేక ఏర్పాట్లను ఆలయ కమిటి ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాలను ఏసిపి రామాంజనేయులు, సిఐ హనూక్, ఎస్ఐ రఘు ఆలయ ఆవరణలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా శాంతిభద్రతలను ఏర్పాట్లు పూర్తి చేశారు.

శ్రీ కాశీ మహాదేవ క్షేత్రం ఆలయ చరిత్ర...



పూర్వం కాకతీయుల కాలంలో 11వ శతాబ్దంలో వెలిసిన శ్రీ శివాలయ దేవస్థానము ఇక్కడ లింగాకారంలో వెలిసిన శ్రీ స్వామివారికి అభిషేకములు చేసినచో కోరికలు తప్పక నెరవేరుతాయని భక్తుల నమ్మకం. ఈ ఆలయం ఇటీవల కాలంలో శిధిలావస్థలో ఉండుట వలన దేవాదాయ శాఖ వారి ఆధ్వర్యంలో భక్తులు మరియు కాకతీయ సిమెంట్ షుగర్స్, ఇండస్ట్రీస్ వారి సహాయ సహకారములతో ఆలయ జీర్ణోద్ధరణ జరిగింది. ప్రతి రోజు నిత్య దూప దీప



నైవేద్యములతో దేదీప్య మానంగా వెలుతున్న ఈ ఆలయంలో స్వస్తి శ్రీ చాంద్రమానేన శ్రీ శుభ కృత్ నామ సంవత్సర మాఘ బహుళ చతుర్దశి 18వ తేదీ శనివారం మహాశివరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని ప్రత్యేక అభిషేకములు జరుగుతున్నట్లు ఆలయ పరిపాలకులు ఎస్వీడీ ప్రసాద్ తెలిపారు. 17వ తేది శుక్రవారం సుప్రభాత సేవ, గణపతి పూజ, పుణ్యాహవాచనం, అభిషేకములు, తీర్థ ప్రసాద వినియోగములు, అంకురారోపణ, శివ హృత నామ అర్చన తీర్ధ ప్రసాదముల వినియోగం, 18వ తేదీ మహాశివరాత్రిని పురస్కరించుకుని సుప్రభాత సేవ, మహాన్యాసన పూర్వక ఏకవార రుద్రాభిషేకములు ప్రారంభం, రాత్రి గం.



10.00లకు పార్వతీ పరమేశ్వర్లు కళ్యాణ మహోత్సవం లింగోద్భవ కాలా విశేష అభిషేకములు, 19వ తేది సుప్రభాతసేవ, మహాన్యాస పూర్వక రుద్రాభిషేకములు, కళ్యాణ స్వామి వారి ఊరేగింపు లాంటి ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరుగుతాయని ఆలయ కమిటి మరియు పరిపాలకులు తెలిపారు. ఈ మూడు రోజుల పాటు జెయింట్ వీల్, కోలాటం నృత్య ప్రదర్శన, మిమిక్రీ, మాట్లాడే బొమ్మ, ఇంద్రజాల ప్రదర్శన తదితర సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతాయని ఆలయ కమిటీ మరియు పరిపాలకులు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో పాల్గొని భక్తులు దేవుని ఆశీర్వాదాలు పొందాలని ఆలయ ఈఓ ఎస్‌విడి ప్రసాద్, ఆలయ కమిటి చైర్మన్ శివలీల కృష్ణ భక్తులను కోరారు.

## నేరాలు-దారుణాలు

### గుండెపోటుతో వీఆర్ఏ మృతి

కల్లూరు, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త



కల్లూరు మండల పరిధిలోని బత్తులపల్లి గ్రామానికి చెందిన వీఆర్ఏ ఎక్కిరాల వెంకటేశ్వర్లు (55) గురువారం ఉదయం గుండెపోటుతో మృతిచెందారు. మృతుడికి భార్య, పిల్లలు ఉన్నారు. అతని మృతిపట్ల తహశీల్దార్ బాబ్జి ప్రసాద్, ఎంపిపి బీరవల్లి రఘు, జెట్పీటీసీ కట్టా అజయ్‌కుమార్, సర్పంచ్ శీలం సత్యనారాయణరెడ్డి, ఆర్ఐ అన్వర్, స్టాలిన్‌లతో పాటు వీఆర్ఏల సంఘం అధ్యక్షులు శ్రీనివాసరావు, నాయకులు షరీఫ్, హనుమంతరావు తదితరులు నివాళులర్పించారు. నల్లరిబ్బన్లతో నిరసన వ్యక్తం చేశారు.

### వైభవంగా ప్రారంభమైన సరస్వతి స్వామి మందిర వార్షికోత్సవాలు



కామేపల్లి, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త :

కామేపల్లి అవధూతేంద్ర సరస్వతి స్వామి వారి 28వ, మందిర వార్షికోత్సవాలు గురువారం అత్యంత వైభవంగా ప్రారంభమైయ్యాయి. ఈ



సందర్భంగా అవధూతేంద్ర సరస్వతి స్వామి సీతారామ రాధాకృష్ణులకు పూజలు నిర్వహించారు. అనంతరం ఏడు రోజుల పాటు జరిగే అఖండ హరే రామనామ సంకీర్తన సప్తహాలను ప్రారంభించారు. దీంతో పాటు 40సార్లు హనుమాన్ చాలీసా పారాయణం జరిగింది. వేడుకలను అవధూతేంద్ర భక్తమండలి అధ్యక్షులు గొట్టిపర్తి శివాజీ, ముదిగొండ సర్వలక్ష్మీ, కేసగాని వెంకటేశ్వర్లు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భక్త మండలికి చెందిన గొట్టుపర్తి నాగభూషణరావు, పెరుగు సైదులు, నాగుబండి హన్మంతరావు, కోటగిరి రాము, సాంబ, కె.నాగయ్య, భాగ్యమ్మ, బైరోజు శ్రీనివాసాచారి తదితరులు పాల్గొన్నారు.

### నేడు కల్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ

అశ్వారావుపేట రూరల్, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త:

మండలంలోని లబ్దిదారులకు కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకం ద్వారా మంజూరి కాబడిన చెక్కులను నేడు అనగా శుక్రవారం పంపిణీ చేయనున్నట్లు స్థానిక తహశీల్దార్ విల్సన్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో ఉదయం 10గంటలకు జరిగే ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు ముఖ్య అతిధిగా హాజరౌతారని ఆయన చేతుల మీదుగా లబ్దిదారులు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. మండలంలో మొత్తం 26 మంది లబ్దిదారులకు చెక్కులను పంపిణీ చేయనున్నట్లు తెలిపారు.

### శ్రీనివాసరావుకి నివాళి అర్పించిన మదన్‌లాల్



వైరా, ఫిబ్రవరి16,ప్రభాతవార్త:

వైరా మున్సిపాలిటీ పరిధిలో పల్లిపాడులో ధనేకుల శ్రీనివాసరావు దశదిన కార్యక్రమంలో పాల్గొన్న వైరా మాజీ శాసనసభ్యులు బానోతు మదన్‌లాల్ శ్రీనివాసరావు చిత్రపటానికి నివాళి అర్పించారు. నివాళి అర్పించిన వారిలో మేదరమెట్ల శ్రీనివాసరావు, మాదినేని ప్రసాద్, నల్లబోలు వెంకటరెడ్డి, యండ్రాతి గోపాలరావు తదితరులు ఉన్నారు.

### శివాలయం ఆలయ ప్రతిష్ట, ధ్వజస్తంభం

బోనకల్, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త :

ఎల్ గోవిందాపురం గ్రామంలో శివాలయంలో ఆలయ ప్రతిష్ట, ధ్వజస్తంబం కార్యక్రమంలో సీఎల్పీ లీడర్ మల్లు భట్టి విక్రమార్క, అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నదానం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎల్ గోవిందాపురం సర్పంచ్ ఉమ్మినేనిబాబు, యువజన కాంగ్రెస్ నాయకులు ఉమ్మినేని రమేష్‌బాబు, కోటేశ్వరరావు, రాహుల్, సాయి, కోసూరి ప్రవీణ్, నాయకులు, తదితరులుపాల్గొన్నారు.

### వరిగడ్డి దగ్ధం

వైరా, ఫిబ్రవరి16,ప్రభాతవార్త:



మండల పరిధిలోని పాలడుగు గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దగ్గర ట్రాక్టర్‌పై వెళుతున్న వరిగడ్డి విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వలన దగ్ధమైంది. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. గన్నవరం గ్రామానికి చెందిన కోరె వెంకటేశ్వర్లు అనే రైతు తన సొంత ట్రాక్టర్‌పై వరిగడ్డి లోడ్ చేసుకొని పాలడుగు గ్రామం జిల్లా పరిషత్ పాఠశాల వద్దకు రావడంతో విద్యుత్‌వైర్ తగిలి వరిగడ్డి పూర్తిగా దగ్ధమైంది సంఘటన స్థలంలో ట్రైనీ కలెక్టర్ రాధిక గుప్తా ప్రత్యేక చొరవ తీసుకొని పాఠశాల విద్యార్థులకు ఎటువంటి హాని సంభవించకుండా మంటలను ఆర్పడానికి వెంటనే పంచాయతీ సిబ్బందికి ఆదేశించారు. పంచాయతీ సిబ్బంది అప్రమత్తమైన ట్యాంకర్‌తో నీళ్ళు తీసుకొచ్చి మంటలను ఆర్పివేశారు. దగ్ధమైన వరిగడ్డి విలువ సుమారు రూ.15వేలు ఉంటుందని అంచనా వేశారు. ఈ ఘటనలో ఎటువంటి ప్రాణం నష్టం జరగలేదు. సంఘటన స్థలంలో మండల ఎంపిఓ జ్యోస్నాదేవి, సర్పంచ్ శీలం రమాదేవి, కార్యదర్శి గరికపాటి కుమార్, అంగన్‌వాడీ టీచర్ రేణుక, పంచాయతీ సిబ్బంది ఉన్నారు.



### వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయంలో శివరాత్రికి ఏర్పాట్లు

అశ్వారావుపేట రూరల్, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త:

మండల కేంద్రం అశ్వారావుపేటలో గల శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి పంచాయతన దేవాలయంలో మహ శివరాత్రి మహోత్సవ వేడుకలకు సిద్ధం చేస్తున్నారు. మహాశివరాత్రి పురస్కరించుకొని శ్రీ బాల త్రిపుర సుందరి సమేత సదాశివ సోమేశ్వర స్వామివారి కళ్యాణ మహోత్సవాన్ని శనివారం నిర్వహించనున్నారు. ఈ నేపధ్యంలో ఆలయంలో విఘ్నేశ్వరపూజ, పుణ్యాహవచనము, పంచగవ్యప్రాశన, మండపారాధన, కలశస్థాపన, అంకురార్పన, అఖండ దీపారాధన, ధ్వజారోహణ, మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, సహస్ర కుంకుమార్చన జరపనున్నారు. రాత్రి 12గంటలకు స్వామివారికి లింగోద్భవ సమయంలో రుద్రాభిషేకములు అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. కావున భక్తులెల్లరూ విచ్చేసి కల్యాణ మహోత్సవమును తిలకించాలని వాసవి కన్యకాపరమేశ్వరి దేవస్థాన కమిటీ కోరింది.




## మణుగూరులో పర్యటించిన ఆర్డీవో

మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 16:



భద్రాచలం ఆర్డీవో రత్నకళ్యాణి గురువారం మణుగూరు మండలంలో విస్తృతంగా పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా ఆమె తొలుత సీతమ్మసాగర్ ప్రాజెక్టు కరకట్ట నిర్మాణంలో కోల్పోతున్న సింగరేణి సంస్థ భూములను పరిశీలించారు. అనంతరం బీటీపీఎస్ రైల్వేలైన్ నిర్మాణంలో ఇండ్లు కోల్పోయిన నిర్వాసితులకు పంపిణీ ఏసిన ఇండ్ల ప్లాట్లను సమితిసింగారం, రామనుజవరం గ్రామాల్లో పరిశీలించారు. అనంతరం మణుగూరు తహశీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మణుగూరు తహశీల్దార్ కె.నాగరాజు, ఆర్ఐలు తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థికసహాయం

మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 16:



సింగరేణి సంస్థ మణుగూరుఏరియా పీకేఓసీ-2 పవర్‌సెక్షన్ ఉద్యోగులు గురువారం ఇటీవల పీకేఓసీ ఎంప్లాయిస్ కోఆపరేటివ్ క్రెడిట్ సొసైటీలో పనిచేస్తూ రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన ముత్యాలమ్మనగర్‌కు చెందిన తెన్నేటి రవిచంద్ర కుటుంబానికి రూ.15,100 ఆర్థికసహాయాన్ని అందజేశారు. తొలుత రవిచంద్ర చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి, కటుంబసభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో పవర్‌స్టేషన్ ఉద్యోగులు రామారావు, మార్ఫ్స్, సుధాకర్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## మణుగూరు ఏరియా జీఎంను కలిసిన మైనింగ్ సూపర్వైజర్లు

మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 16:

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచందర్‌ను స్థానిక జీఎం కార్యాలయంలో గురువారం ఏరియా మైనింగ్ సూపర్వైజర్లు కలిసి భూపాలపల్లి కేటీకే ఓసీపీ-3 యాజీ ప్రాజెక్టులో జరిగిన గని ప్రమాదానికి మైనింగ్ సిబ్బందిని బాధ్యులను చేస్తూ తీసుకున్న క్రమశిక్షణ చర్యలను ఉపసంహరించుకోవాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిక్కసాని రవి, అభిలాష్, ఉపేందర్, సుబ్బరాజు, రామకృష్ణ, మైనింగ్ సూపర్వైజర్లు, సర్దార్‌లు, సిబ్బంది పాల్గొన్నారు.



# ఇంట్లో ఉన్నా.. ఫైన్ పడుద్ది

- యజమానులు వేరైనా చలానాలన్ని ఒక్కరికే..
- ఇష్టానుసారంగా చలానాలు విధిస్తూ వాహనదారులను ఇబ్బందులు పెడుతున్న ట్రాఫిక్ పోలీసులు..

మణుగూరు క్రైమ్,ఫిబ్రవరి 16 ప్రభాతవార్త:

వాహనాలు ఇంట్లో ఉన్నా ఫైన్‌లు పడతాయండీ.. అది ఏలా అంటే..వాహనచోదకులు నిబంధనలు అతిక్రమిస్తే పోలీసులు కెమెరాలతో ఫోటోలు తీసి జరిమానాలు విధిస్తున్నారు. పూర్తి సమాచారం తెలుసుకోకుండానే వెబ్‌సైట్‌లో వివరాలు నమోదు చేస్తుండడంతో ఒకరికి బదులు మరొకరు చలాన్లు కట్టాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. ప్రతి పోలీస్‌స్టేషకు టార్గెట్‌ల వారిగా చలానాలు






విధించడంతో ప్రస్టేషన్‌లో పోలీసు సిబ్బంది ఎవరికి చలానా వేస్తున్నామో కూడా అర్థంకాని పరిస్థితులలో చలానాలను పంపిస్తున్నారు. దీని మూలంగా వాహనం మనది కాకపోయిన,ఆ ప్రదేశానికి మనం వెళ్లక పోయిన గాని నేరుగా మొబైల్ నంబర్‌కు చలానాలు పద్దాయంటూ రావడంతో వాహనదారులు బెంబేలెత్తుతున్నారు. ఇటువంటి సంఘటనలే ఏడుళ్ళ బయ్యారం, భద్రా చలం పోలీస్‌స్టేషన్‌ల వారి నుండి నమోదు అయ్యాయి. వివరాల్లోకి వెళితే.. మణుగూరు పట్టణానికి చెందిన ఓ విలేకరికి గత రెండు సంవత్సరాలుగా ఇంట్లో పార్క్ చేసి ఉన్న ప్యాషణం వీడి బయటకు పోని ద్విచక్ర వాహనానికి సైతం పోలీసులు మూడుసార్లు హెల్మెట్ లేకుండా




ప్రయాణించినట్లు చలానాలు విధించారు. కాగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలంలోని ఏడుళ్ళ బయ్యారం క్రాస్‌రోడ్‌లో 2021 నవంబర్ 28వ తేదిన (టిఎస్ 25ఎఫ్ 2055) పల్సర్ ద్విచక్రవాహనాన్ని హెల్మెట్ లేదని ఆపిన బయ్యారం పోలీసులు దానికి చలానా వేయాల్సింది పోయి..(వాహన యజమాని పక్కనే ఉన్నాకూడా) టిఎస్ 28ఎఫ్ 2055 పేరుతో మణుగూరుకు చెందిన ప్లాటినా ద్విచక్ర వాహనానికి చలానా విధించారు. అదేవిధంగా భద్రాచలం చెక్‌పోస్ట్ వద్ద 2022 ఏప్రిల్ 23వ తేదిన తనిఖీలు చేపట్టిన పోలీసులు..ఇది మరీ దారుణం బైక్‌పై ప్లస్ క్లినిక్ స్టికర్ కనబడుతున్నా,వాహనంపై అసలు నంబర్ ప్లేట్ కూడా లేకున్నా.. దానికి విధించాల్సిన చలానా కూడా మణుగూరుకు చెందిన టిఎస్ 28ఎఫ్ 2055 మరలా ప్లాటిన వాహనానికి విధించడంతో ఆశ్చర్యానికి గురైయ్యాడు. ఆ సమయంలో తన ద్విచక్రవాహనం ఆ ప్రదేశంలో లేకపోయిన చలానాలు విధించడం పట్ల ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. పోలీస్‌లు చేస్తున్న ఈ చర్యల మూలంగా ఈ చలానాలపై ఎవరిని సంప్రదించాలో..తనకు సంబంధం లేని చలానాల నుండి ఏలా బయట పడాలో అర్థం కాక తప్పని పరిస్థితుల్లో చలానాలు చెల్లించాల్సిన దుస్థితి నెలకొంది. పోలీస్‌శాఖ సరైన విచారణ జరపకుండా చలానాలు విధించడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మణుగూరు మండల పోలీసులు మాత్రం ఏవిధమైనా చలానాలు విధించలేదని తెలుస్తోంది.

## కళ్లబొల్లి మాటలు నమ్మొద్దు

- రానున్న ఎన్నికల్లో కేసీఆర్‌ను ఇంటికి సాగనంపాలి
- బీజేపీ పినపాక నియోజకవర్గ కన్వీనర్ పున్నం భిక్షపతి

మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 16:



కేసీఆర్ చెప్పే కళ్లబొల్లి మాటలు నమ్మవద్దని ప్రజలు వాస్తవాలను గ్రహించి రానున్న ఎన్నికల్లో కేసీఆర్‌ను ఇంటికి సాగనంపాలని బీజేపీ పినపాక నియోజకవర్గ కన్వీనర్ పున్నం భిక్షపతి అన్నారు. ఆయన గురువారం మణుగూరు పట్టణంలో నిర్వహించిన స్ట్రీట్‌కార్నర్ మీటింగ్‌లో పాల్గొని మాట్లాడారు. దేశంలో బీజేపీ 2వసారి అధికారంలోకి వచ్చిన తర్వాత నరేంద్రమోదీ అవినీతి రహితపాలనను అందిస్తున్నారన్నారు. ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలుచేస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో ఖచ్చితంగా బీజేపీ అధికారంలోకి వస్తుందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చెప్పే తప్పుడు మాటలను అబద్దాలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. సరైన సమయంలో కేసీఆర్‌కు ప్రజలు సరైన గుణపాఠం చెబుతారన్నారు. తొలుత బీజేపీ ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలుచేస్తున్న పథకాల గురించి ప్రజలకు స్ట్రీట్ మీటింగ్‌ల్లో వివరించారు. ఈ కార్యక్రమంలో ఈసాల వెంకటేశ్వర్లు, లింగంపల్లి రమేష్, మేరుగు రవీంద్రనాద్, పోలెబోయిన ప్రభాకర్, ముత్యాల వెంకటేశ్వర్లు, కట్టా నారాయణ మూర్తి, బీరా రమేష్, మీసాల దుర్గారావు, రేణుక, సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

## ధ్యానంతో మానసిక ఒత్తిడిని జయించవచ్చు

- బీటీపీఎస్ చీఫ్ ఇంజనీర్ బి.బిచ్చన్న

**మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 16:** ధ్యానంతో మానసిక ఒత్తిడిని జయించవచ్చని బీటీపీఎస్ చీఫ్ ఇంజనీర్ బి.బిచ్చన్న అన్నారు. ఆయన గురువారం హార్ట్‌ఫుల్‌నెస్ శ్రీరామచంద్రమిషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ధ్యానశిక్షణా కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. పనిఒత్తిడిని జయిస్తూ రోజువారీ పనులను ప్రశాంతంగా నిర్వహించవచ్చని ప్రతిఒక్కరు ధ్యానం ద్వారా మానసిక ప్రశాంతతను పొందుతారన్నారు. ఈ కార్యక్రమంలో పీవీ.రమణ, ఎన్ఎల్‌వీ.ప్రసాదరావు, బాలకృష్ణ, శ్రీలక్ష్మి, రాజశ్రీ, దివ్య, ఇంజనీర్లు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పారిశుధ్య ప్రణాళికపై శిక్షణ సర్వే

అశ్వాపురం,ఫిబ్రవరి16,ప్రభాతవార్త.



స్వచ్ఛ భారత్ మిషన్,ఐటీసీ ఆధ్వర్యంలో గురువారం మొండికుంట పంచాయతీలో పారిశుధ్య ప్రణాళికపై సర్పంచ్ మర్రి మల్లారెడ్డి అధ్యక్షతన ఫీల్డ్ అసిస్టెంట్లకు, అంగన్‌వాడీ టీచర్లకు, ఏఎన్ఎంలు,ఐకేపీ లీడర్లకు ,ఆశావర్కర్లకు అవగాహనా కార్యక్రమం నిర్వహించారు.జాతీయ స్థాయిలో ఎంపికచేసిన 75గ్రామపంచాయతీలలో భద్రాద్రికొత్తగూడెం జిల్లా నుండి నాలుగు పంచాయతీలు లైట్ హౌస్‌గా ఎంపిక కాగా,వాటిలో మండలం నుండి మొండికుంట,రామచంద్రాపురం పంచాయతీలు ఎంపిక కావడం విశేషం.లైట్‌హౌస్‌గా ఎంపికైన గ్రామపంచాయతీలలో ఐటీసీ సహకారంతో ప్రభుత్వ అధికారులు,గ్రామపంచాయతీ,గ్రామస్తులు ఉమ్మడిగా గ్రామాలలో మరుగుదొడ్ల వినియోగం, ఇంకుడుగుంతలు, తడి-పొడి చెత్తను వేరుచేయు కార్యక్రమాలపై అవగాహన కల్పించి,అమలు చేయాలని తెలిపారు. రామచంద్రాపురం సర్పంచ్ కాకా అశోక్, మొండికుంట ఉపసర్పంచ్ మేడవరపు సుధీర్,స్వచ్ఛ భారత్ మిషన్ జిల్లా ఐఇసి కో ఆర్డినేటర్ రేవతి,బూర్గంపాడు,అశ్వాపురం ఎంపీఓలు సునీల్, శ్రీనివాస్, ఐటీసీ నుండి సందీప్, వెంకట్రావు, రాజ్‌కుమార్, వెంకటేశ్వర్‌రావు, మొండికుంట పంచాయతీ కార్యదర్శి సైదులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు మండలంలో పర్యటించనున్న పొంగులేటి

అశ్వాపురం,ఫిబ్రవరి16,ప్రభాతవార్త.



ఖమ్మం మాజీ పార్లమెంటుసభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి నేడు మండలంలో పర్యటించనున్నట్లు ఉమ్మడిఖమ్మం జిల్లా డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య గురువారం పత్రికా ప్రకటనలో తెలిపారు.పొంగులేటి గురువారం మండలంలో పర్యటించాల్సి వున్నప్పటికీ అనివార్య కారణాలవలన శుక్రవారంకు వాయిదా పడినట్లు తెలిపారు. పొంగులేటి అభిమానులు,కార్యకర్తలు అధికసంఖ్యలో హాజరై పర్యటనను జయప్రదం చేయాలని కోరారు.

# కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలను వంచిస్తున్నాయి

## మాజీ సీఎల్‌పీ నేత జానారెడ్డి

*హాలియా, ప్రభాతవార్త. ఫిబ్రవరి 16:*

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలను వంచిస్తున్నాయని మాజీ సీఎల్‌పీ నేత కుందూరు జానారెడ్డి అన్నారు. హాత్ సే హాత్ జోడో యాత్రలో భాగంగా గురువారం సాగర్ నియోజకవర్గంలోని స్వగ్రామం అనుములలో పర్యటించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్న అరాచకాలు, మోసాలను ప్రజలకు వివరించేందుకు ఈయాత్ర ఉద్దేశమని, కేంద్రంలో మోదీ, తెలంగాణలో కేసీఆర్ పోలీసుల ద్వారా బెదిరిస్తున్నారని ఎన్నికల సమయంలో మాయ మాటలు చెప్పి



మాటల సంచులతో కేసీఆర్ గెలుస్తున్నారని విమర్శించారు. ఎన్నికల్లో దళితులకు మూడెకరాల భూమి, నిరుద్యోగ భృతి, రైతు రుణమాఫీ, ఏమైందన్నారు. లక్షల ఎకరాలకు సాగునీరు అందించింది నేనే అని అధికారం లేకున్నా మీకు అండగా తోడుగా నిలుస్తానని భరోసా ఇచ్చారు. అదే విధంగా అనుముల గ్రామంలో ప్రజాశక్తితో చెక్‌డ్యాం నిర్మిస్తానని హామీ ఇచ్చారు. ఈగ్రామ ప్రజల దీవెనలతోనే రాష్ట్రానికి సేవ చేసే భాగ్యం దక్కిందన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కాకునూరి నారాయణగౌడ్, మండల అధ్యక్షులు కుందూరు వెంకటరెడ్డి, కాంగ్రెస్ మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ చింతల చంద్రారెడ్డి, కౌన్సిలర్లు పిల్లి చంద్రకళఅంజనేయులు, ఎల్లమ్మసైదులు, మాజీ సర్పంచ్ జూపల్లి శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు వెంపటి శ్రీనివాస్, పాంపాటి శ్రీనివాస్, వెంకటయ్య, మైనార్టీ నాయకులు మజహర్ మెయినుద్దీన్, సైదులు, మాజీ జెడ్‌పీటీసీ యడవల్లి నాగమణి, సాజద్ పాల్గొన్నారు.

## నేటి నుంచి శ్రీ గంగాభవాని సమేత శ్రీ ఉమామహేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు

*శాలిగౌరారం, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త*

జిల్లాలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన భైరవునిబండ గ్రామంలో స్వయంభుగా వెలసిన శ్రీ గంగాభవాని సమేత శ్రీ ఉమామహేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలకు ఏర్పాట్లు పూర్తి అయ్యాయి. గత 49 సంవత్సరాలుగా భక్తుల కోర్కెలు తీర్చుతూ భక్తుల పాలిట కొంగు బంగారమై అలరారుతుంది. ఆమె తనతో తన పరివార దేవతలను ఇక్కడ సుప్రదిష్ఠుల చేసుకుని మహాదివ్య క్షేత్రంగా మార్చి వేసింది. ఈ స్వామి వారి బ్రహ్మోత్సవాలు ఈ నెల 17 నుండి 21 వరకు నిర్వహించనున్నారు. గత వైభవాన్ని తెచ్చేలా ఈసారి కూడా అదే రీతిలో జరిపేలా దేవాలయ పాలకవర్గం ఏర్పాట్లు చేస్తుంది.



మహాశివరాత్రిని పురస్కరించుకుని జరుపుకునే జాతరకు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి భక్తులు వచ్చి మొక్కులు చెల్లించుకుని ఆలయ ప్రాంగణంలో ఉన్న చేతిబావి నీళ్లు తాగుతారు. ఈ నీళ్ల తాగితే సంతానం లేని వాళ్ల సంతానం కలగనున్నట్లు భక్తుల నమ్మకం. అంతే కాకుండా భక్తులు బాటిళ్లలో నీటిని తీసుకెళ్లి తమ ఇండ్లపై, పశువులపై చల్లుకుంటే మంచి జరుగుతుందని భక్తుల విశ్వాసం. బ్రహ్మోత్సవాల సందర్భంగా స్వామి వారి ఆలయంలో 17న మహాగణపతి పూజ, అఖండ దీపారాధన, మంటపారాధనలు, 18న మహాశివరాత్రి, అగ్నిప్రతిష్ట, రుద్రహోమం, రాత్రి 12 గంటలకు ఉమామహేశ్వరస్వామి కళ్యాణం, తెల్లవారుజామున తలంబ్రాలు, 19న చండీహోమం, లలితా సహస్రనామ పారాయణం, ప్రదోషకాల పూజ, 20న నిత్య పూజలు, రుద్రాభిషేకాలు, మంగళహారతి, రేణుకా ఎల్లమ్మ కళ్యాణం, సాయంత్రం ఎల్లమ్మకు బోనాల సమర్పణ, హరికథా కాలక్షేపం, అగ్నిగుండాలు, 21న ప్రభ బండ్ల ప్రదర్శనతో బ్రహ్మోత్సవాలు ముగుస్తాయని గ్రామ సర్పంచ్ దండ రేణుక అశోక్‌రెడ్డి, ఆలయ కమిటీ ఇంచార్జి చైర్మన్ దండ యాదగిరిరెడ్డి తెలిపారు.

## సేవాలాల్ మహారాజ్ జయంతిని విజయవంతం చేయాలి

*హాలియా, ప్రభాతవార్త. ఫిబ్రవరి 16:*

ఈనెల 21వ తేదీన హాలియాలో నిర్వహించే శ్రీశ్రీ సద్గురు సేవాలాల్ మహారాజ 284వ జయంతిని విజయవంతం చేయాలని ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం నాగార్జునసాగర్ నియోజకవర్గ అధ్యక్ష, కార్యదర్శులు కేతావత్ బిక్షానాయక్, రమావత్ రవినాయక్‌లు పిలుపునిచ్చారు. గురువారం హాలియాలోని ఆర్అండ్‌బి అతిథి గృహంలో ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం, లంబాడి హక్కుల పోరాట సమితి, గిరిజన సంఘం, ప్రజా సమాఖ్య, గిరిజన, ఉద్యోగుల సంఘాలతో



రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ 21వ తేదీన హాలియాలో బంజార భవనకు ప్రభుత్వం ఇచ్చిన రెండు ఎకరాల భూమిలో సేవాలాల్ మహారాజ్ జయంతిని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జయంతి కార్యక్రమానికి బంజారా ముద్దుబిడ్డలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ధనావత్ భాస్కర్‌నాయక్, ప్రవీణ్‌నాయక్, బిక్షానాయక్, రవినాయక్, సక్రునాయక్, దినేష్‌నాయక్, చందునాయక్, నారాయణమ్మ, పద్మ, శంకర్‌నాయక్, లాలు, పాండు, సైదా, రమణ, యాదగిరి, రాము, దత్తు, ముని, రవి, శంకర్, వినోద్, రాజు, రమేష్, పండు, బాలు, మల్లికార్జున్, రాజేష్, శివాజీ, సర్దార్, బాలునాయక్, రమేష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## వార్డుల్లో పర్యటించిన ఎమ్మెల్యే నోముల భగత్

*హాలియా, ప్రభాతవార్త. ఫిబ్రవరి 16:*

హాలియా మున్సిపాలిటీ పరిధిలోని అనుములలో ఉన్న వార్డుల్లో ఎమ్మెల్యే నోముల భగత్ గురువారం పర్యటించారు. ఈసందర్భంగా ఇంటింటికి తిరుగుతూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా మున్సిపాలిటీ 9వ వార్డుకు చెందిన బోనగిరి సైదులు అనారోగ్యంతో మృతి చెందడంతో పార్థీవ దేహానికి నివాళులర్పించారు. 7వ వార్డుకు చెందిన పిట్టల ఈదయ్య, 8వ వార్డుకు చెందిన కొల్లి సూరయ్యలు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం 7వ వార్డులోని ప్రాథమిక పాఠశాలలో మన ఊరు -



మన బడి కార్యక్రమంలో భాగంగా జరుగుతున్న పనులను పర్యవేక్షించారు. కార్యక్రమంలో మున్సిపాల్ చైర్మన్ గౌరవ సలహాదారులు వెంపటి శంకరయ్య, మార్కెట్ చైర్మన్ జువ్వాజి వెంకటేశ్వర్లు, కమీషనర్ వీరారెడ్డి, కూరాకుల వెంకటేశ్వర్లు, చెరుపల్లి ముత్యాలు, దొరేపల్లి వెంకన్న, ప్రసాద్‌నాయక్, రావుల లింగయ్య,



సురభి రాంబాబు, జింకల ప్రసాద్, దుర్గారావు, బొడ్డుపల్లి మురళి, సైదాచారి, రావిళ్ల చెన్నయ్య, బందిలి చినసైదులు, కిషన్ సపావత్ హనుమంతు, సపావత్ మోతీలాల్, దుర్గయ్య, ఎర్రయ్య, శ్రీను, జూపల్లి సైదులు, కృష్ణా, గంపల సత్యనారి, ఈదయ్య, సతీష్ పాల్గొన్నారు.

## ఆలయ పున:నిర్మాణ పనులను పరిశీలన

*కనగల్, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త*

మండల పరిధిలోని ఎం. గౌరారం గ్రామంలో వేంచేసియున్న ఆంజనేయస్వామి దేవాలయ పున:నిర్మాణ పనులను గురువారం బిఆర్ఎస్ పార్టీ నాయకులు, నల్లగొండ మున్సిపల్ కౌన్సిలర్ పిల్లి రామరాజు పరిశీలించారు. ఆలయ పున: నిర్మాణానికి అయ్యే పూర్తి ఖర్చును తానే భరిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం ఆలయ పున:నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సులక్షణ శంకర్, వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## కోరం లేక వీగపోయిన అవిశ్వాస తీర్మానం



*మునుగోడు, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త*

మండలంలోని కొంపల్లి గ్రామంలో ఉప సర్పంచ్‌పై తలపెట్టిన అవిశ్వాస తీర్మానం కోరం లేక వీగిపోయింది. గురువారం మండలంలోని కొంపల్లి గ్రామంలో ఆర్‌డివో జయరామిరెడ్డి ఆధ్వర్యంలో గ్రామపంచాయితీలో మొత్తం 10 మంది వార్డు సభ్యులు ఉండగా ఉపసర్పంచ్(9వ వార్డు సభ్యురాలు) మక్కెన జయమ్మపై అవిశ్వాస తీర్మానం నిర్వహించారు. కోరం లేకపోవడంతో అవిశ్వాస తీర్మానం వీగిపోవడంతో అదే పాలకవర్గాన్ని ఖరారు చేసి ఉత్తర్వులు జారీ చేశారు. మొత్తం 10 మంది వార్డుల్లో కేవలం నలుగురు వార్డు సభ్యులు మాత్రమే అవిశ్వాస తీరా ్మనానికి హాజరు కావడంతో అవిశ్వాస తీర్మానం వీగిపోయింది. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కృష్ణారెడ్డి, ఎంపిడివో జానయ్య, ఎంపివో సుమలత, పంచాయితీ కార్యదర్శి వడ్డేపల్లి సైదులు పాల్గొన్నారు.

## బండా ప్రకాష్‌కు అభినందనలు



*మునుగోడు, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త*

తెలంగాణ శాసన మండలి డిప్యూటీ చైర్మన్‌గా నియమితులైన బండ ప్రకాష్‌ను న్యూ ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో బీసీ సంఘం సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్‌తో కలిసి అభినందనలు తెలియజేసినట్లు బీసీ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పానుగంటి విజయ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. కౌన్సిలర్ స్థాయి నుండి డిప్యూటీ చైర్మన్ పదవిని ఒక బిసి బిడ్డ దక్కించుకోవడం అభినందనీయమన్నారు. భవిష్యత్‌లో మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. జనాభా దామాషా ప్రకారం బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలని కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో బూడిద మల్లికార్జున్‌యాదవ్, జాజుల లింగంగౌడ్, మదేశి రాజేందర్ పాల్గొన్నారు.

## శివాలయంలో కెసిఆర్ పుట్టిన రోజు వేడుకలు

*చందూరు, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు జన్మదినం సందర్భంగా గురువారం స్థానిక శివాలయంలో కౌన్సిలర్ కోడి వెంకన్న , బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు బూతరాజు దశరథల ఆధ ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో ఉండాలని, తెలంగాణను బంగారు తెలంగాణగా మార్చాలని ఆకాంక్షించారు. ఈ సందర్భ ంగా శివ స్వాములకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యువజన అధ్యక్షులు మోగుదాల వెంకన్న, పున్న సైదులు, భూతరాజు గిరి, అయితగోని మల్లేష్ తదితరులు



## కెజిబివిలో స్వపరిపాలనా దినోత్సవం

*మునుగోడు, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త*

స్థానిక కస్తూరిభా గాంధీ బాలికల విద్యాలయంలో గురువారం స్వపరిపాలనా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కలెక్టర్‌గా శ్వేత, డీఈవోగా శ్రీజ, జేసీఈవోగా శృతి, ఎంఈవోగా స్రవంతి, ప్రత్యేక అధికారిగా బి. శృతి, ఉపాధ్యాయులుగా పలువురు విద్యార్థులు ఒక్కరోజు పాత్రలో వ్యవహరించారు. ఇందులో ఉత్తమ ప్రదర్శన కనబర్చిన వారికి బహుమతులను అందజేశారు. అదే విధంగా 10వ తరగతి, ఇంటర్మీడియెట్ ద్వితీయ సంవత్సరం విద్యార్థినిలకు ఘనంగా వీడ్కోలు కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థినిలు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించగా ఆహుతులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రత్యేక అధికారిణి సంధ్యారాణి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




## ఈనెల 22,23 తేదీల్లో ఐఎన్‌టియుసి జాతీయ సదస్సు

*భూపాలపల్లి, ఫిబ్రవరి 16, (ప్రభాతవార్త*

ఐఎన్‌టియుసి జాతీయ సదస్సు ఫిబ్రవరి 23,24 తేదీలలో ఢిల్లీలో నిర్వహించటం జరుగుతుందని ఆ సంఘం కేంద్ర కమిటి ఉపాధ్యక్షుడు పసునూటి రాజేందర్ తెలిపారు. ఈ సదస్సుకు జాతీయ అధ్యక్షుడు సంజీవరెడ్డి అధ్యక్షతన జరిగే సమావేశంకు ఏఐసిసి జాతీయ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే, యువనేత రాహుల్‌గాంధీ హాజరు అవుతారని వెల్లడించారు. ఈ సదస్సులో కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను ఎండగట్టడం జరుగుతుందని అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థల ప్రవేటీకరణకు వ్యతిరేకంగా, సింగరేణి ప్రవేటీకరణకు వ్యతిరేకంగా పోరాట కార్యక్రమాలపై పోరాట ఆందోళన కార్యక్రమాలపై కార్యచరణ రూపొందించటం జరుగుతుందని వెల్లడించారు. ఈ సదస్సుకు సింగరేణికి చెందిన 11 ఏరియాలకు చెందిన ఐఎన్‌టియుసి నాయకులు హాజరు కానున్నారని తెలిపారు.

## టీబీజీకేఎస్ ఆధ్వర్యంలో జీఎంకు వినతి పత్రం సమర్పణ

*భూపాలపల్లి, ఫిబ్రవరి 16, (ప్రభాతవార్త*



కెటిపి గనిలో మిస్‌ఫైర్ సంఘటన విషయంలో సాధుల ప్రకాష్‌ను డిస్మిస్‌ను రద్దు చేయాలని కోరుతూ టీబీజీకేఎస్ నాయకులు గురువారం జీఎం కార్యాలయం ముందు ధర్నా చేపట్టి జీఎంకు వినతి పత్రంను సమర్పించారు. సాదుల ప్రకాష్‌ను తిరిగి ఉద్యోగంలోకి తీసుకోవాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు బడితెల సమ్మయ్య, ఏటూసి ఆగయ్య, నల్లబెల్లి సదానందం, రత్నం సమ్మిరెడ్డి, జగత్‌రావు, మిరిపాల నర్సింగరావు, గడిపె చక్రపాణి, అన్నాడి మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులకు ఇచ్చిన ప్లాట్‌లలో ప్రభుత్వం ఇండ్లు నిర్మించి ఇవ్వాలి

*భూపాలపల్లి, ఫిబ్రవరి 16, (ప్రభాతవార్త*



భూపాలపల్లి పట్టణంలో ప్లాట్ల విషయంలో జర్నలిస్టులు 15 రోజులుగా నిరాహార దీక్షలు చేపట్టినప్పటికి పాలక ప్రభుత్వం పట్టించుకోవటం లేదని కాంగ్రెస్ పార్టీ నియోజక వర్గ ఇంచార్జీ గండ్ర సత్యనారాయ ణరావు ఆరోపించారు. గురువారం దీక్షలు చేపట్టిన జర్నలిస్టుల శిబిరంకు వచ్చిన గండ్ర సత్యనారాయణరావు మద్దతు తెలిపి తమ సంఘీభావంను ప్రకటించారు. ఈ సందర్భంగా సత్యనారాయణరావు మాట్లాడుతూ కాంగ్రెస్ హయాంలో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలను అందజేయగా బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రద్దు చేయటం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. బిఆర్ఎస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం వలన జర్నలిస్టుల కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయం స్థానిక ఎంఎల్ఏ గండ్ర వెంకటరమణారెడ్డికి తెలియటం లేదా అని ప్రశ్నించారు. జర్నలిస్టులు చేపట్టిన నిరాహార దీక్ష విషయంను టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకుపోయి పరిష్కరించుటకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

# నేను ప్రజాసేవకుడిని...

**-రూ.1.56కోట్లతో మంగపేట పీహెచ్‌సీ భవన నిర్మాణానికి భూమిపూజ**

**-ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు**

*ములకలపల్లి, ఫిబ్రవరి 16 (ప్రభాతవార్త :*

ఒక రాజకీయ నాయకుడిగానే కాదు...నేను ప్రజాసేవకుడిని కూడా..నియోజకవర్గ అభివృద్ధిలో ఎన్నటికీ వెనక్కు తగ్గేదేలేదని అశ్వారావుపేట ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు అన్నారు. గురువారం మండల పరిధిలోని మంగపేటలో నూతన పీహెచ్‌సీ భవన నిర్మాణానికి రూ.1.56కోట్లతో భూమిపూజ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం నుంచి ప్రత్యేక చొరవతో ఈ నిధులను మంజూరు చేయించి తన చేతులమీదుగా ఈ నిర్మాణ పనులు చేపట్టడం ఆనందంగా ఉందన్నారు. నిరుపేదలకు వైద్యం అందించాలనే లక్ష్యంతో సీఎం కేసీఆర్ సార్ రాష్ట్రంలో ప్రభుత్వ దవాఖానాలను కార్పోరేట్ వైద్యశాలలకు ధీటుగా ఆధునీకరించి వైద్యం అందిస్తున్నారని కొనియాడారు. అశ్వారావుపేట నియోజకవర్గం అభివృద్ధి విషయంలో వెనక్కు తగ్గేది లేదని...తాను రాజకీయ నాయకుడిగా



ఉన్నా ప్రజలకు సేవచేసే ప్రజాసేవకుడిగా మారతానన్నారు. నియోజకవర్గంలో అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తున్నానని, ఇప్పటికే మండలానికి పెద్దమొత్తంలో నిధులు తీసుకువచ్చానని గుర్తుచేశారు. అనంతరం మంగపేట వైద్యశాలలో గర్భిణులకు కేసీఆర్ న్యూట్రిషన్ కిట్లు అందించి గర్భిణులు ప్రసవించగా తల్లి, బిడ్డ క్షేమంగా ఉండాలనే గొప్ప మనస్సుతో సీఎం కేసీఆర్ తీసుకువచ్చిన పథకం కేసీఆర్ న్యూట్రిషన్ కిట్ అని ఆయన పాలనదక్షతను కొనియాడారు. తహశీల్దార్ కార్యాలయంలో ప్రభుత్వం వివాహం చేసుకున్న వారికి అందజేసే కల్యాణలక్ష్మి చెక్కులను ఎమ్మెల్యే మెచ్చా లబ్దిదారులకు ప్రజాప్రతినిధులు, నాయకులతో కలిసి అందజేశారు. మండలంలోని జగన్నాథ పురంలో రామాలయాన్ని సందర్శించిన మెచ్చా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించగా అర్చకులు ఆయన్ను ఆశీర్వదించి తీర్థప్రసాదాలు అందజేశారు. అదేవిధంగా పెదగుమ్మళ్ల ప్రసాద్ కుమార్తె నిశ్చితార్థ వేడుక, మొగరాలగుప్పలో కేసరి రాములు, జయమ్మ దంపతుల కుమార్తె రజిత వివాహవేడుకల్లో పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించారు. అదేవిధంగా రాజాపురంలో సున్నం చంద్రం, యమున దంపతుల కుమార్తె ఓణీల వేడుకలో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమాల్లో మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు మోరంపూడి అప్పారావు, ఎంపీటీసీ మెహరామణి, మండల కార్యదర్శి శెనగపాటి అంజి, సర్పంచ్‌లు గద్దం భవానీ, కారం సుధీర్, వాడే లక్ష్మి, సున్నం సుధాకర్, గొల్ల పెంటయ్య, కేసరి శ్రీను, సున్నం సుశీల, నాయకులు తాండ్ర రాంబాబు, నందమూరి సురేష్, కొండవీటి రాజారావు, సత్యనారాయణ, రమేష్, గద్దం సతానియేల్, అనుమోలు నర్సింహారావు, రమణ, సురభి రాజేష్, కొమరయ్య, మంగపతి, యువజన విభాగం అధ్యక్షుడు ప్రవీణ్, బీఆర్ఎస్‌వీ అధ్యక్షులు గుంట్రు కృష్ణ, బొంతు నందు, వెల్‌కం వెంకటేష్, కనకం సతీష్, వాసు, దుర్గారావు, కనకం సత్తిబాబు, ప్రవీణ్, సంతోష్, కార్యకర్తలు, నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.



# రేవంత్ హత్ సే హాత్ జోడో యాత్ర విజయవంతం

**-కాంగ్రెస్ మండల అధ్యక్షులు గొడిశాల**

*పినపాక ప్రభాతవార్త:*

కాంగ్రెస్ పార్టీ పిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన పాదయాత్ర నియోజకవర్గంలో విజయవంతం అయిందని మండల అధ్యక్షులు గొడిశాల రామనాథం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మండల పరిధిలోని ఏడూళ్ళ బయ్యారం ఎక్స్ రోడ్‌లో గల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో గురువారం మాటాడుతూ.. టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి తలపెట్టిన పాదయాత్రలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, పార్టీ అభిమానులు పాల్గొని రేవంత్ రెడ్డి బ్రహ్మానందం పట్టారని అన్నారు. కాంగ్రెస పార్టీ జిల్లా అధ్యక్షులు పొదెం వీరయ్య ఆదేశాల మేరకు హాత్ సే హాత్ జోడో యాత్రకు పినపాక మండల కాంగ్రెస్ నుంచి 2000 మంది కార్యకర్తలను తరలించడం జరిగిందని, నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న ఏడు మండలాల నుంచి స్వచ్ఛందంగా ప్రజలు పాదయాత్రలో పాల్గొన్నారు అని ఆయన అన్నారు. రేవంత్ రెడ్డి పాదయాత్ర ప్రభంజనాన్ని చూసిన అధికార పార్టీ నాయకులు స్థానిక ఎమ్మెల్యే వాట్సాప్‌లలో వారి అసహనాన్ని వ్యక్తం చేశారని అన్నారు. రాబోయే సార్వత్రిక ఎన్నికలలో పినపాక నియోజకవర్గంలో



కాంగ్రెస్ పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించడానికి కాంగ్రెస్ పార్టీ కార్యకరతలు, ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డి ప్రమాణ స్వీకారం చేయడం ఖాయమని ఆయన అన్నారు. కాంగ్రెస్ అధికారంలోనే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జరిగిన పాదయాత్రలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు మండల అధ్యక్షుడు గోడిశాల రామనాథం కృతజ్ఞతలు తెలియజేశారు.

# బిజెపి ఆధ్వర్యంలో ప్రజాగోస బీజేపీ భరోసా కార్యక్రమం

**-ముఖ్యఅతిథిగా కన్వీనర్ పున్నం బిక్షపతి**

*పినపాక ప్రభాతవార్త:*

బిజెపి పార్టీ ఆధ్వర్యంలో ప్రజాగోష బీజేపీ భరోసా కార్యక్రమం బిజెపి మండల అధ్యక్షుడు దూలపూడి శివప్రసాద్ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ ఆదేశాల మేరకు ప్రజాగోస బిజెపి భరోసా కార్యక్రమం నిర్వహించారని అధ్యక్షుడు దూళిపూడి శివప్రసాద్ అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నియోజకవర్గ కన్వీనర్ పొన్నం బిక్షపతి హాజరయ్యారు. మండల పరిధిలోని జానంపేట, దూగినేపల్లి, వెంకటరావుపేట గ్రామంలలో ఇంటింటికి తిరుగుతూ.. రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను వివరిస్తూ కేంద్రంలోని బిజెపి పార్టీ ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి




వివరించారు. దేశ రక్షణ కోసం, ప్రజల సంక్షేమం కోసం రాష్ట్రంలో, కేంద్రంలో బిజెపి పార్టీ ప్రభుత్వం ఏర్పాటు చేయడానికి ప్రజలు ఓటు వేసి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శులు పాటిపండ్ల శ్రీను, ఇనుకుర్తి వెంకటేశ్వర్లు, కిసాన్ మోర్చా జిల్లా నాయకులు పటేల్ వెంకటనారాయణ, బీజేపీ జిల్లా నాయకులు దంతాలూరి రాంచంద్ర రాజు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాధికారం దక్కే వరకు విశ్రమించొద్దు

**-యెర్రా కామేష్ బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి**



పాల్వంచ ప్రభాతవార్త: బహుజనుల చూపు సింహాసనం వైపు చూడాల్సిన సమయంలో ఆసన్నమైందని, రాజ్యాధికారం దక్కే వరకు విశ్రమించొద్దని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ పిలుపునిచ్చారు. గురువారం వనమా కాలనీలో జరిగిన సమావేశానికి ముఖ్యఅతిధిగా హాజరైన ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో బీఆర్ఎస్ దొరల పాలనకు వ్యతిరేకంగా పోరాడాల్సిన అవసరం ఎంతైనా ఉందని, పోరాటాల ద్వారానే ప్రజా సమస్యలకు పరిష్కారం దొరుకుతుందన్నారు. బహుజన రాజ్యాధికారం కోసం కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని, దొరల పాలనతో ప్రజలు విసిగిపోయారని, చిన్న చిన్న రాయితీలు, సబ్సిడీలు ఇచ్చి బహుజన సమాజాన్ని బానిసలుగా మార్చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బీఎస్పీకి పట్టం కట్టడం ద్వారానే అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని స్పష్టం చేశారు. అనంతరం వనమా కాలనీ పోలింగ బూత్ కమిటీని ప్రకటించారు. బూత్ అధ్యక్షురాలిగా మాలోత్ భానుమతిని నియమించారు. ఈ కార్యక్రమంలో కేతిని కుమారి, పునెం జ్యోతి, మంజుల, ఆకుల పద్మ, కప్పల రమాదేవి, విరామల నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## సీఎం జన్మదినం సందర్భంగా మహిళలకు జిల్లా స్థాయి చెస్ పోటీలు



కొత్తగూడెం,స్పోర్ట్స్ ప్రభాతవార్త: రాష్ట్ర క్రీడా ప్రాదికారిక సంస్థ హైదరాబాద్ వారి ఆదేశానుసారం శుక్రవారం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి పుట్టినరోజు సందర్భంగా మహిళలకు జిల్లాస్థాయి మహిళ చెస్ ఛాంపియన్‌షిప్‌ను గురువారం స్థానిక సింగరేణి హైస్కూల్ నందు జిల్లా యువజన మరియు క్రీడల అధికారి టి.సీతారాం ప్రారంభించారు. ఈ పోటీలలో సుమారు 30 టీములు పాల్గొన్నారు. ఈ పోటీలలో మొదటి బహుమతులు పీ.అద్విత కొత్త పాల్వంచ, రెండవ బహుముతలు ఎండి.సుమయయ పాల్వంచ గెలుపొందారు. మొదటి, రెండవ బహుమతి గెలిచిన వారు శుక్రవారం ఎల్‌బీ స్టేడియంలో జరిగే రాష్ట్రాస్థాయి మహిళ చెస్ ఛాంపియన్‌లో పాల్గొంటారు అని జిల్లా యువజన, క్రీడల అధికారి టి.సీతారాం తెలిపారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది బి.తిరుమలరావు, జిల్లా చెస్ అసోసియేషన్ కార్యదర్శి ఎస్.సాంబశివరావు, ఎస్‌జీఎఫ్ సెక్రటరీ సెల్లా పాల్గొని ఈ కార్యక్రమంన్ని విజయవంతం చేసారు.

## పిడమర్తి రవిని కలిసిన గద్దల రమేష్

పాల్వంచ రూరల్, ప్రభాతవార్త : గురువారం హైదరాబాదులోని సికింద్రాబాద్ తాజ్ హోటల్‌లో ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ మాదిగ జేఏసీ వ్యవస్థాపకులు పడిమర్తి రవిని మర్యాదపూర్వకంగా కలిసిన మాదిగ యూత్ జేఏసీ భద్రాద్రి జిల్లా అధ్యక్షులు గద్దెల రమేష్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మారిచ నెలలో పాల్వంచలో జరగబోయే మాదిగల ఐకయత సమ్మేళనానికి రావాలని ఆహ్వానించారు.

## ప్రోటోకాల్ పాటించని అధికారులపై ఎంపీపీ ఆగ్రహం

**-మండల సర్వసభ్య సమావేశంలో ఎంపీపీ బానోత్ పార్వతి**



చండ్రుగొండ ప్రభాతవార్త: ప్రోటోకాల్ పాటించని అధికారులను ఇక ఉపేక్షించ లేదని, ప్రతి పంచాయతీలో జరిగే అభివృద్ధ పనులను లోకల్ సర్పంచ్, ఎంపీటీసీ లతో పాటు తనకు కూడా సమాచారం అందించాలని ఎంపీపీ బానోత్ పార్వతి మండల స్థాయి అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో ఆమె పాల్గొని గత మూడు నెలల అభివృద్ధి, ప్రగతి నివేదికలపై శాఖల వారీగా సమీక్షను నిర్వహించారు. ఈ సందర్భంగా రావికంపాడులో క్రీడా ప్రాంగణం ప్రారంభించటంలో ప్రోటోకాల్ పాటించలేదని ఏపీఓ రాంచందర్‌రావుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పంచాయతీ రాజ్‌శాఖ ఏఈ శ్రీనివాస్‌రావును సైతం మందలించారు. రూ.కోట్లాను సిసిరోడ్ల ప్రభుత్వం మంజూరి చేస్తుంటే కనీసం ఎంపీపీకి సమాచారం ఇవ్వారా? అంటూ ఆగ్రహించారు. ఇకపై అటువంటి పొరపాట్లు జరగకుండా చూసుకుంటామని హమి ఇచ్చారు. సమీక్ష సమావేశానికి రాని అధికారులకు నోటీసులు ఇస్తామని ఎంపీ డీఓ అన్నపూర్ణ సభ్యులకు హామీ ఇచ్చారు. కొత్తగూడెం వ్యవసాయ శాఖ మార్కెట్ కమిటీ చైర్మన్ భూక్య రాంబాబు, జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యులు సయయద్ రసూల్, వైస్ ఎంపీపీ సత్యనారాయణ, ఎంపీటీసీలు లంకా విజయలక్ష్మి, బొర్రా లలిత, భూక్య రాజి, సర్పంచ్‌లు బానోత్ రన్య, కీసరి శాంతమమ, వాసం శివలలితజ్యోతి, వివిధ శాఖల మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## నూతన విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న బీజేపీ జాతీయ మీడియా సెల్

**-కోఆర్డినేటర్ ఓబీసీ కెవీ రంగాకిరణ్**





లక్ష్మీదేవిపల్లి ప్రభాతవార్త: లక్ష్మీదేవిపల్లి మండలంలోని తెలగరామవరం గ్రామంలో గురువారం నూతనంగా నిర్మించిన శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయాన్ని సందర్శించి, శ్రీ సీతారామచంద్ర స్వామి, సీతాదేవి, లక్ష్మణ, ఆంజనేయ స్వామి వారి పంచలోహ విగ్రహాల ప్రతిష్ట, ముత్యాలమ్మ తల్లి, బొడ్రాయి ప్రతిష్ట మహోత్సవంలో బీజేపీ జాతీయా మీడియా సెల్ కోఆర్డినేటర్ ఓబీసీ కెవి రంగాకిరణ్ పాల్గొని ప్రత్యే పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు రంగాకిరణ్‌ను మర్యాదపూర్వకంగా ఆహ్వానించి సీతారామచంద్ర స్వామికి ఆయన చే కొబ్బరికాయ కొట్టించి, ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం బొడ్రాయి, ముత్యాలమ్మ తల్లికి, పసుపు, కుంకుమ సమర్పించి పూజలు నిర్వహించారు. అనంతరం నిర్వహణ కమిటీ రంగాకిరణ్‌ని శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి చింతలచెరువు శ్రీనివాసరావు, ఓబీసీ జిల్లా కోశాధికారి జల్లారపు శ్రీనివాస, కమిటీ సభ్యులు పురుషోత్తం, తారక్, గ్రామపెద్దలు చవాల శ్రీనివాసరావు, చంద్రగిరి శ్రీనివాసరావు, వినోదర నారాయణరావు, మిరియాల వెంకటేశ్వర్లు, హరికృష్ణ, దాసరి వెంకటేశ్వర్లు, సితారి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.




## శ్రీసీతారామలక్ష్మణ హనుమాద్ విగ్రహ ప్రతిష్టలో పాల్గొన్న వనమా

లక్ష్మీదేవీపల్లి, ప్రభాతవార్త : లక్ష్మీదేవిపల్లి మండల తెలగ రామవరం గ్రామపంచాయతీ పరిధిలో నూతనంగా నిర్మాణం జరుపుకుని శ్రీ సీతారామ లక్ష్మ హనుమాన్ విగ్రహ ప్రతిష్టా కార్యక్రమంలో మాజీ మంత్రి వర్యులు, కొత్తగూడెం శాసనసభ్యులు వనమా వెంకటేశ్వరరావు పాల్గొని ప్రత్యేక పూజలు జరిపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలగ రామవరం ప్రజలకు ఆ భగవంతుడు ఆశీర్వదించి చల్లగా చూడాలని కోరుతున్నాట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు చావల పురుషోత్తం, సర్పంచ్ బానోత్ శారదా, తోట శ్రీను, చినన, లక్ష్మీదేవిపల్లి మండల అధ్యక్షులు కొట్టి వెంకటేశ్వరరావు, ఎంపీటీసీ స్వాతి, కారుకొండ సర్పంచ బలరాం నాయక్, ఉపసర్పంచ మాచర్ల శ్రీను, శివ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానం కైవసం చేసుకున్న మౌనిక

**-షటిల్ క్రీడాకారినిని సన్మానించిన కూనంనేని**

**-జాతీయస్థాయిలో ఎంపికైన వైనం**

చుంచుపల్లి ప్రభాతవార్త:



ఇటీవల కోదాడలో జరిగిన రాష్ట్రాస్థాయి పాలిటెక్నిక్ షటిల్ బ్యాట్మెంటన్ పోటీలలో పాల్గొన్న కొత్తగూడెం పాలిటెక్నిక్ విద్యార్థిని కున్సోత మౌనిక అత్యుత్తమ ప్రతిభ కనబరిచి మొదటి స్థానం కైవసం చేసుకువటంతో పాటు జాతీయస్థాయిలో ఎంపికైన క్రీడాకారుని మైనికను సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు తన నివాసంలో శాలువాతో గురువారం సన్మానించారు. మండలంలోని విద్యానగర్ గ్రామపంచాయతీ పరిధిలో గల తన నివాసంలో ఏర్పాటు చేసిన ఈ సన్మాన కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గొని మాటాడారు. ముందుగా మౌనికను అభినందించారు. క్రీడాకారులు విద్యతోపాటు క్రీడలను సమతుల్యంగా ఉండేలా చూసుకోవాలని అప్పుడే వారి ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని అన్నారు. మెరుగైన శిక్షణ కొరకై తాను హైదరాబాదులోని పుల్లెల గోపిచంద్ అకాడమీలో స్థానం కల్పిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి వాసిరెడ్డి మురళి, సిపిఐ నాయకులు దుర్గరాశి వెంకన్న, బాబు క్యాంపు ఉపసర్పంచ్ శ్రీనివాస్, విద్యానగర్ కాలనీ ఉపసర్పంచ్ వనమా శ్రీలక్ష్మి, ఎన్‌కె నగర్ సర్పంచ్ బాదావత్ సుగుణ, రాంజీ, రామచందర్, సిపిఐ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ కార్పొరేషన్ షాపులు అద్దె వసూళ్లు



చుంచుపల్లి ప్రభాతవార్త: మండలం లోని ఎంపీపీ కార్యాలయ మునకు సమీపంలో ఉన్న ఎస్సీ కార్పొరేషన్ షాపుల అద్దెను ఎస్సీ కార్పొరేషన్ ఈడీ సంజీవరావు, సిబ్బంది కలిసి గురువారం వసూలు చేశారు. షాపు యజమానులతో కౌన్సిల్ సమావేశం ఏర్పాటు చేసి ప్రతి నెల క్రమం తప్పకుండా అద్దె చెల్లించాలని, వాటితో పాటు పాత బకాయిలను కూడా చెల్లించాలని తెలిపారు. మీకు ఏమైనా సమస్యలు ఉన్నచో తమ దృష్టికి తీసుకువస్తే సత్వర పరిష్కారిస్తానని తెలిపారు.




# జాబ్‌మేళా కార్యక్రమం విజయవంతం

-జేడీఎం హరికృష్ణ

భద్రాచలం, ప్రభాతవార్త : ఉమ్మడి ఖమ్మంజిల్లాలోని నిరుద్యోగులైన గిరిజన యువతీ యువకులకు ప్రైవేటు సంస్థలలో ఉద్యోగాలు చేసుకుని జీవనోపాధి పెంపొందించుకోవడానికి ఐటిడిఏ భవిత సెల్ ద్వారా జాబ్ మేళా నిర్వహించడం జరిగిందని జేడీఎం హరికృష్ణ అన్నారు. గురువారం ఐటిడిఏ ప్రాజెక్టు అదికారి గౌతమ్‌పోట్రు ఆదేశాల మేరకు ఐటిడిఏ ప్రాంగణంలోని వైటీసీలో నిర్వహించిన వివిధ ప్రైవేటు రంగంలో జీవనోపాధి పొందడానికి ఉద్యోగాలకు అర్హత సాధించారని ఆయన అన్నారు. మొత్తం 7 ప్రైవేటు కంపెనీలు భద్రాచలం, పాల్వంచ, కొత్తగూడెం, ఖమ్మం, హైదరాబాద్ నుండి వచ్చిన కంపెనీల యాజమానుల సమక్షంలో ఈ జాబ్‌మేళా నిర్వహించడం జరుగుతుందని ఆయన అన్నారు. సన్‌సైన్ హెల్త్ కేర్ ఇన్స్టిట్యూట్ కంపెనీలో కేర్ టేకర్, నర్స్ పోస్టులకు ఆరుగురు, వరుణ్‌మోటార్ కంపెనీలో సేల్స్‌మన్ అండ్ సర్వీస్ అడ్వైజర్, టెక్నీషియన్ పోస్టులకు 10 మంది, భారత్ ఫైనాన్స్ లిమిటెడ్ కంపెనీలో లోన్ అఫైర్స్ పోస్టులకు 17 మంది, రిలయన్స్ లైఫ్ టెలికాలర్ లిమిటెడ్ కంపెనీలో కస్టమర్ గైడ్స్ పోస్టులకు 22 మంది, నవత రోడ్ ట్రాన్స్‌పోర్టు కంపెనీలో డ్రైవర్, క్లర్క్ పోస్టులకు 9 మంది, ఓపీడీఎస్ కంపెనీకి సెక్యూరిటీ గార్డ్ పోస్టులకు 15 మంది, కేర్ హెల్త్ ఇన్సూరెన్స్ లిమిటెడ్ కంపెనీకి క్లర్క్ పోస్టులకు ఐదుగురు ఎంపికైనట్లు ఆయన అన్నారు. ఈ జాబ్ మేళాలో ఎంపికైన 84 మందికి ఆయా పోస్టులలో జాయిన్ అవ్వడానికి త్వరలో ఉత్తర్వులు జారీ చేస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఏ భవిత సెల్ సహాయకులు స్వరూప, సమ్మయ్య, పాపారావు, ఏడు కంపెనీల యజమానులు పవన్, గోపి, మనోజ్, అనిల్, సుబ్రహ్మణ్యం, శ్రీరామ్, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.




## రామాలయం నూతన ఈవోగా బాధ్యతలు చేపట్టిన రమాదేవి

భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త :



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం కార్యనిర్వహణాధికారి బి.శివాజీ వద్ద నుండి నూతన ఇంచార్జ్ కార్యనిర్వహణాధికారి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఎల్.రమాదేవి బాధ్యతలను గురువారం స్వీకరించారు. ఆలయం వద్దకు వచ్చిన రమాదేవీకు దేవస్థాన అర్చకులు ఆలయ మర్యాదలతో ఘనస్వాగతం పలికారు. ప్రధాన ఆలయంలోని శ్రీసీతారాముల ఎదుట ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దేవస్థాన ప్రాంగణంలోని అనుబంధ ఆలయమైన శ్రీలక్ష్మీతాయారు అమ్మవారి ఆలయంలో వేదపండితులు వేదాశీర్వచనం అందజేశారు. అనంతరం క్యాంపు కార్యాలయంలో భద్రాద్రి ఆలయ ఇంచార్జ్ ఈవోగా బాధ్యతలను స్వీకరించారు.

## యాగశాల నిర్మాణానికి శంకుస్థాపన

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో మార్చి 21న జరుగనున్న పుష్కర పట్టాభిషేకం మహోత్సవంకు సంబంధించి జరగనున్న హోమ తాత్కాలిక యాగశాల నిర్మాణానికి అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయం వద్ద గల గోశాల కింద మాడ వీధుల వద్ద యాగశాల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో నూతన ఆలయ ఈవో ఎల్. రమాదేవీ, మాజీ ఈవో శివాజీ, ఏఈవో శ్రావణ్‌కుమార్, ఈఈ రవీందర్, ఆలయ స్థానాచార్యులు స్థలసాయి, ఆలయ ప్రధాన అర్చకులు సీతారామానుజాచార్యులు, ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

## సీతమ్మసాగర్ నిర్వాసితులకు నష్టపరిహారం చెల్లించాలి

దుమ్ముగూడెం, ప్రభాతవార్త : సీతమ్మసాగర్ ప్రాజెక్టు కోసం కరకట్ట నిర్మాణాలు చేపట్టడంతో భూములు నష్టపోతున్న రైతాంగానికి నష్టపరిహారాన్ని తక్షణమే చెల్లించాలని, నష్టపరిహారం చెల్లించిన తరువాతనే పనులు మొదలు పెట్టాలని ఏవీఎస్‌పీ డివిజన్ అధ్యక్షుడు సోంది మల్లుదొర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఏవీఎస్‌పీ ఆధ్వర్యంలో భూములు కోల్పోతున్న రైతాంగంతో కలిసి దుమ్ముగూడెం తహసిల్దార్ కార్యాలయం వద్ద తహసిల్దార్ చంద్రశేఖర్‌కు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. మండల పరిధిలోని పర్ణశాల గ్రామపంచాయితీ సీతానగరం రెవెన్యూ పరిధిలోని సర్వేనెంబర్ 51/1, 49/1, 44/344/4,30/1/ఏ, 27/2/ఏ, 44/5,36/8 గల సర్వే నెంబర్‌లోని సీతమ్మ ప్రాజెక్టు కరకట్ట నిర్మాణం కోసం పనులు జరుగుతున్నాయని, నష్టపోతున్న అట్టి భూములను సర్వే చేయించకుండా పనులు ప్రారంభించడం అన్యాయమని, ఏ సర్వే నెంబర్‌లో ఎంత భూమిని కోల్పోతున్నారో రైతులకు తెలిపి నష్టపరిహారం అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఏవీఎస్‌పీ ఆధ్వర్యంలో పనులను అడ్డుకుంటామని హెచ్చరించారు. బాధిత రైతాంగం టి.నాగమణి, వాగే చలపతిరావు, కే.రామచిట్టి, వాగే లక్ష్మయ్య, రాముడు, ఆదెమ్మ, ముత్తమ్మ, వెంకటేశ్వరరావు, మురళి, తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ కట్టడాలను నిలుపుదల చేయాలి

-జెట్టి వెంకటరాజు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



ఏజెన్సీ ప్రాంతంలో 1/70 చట్టానికి విరుద్ధంగా బహుళ అంతస్తులు కడుతున్న వారిపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని దళిత హిందూ మాలనాడు వెల్ఫేర్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షుడు జెట్టి వెంకటరాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల పరిధిలోని సీతారాంపురంలో గురువారం జరిగిన ఆ సంఘ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ .. దుమ్ముగూడెం మండలంలోని లక్ష్మీనగరం గ్రామంలో 1/70 చట్టానికి విరుద్ధంగా బహుళ అంతస్తులు కడుతున్నారని, ఎస్టీ మహిళ పేరుతో ఉన్న భూమిలో అగ్ర కులాలకు చెందిన వ్యక్తి బహుళ అంతస్తుల భవనం కడుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని, ఇప్పటికైనా స్పందించి అదికారులు అట్టి వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గట్టు రామారావు, సాయికృష్ణ, ధనుంజయ, తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలను పరిష్కరించాలని ఒకరోజు నిరాహార దీక్ష

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :




భద్రాచలం అంబేద్కర్ సెంటర్ నందు పట్టణ వాస్తవ్యులు గురువారం ఒక రోజు నిరాహార దీక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ దీక్షకు టీడీపీ మాజీ అధ్యక్షులు అజీమ్, ఉద్యోగ సంఘం అధ్యక్షుడు డొక్కా నరసింహారావు, వైసీపీ భద్రాచలం కన్వీనర్ ప్రదీప్, సీపీఐ పట్టణ కార్యదర్శి ఏ.సునీల్, లాయర్ అవులూరి సత్యనారాయణలు సంఘీభావం తెలిపి మాట్లాడుతూ .. పార్లమెంట్ భవనానికి అంబేద్కర్ పేరు పెట్టాలని, ఏపీలో ఉన్న ఐదు గ్రామపంచాయతీలను తెలంగాణలో కలపాలని, భద్రాచలానికి రూ.1000 కోట్ల నిధులు మంజూరు చేయాలని, దళిత బంధు జిల్లా వ్యాప్తంగా అర్హులైన దళితులందరికి మంజూరు చేయాలని, ఎస్సీ కార్పొరేషన్ రుణాలు ప్రతి కుటుంబానికి ఇవ్వాలని, డబుల్‌బెడ్‌రూంలు అర్హులైన దళితులకు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ నిరాహార దీక్షల్లో కూర్చున్న వారిలో మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు దాసరి శేఖర్, అఖిల భారత మానవ హక్కుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కిష్టా శ్రీనివాసరావు వాల్మీకి, భద్రాచలం మండల అధ్యక్షుడు ఉండేటి రవి, పట్టణ కార్యదర్శి సుధాకర్, దుమ్ముగూడెం మండల అధ్యక్షులు గంపల రవి, జీ.నాగేశ్వరరావు, దాసు భద్రాచలం మహిళా అధ్యక్షురాలు కాలువ కుమారి, తోకల జయమ్మ ,వన్నాల రవికుమారి, స్వాతి, నిట్ట ఆదిలక్ష్మి, శాంతి, రేవంతి, లాలమ్మ ఉన్నారు.

## మహాశివరాత్రికి చిన్నఅరుణాచలం ముస్తాబు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని మండల పరిధిలోని నర్సాపురం గ్రామంలో ఉన్న శ్రీ ద్వాదశ జ్యోతిర్లింగక్షేత్రం సహస్ర లింగం చిన్న అరుణాచల క్షేత్రం ముస్తాబు అవుతుంది. ఈ నెల 18వ తేదీన శనివారం ఉదయం 4 గంటల నుండి అరుణాచలేశ్వర స్వామికి విశేష అభిషేకములు, రాత్రి 8 గంటల నుండి 12 గంటల వరకు మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం తదితర కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ఆయన వ్యవస్థాపకుడు శివనాగస్వామి తెలిపారు. మహాశివరాత్రి సందర్భంగా మధ్యాహ్నం 12 గంటల నుండి అన్నప్రసాద వితరణ కార్యక్రమం జరుగుతుందని, చిన్న అరుణాచల క్షేత్రంలో కాశీ, శ్రీశైలం, శ్రీకాళహస్తి, అరుణాచలం, కంచి క్షేత్రాలలో దర్శనమిచ్చే సహస్ర లింగ దర్శనం ఉంటుందని, ద్వాదశ జ్యోతిర్లింగాలు (12 లింగాలు)లకు భక్తులే స్వయంగా అభిషేకించే అవకాశం ఉంటుందని, అతిపెద్ద కుమారస్వామి విగ్రహం ఏర్పాటు చేశామని, అతిపెద్ద గోశాల నిర్మించాలని, అద్దాల మండపం నిర్మాణం కూడా జరిగిందని ఆయన తెలిపారు. ఈ క్షేత్రాన్ని దర్శించి స్వామివారి కృపకు పాత్రులు కావాలని శివనాగస్వామి తెలిపారు.



–దుకాణాల ఏర్పాటుకు పేర్ల నమోదు

మహాశివరాత్రి సందర్భంగా చిన్నఅరుణాచల క్షేత్రం నర్సాపురంలో ఆలయ పరిసర ప్రాంతాలలో దుకాణాలు నిర్వహించే వారు ఈ నెల 17వ తేదీ శుక్రవారం సాయంత్రం 7గంటల లోపు పేర్లను నమోదు చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# మహిళల జిల్లా స్థాయి చెస్ పోటీలను ప్రారంభించిన కలెక్టర్

*ఖమ్మం, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త :*

రాష్ట్ర క్రీడా సాధికారిక సంస్థ వారి ఆదేశానుసారం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యుల పుట్టినరోజు సందర్భంగా ఏర్పాటు చేసిన మహిళలు జిల్లా స్థాయి చెస్ పోటీలను గురువారం సర్దార్ పటేల్ స్టేడియంలో జిల్లా కలెక్టర్ విపి గౌతమ్, నగర మేయర్ పునుకొల్లు నీరజతో కలిసి ప్రారంభించారు. ఈ చెస్ పోటీలలో 150మంది మహిళా చెస్ క్రీడా కారులు పాల్గొన్నారు. జ్యోతి ప్రజ్వలన చేసి జిల్లా కలెక్టర్, నగర మేయర్లు క్రీడాకారులతో చెస్ ఆడి ప్రారంభించుట జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.... ఈ టోర్నమెంట్ ద్వారా క్రీడాకారులు తమ ప్రతిభను చాటి, రాష్ట్ర స్థాయిలో కూడా మంచి ఫలితాలను తేవాలని తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని చెస్ టోర్నమెంట్లను నిర్వహించి పాఠశాల, కళాశాలల విద్యార్థులలో ప్రతిభ కలవారిని ప్రోత్సహించాలని ఆయన అన్నారు. మొదటి, రెండవ స్థానంలో గెలుపొందిన వారు నేడు (శుక్రవారం) రాష్ట్ర స్థాయిలో జరిగే పోటీలకు



పంపించటం జరుగుచున్నదని ఆయన తెలిపారు. కొత్తగా మున్సిపల్ కార్పోరేషన్‌లో ఏర్పాటు చేసిన చెస్ పార్క్‌ను క్రీడాకారులు వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్జీఎఫ్ కార్యదర్శి కె నర్సింహారెడ్డి, వనిజరెడ్డి జ్ఞాపకార్థం 60టీ షర్టులను ప్రభుత్వ పాఠశాలల క్రీడాకారులకు జిల్లా కలెక్టర్, నగర మేయర్లతో ఉచితంగా పంపిణీ చేశారు. స్కిల్ డెవలప్‌మెంట్ ట్రైనింగ్ సెంటర్ విద్యార్థులకు సర్టిఫికెట్ల ప్రధానం చేశారు. ఈ చెస్ పోటీలలో మొదటి విన్నర్‌గా జి చరిష్మా, ఖమ్మం రూరల్, 2వ విన్నర్‌గా డి దివ్య మధిర, 3వ విన్నర్‌గా పి సేతు శ్రీవల్లి ఖమ్మం, 4వ విన్నర్‌గా కె కీర్తన ఖమ్మంలు నిలిచారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహారా, జిల్లా విద్యాధికారి సోమశేఖర్‌శర్మ, డివైఎస్‌వో పరంధామరెడ్డి, ఖమ్మంఅర్బన్ ఎంఈవో శ్రీనివాస్, చెస్ కోచ్ గోపికృష్ణ, పీడీ రఘునందన్‌రావు, వాలీబాల్ కోచ్ ఎండి అక్బర్‌అలీ, బాస్కెట్ బాల్ కోచ్ కె సైదులు, టెన్నిస్ కోచ్ కైలాస్, స్కేటింగ్ కోచ్ సురేష్, షటిల్ కోచ్ పవన్, టేబుల్ టెన్నిస్ కోచ్ మూర్తి, ప్రభుత్వ పాఠశాలల పీఈటీలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.






## సాయిమందిరంలో అన్నదానం

*భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :*



భద్రాచలంలోని కూనవరం రోడ్డులో గల జూనియర్ కళాశాల సెంటర్‌లోని సాయిబాబా వారి మందిరంలో గురువారం ఉదయం బాబాకు అభిషేకం అర్చనలు జరిపారు. స్వర్ణ ఆభరణాలు ధరింపజేసి హారతిపాడారు. నాళం పట్టాభిరామయ్య, మంజుల దంపతులు గురువారం భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు తుమ్మలపల్లి సత్యనారాయణమూర్తి, ఉపాధ్యక్షులు కొమ్మనాపల్లి ఆదినారాయణ, కోశాధికారి కుంచాల రమేష్, అన్నదానం దాతను శాలువాతో సత్కరించి బాబా వారి మెమెంటోను అందజేశారు. అన్నదానంలో 800ల మంది భక్తులు పాల్గొన్నారు. వృద్ధాశ్రమం నందు వృద్ధులకు భోజనం బాబా ఆలయం నుండి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ఇనాన్నస్ చంద్రాలగూడెంను అభివృద్ధి చేయాలని ఐటిడిఏ పీవోకు వినతి

*భద్రాచలం, ప్రభాతవార్త :*

ఇనానస్నన్ చంద్రాలగూడెం గ్రామపంచాయతీకి నిధులు కేటాయించి గ్రామాభివృద్ధి చేయాలని సీపీఐ (ఎం.ఎల్) ప్రజాపంథ, అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఐటిడిఏ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి పీవోకు వినతిపత్రం అందజేశారు. ఈ ధర్నాను ఉద్దేశించి మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుత .. చంద్రగూడెం గ్రామపంచాయతీ పేరుకే ఈ నార్సస్ తప్ప అభివీద్ధికి నోచుకోలేదని, అనేక సమస్యలకు నిలయంగా మారదని, ఈ సమస్యలను సత్వరమే పరిష్కరించాలని, పరిష్కారం కానిపక్షంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ప్రధానంగా తుమ్మలగూడెం నుండి వెంకటాపురం వరకు బీటి రోడ్డు వేయాలని, ఈరసాని వాగుపై వంతెన నిర్మించాలని, ముత్యాల ద్వారా గండి నుండి చంద్రలగూడెం స్కూల వరకు ఫారెస్టు క్లియరెన్స్



లేక ఆగిపోయిన బీటీ రోడ్డు పనులను వెంటనే ప్రారంభించాలని ఈరసాని వాగు ప్రాజెక్టు కుడి ఎడమ కాలువలను మరమత్తు చేపట్టి బంగారు చలక వరకు సాగునీరు అందించాలని చంద్రాలగూడెం రేగులగూడెం గ్రామపంచాయతీలకు త్రిఫేస్ విద్యుత్ లేక తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంకా తదితర సమస్యలను పీవోకు వివరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ముద్దా భిక్షం, జాటోత్ కృష్ణ, సీపీఐ (ఎం.ఎల్) ప్రజాపంథ జిల్లా నాయకులు ఆజాద్ డివిజన్ నాయకులు బానోత్ ధర్మ, చంద్రాలగూడెం సర్పంచ్ కుంజా పార్వతి, మాజీ సర్పంచ్ బాడిస పాపారావు, ఈసం చిన్ననారాయణ, వెంకటేశ్వర్లు, సనప బాబు, జఫ్ఫా అబ్బయ్య, తదితరులు పాల్గొన్నారు.

## వ్యక్తికి ఆరు నెలల జైలు శిక్ష

*భద్రాచలం, ప్రభాతవార్త :*

భద్రాచలం జ్యుడిషియల్ మేజిస్ట్రేట్ కోర్టులో వ్యక్తికి ఆరు నెలల జైలు శిక్ష ఖరారు చేసింది. వివరాలలోకి వెలితే భాస్కనూరి రామకృష్ణ అనే వ్యక్తి అవసరాల నిమిత్తం రూ.6,50,000లను తిరిగినాగిరి భాస్కరనూరి దగ్గర అప్పుగా తీసుకున్నాడు. దానికి ఖాళీ చెక్కులను హామీగా ఇచ్చాడు. సకాలంలో నగదు చెల్లించని పక్షంలో సదరు భాస్కరనూరి చెకుక్కును బ్యాంకు నందు డిపాజిట్ చేయగా డబ్బులు లేవని, బౌన్స్ అవ్వడంతో విక్టిమ్ సీనియర్ న్యాయవాది టీ.వసంతరావు ద్వారా కేసును కోర్టు నందు వేయించారు. ఆ కేసు 2017 నుండి సదరు విక్టిమ్ తరుపు న్యాయవాది వసంతరావు వాదనలు వినిపించిన పిదప ఆ వాదనలకు ఏకీభవింఆన కోర్టు గురువారం శిక్ష ఖరారు చేసింది. శిక్ష కాలం ఆరు నెలలు, కంపన్సెన్ కింద రూ.6,50వేలను గురువారం నుండి రెండు నెలల లోపు కట్టాలని, లేని యెడల మరొక మూడు నెలల శిక్ష అనుభవించాల్సి ఉంటుందని కోర్టు తీర్పునిచ్చింది.

## నేడు పదవతరగతి విద్యార్థులకు టాలెంట్ టెస్ట్

*అశ్వాపురం,ఫిబ్రవరి16,ప్రభాతవార్త.*



అశ్వాపురం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నేడు(శుక్రవారం)ఉదయం 11గంటలకు అశ్వాపురం,మణుగూరు మండలాలలోని ప్రభుత్వ,ప్రైవేటు



పాఠశాలల్లో పదవతరగతి చదివే విద్యార్థులకు టాలెంట్ టెస్ట్ నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్స్‌పాల్ ఎన్ సత్యప్రకాష్ గురువారం తెలిపారు. టెస్ట్‌లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ నగదు బహుమతులు, హాజరయ్యే ప్రతి విద్యార్థికి పెన్ను,రైటింగ్ ప్యాడ్ ఉచితంగా అందజేస్తామని,టెస్ట్ అనంతరం విద్యార్థులకు భోజన సౌకర్యం ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

## జిల్లా కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన భద్రాద్రి దేవస్థానం నూతన ఈవో

*కొత్తగూడెం, ప్రభాతవార్త :*



భద్రాచలం దేవస్థానం ఈఓగా విధులు నిర్వహించే అవకాశం రావడం ఎంతో అదృష్టమని దేవుని సేవ చేసే భాగ్యం కలగడం చాలా సంతోషమని జిల్లా కలెక్టర్ అనుదీప్ తెలిపారు. గురువారం ఈఓగా పదవీ బాధ్యతలు చేపట్టిన రమాదేవి ఐడిఓసీ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ అనుదీప్‌ను మర్యాదపూర్వకంగా కలిసారు. అనుభవం కలిగిన అధికారి ఈఓగా రావడం శుభపరిణామని చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శ్రీరామనవమి, పుష్కర పట్టాభిషేక మహూత్సవాలున్నాయని వైభవంగా నిర్వహించుటకు చర్యలు చేపట్టాలని చెప్పారు. చేపట్టాల్సిన పనుల యొక్క టెండరు ప్రక్రియను పూర్తి చేయాలని చెప్పారు. పెద్ద సంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం ఉందని ఎలాంటి లోటుపాట్లు రాకుండా పకడబ్బంది ఏర్పాట్లు చేయాలని చెప్పారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా సేవలు అందించి స్వామి వారి ఆశీర్వచనాలు, ప్రజల మన్ననలు పొందాలని ఆయన సూచించారు. అనంతరం స్వామి వారి ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానాచార్యులు పొడిచేటి పాండురంగాచార్యులు, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## పండిత, పీఈటీల ప్రమోషన్ల కేసును త్వరగా పరిష్కరించాలి

*మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 16:*

మణుగూరు కోఎడ్యుకేషన్ హైస్కూలు విద్యార్థులు గురువారం కోర్టులో పెండింగ్‌లో ఉన్న పండిత, పీఈటీల ప్రమోషన్ల కేసును త్వరగా పరిష్కరించాలని కోరుతూ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తికి పోస్టుకార్డులు రాసి పంపారు. ఈ నెల 1నుంచి తెలుగు, హిందీ బోధిస్తున్న పండితులు 9, 10 తరగతులను బహిష్కరించి 15రోజులుగా పాఠాలు బోధించకపోవడంతో తమ పరీక్షలు త్వరలోనే జరగనున్న నేపథ్యంలో ఇబ్బందులు పడే పరిస్థితి నెలకొందని, వారి సమస్యను వివరిస్తూ హైకోర్టు న్యాయమూర్తికి లేఖ రాసినట్లు విద్యార్థులు తెలిపారు.



# కురవి వీరన్నజాతరకు సర్వం సిద్ధం



## జాతరకు ఏర్పాట్లు పూర్తి
## భక్తుల సౌకర్యార్థం చలువ పందిళ్లు

**కురవి,ఫిబ్రవరి16,ప్రభాతవార్త:** మహాశివరాత్రి సందర్భంగా భద్రకాళి సమేత శ్రీ వీరభద్రస్వామి ఆలయాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. భక్తుల సౌకర్యార్థం చలువ పందిళ్లు ఏర్పాటు చేశారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా కళ్యాణమండపం వద్ద బారికెడ్లు ఏర్పాటు చేశారు.

**కురవి క్షేత్ర మహాత్యం:**

ఉమ్మడివరంగల్ జిల్లాలోని నూతనంగా ఏర్పడ్డ మహబూబాబాద్ జిల్లాకు తొమ్మిది కిలోమీటర్ల దూరంలో మహబూబాబాద్-మరిపెడ జాతీయ ప్రదాన రహదారిపై పెద్దచెరువును అనుకొని కురవి గ్రామం కలదు. మండలకేంద్రం నందు వెలసి ఉన్న భద్రకాళిసమేత వీరభద్రస్వామి ఆలయం, ఉప ఆలయాలు అయిన శివాలయాలు, నాగేంద్రస్వామి ఆలయాలు కలవు. 850సంవత్సరంలో వెంగి రాజదానిగా చేసుకొని పాలించు చాలిక్యుల సామంతులైన రాష్ట్రకుట రాజైన భీమరాజు కురవి నగరంను రాజదానిగా చేసుకొని పాలించేవారు. కురవి అనగా గోరింటాకు లేదా ఎరుపు అని అర్ధం. వీరభద్రస్వామి ఆలయం కూడా బీమరాజు నిర్మించినట్లు ప్రతితి. ఇతని తర్వాత కాకతీయుల స్వతంత్ర రాజు ఒకటవ బేతరాజు ఆలయ జీర్ణోద్దారణ గావించినట్లు అనంతరం రెండవ బేతరాజు కురవికి ఆనుకొని ఉన్న పెద్దచెరువు తటాకం త్రవ్వినట్లు ప్రతీతి. కోరిన కోర్కెలు తీర్చే కురవి వీరన్న, భక్తుల కోర్కెలు తీర్చే ఆపద్భాంవుడు, సంతాన ప్రదాత శ్రీ భద్రకాళిసమేత వీరభద్రస్వామిగా కొలువై ఉన్నాడు. ఆలయంలో స్వామివారు పడమటిముఖమై, దశహస్తుడై, రౌద్రపరాక్రమంతో భక్తులకు దర్శనమిస్తాడు. స్వామివారి దక్షిణహస్తంలోని ఒక హస్తంలో ఖడ్గం, రెండవ హస్తం త్రిశూలం, మూడవ హస్తంలో పుష్పం, నాల్గవ హస్తంలో ఖడ్గం దర్శనమిస్తాయి. అదేవిధంగా స్వామివారికి సమాంతరంగా ఇరువైపులా లింగాకారంలో పరమశివుడు వెలసి ఉన్నాడు. కుడివైపు శివలింగాన్ని రామలింగేశ్వరస్వామి, ఎడమవైపు శివలింగం చంద్రమౌళేశ్వరస్వామి విరాజిల్లుతున్నారు. ఆలయ మండపంలో దక్షిణభాగంలో సప్తమాత్రికలు, వెంచేసి ఉన్నారు. ఆలయానికి దక్షినదిక్కున శ్రీభద్రకాళి అమ్మవారు స్వయంభుగా వెలసి భక్తుల కోర్కెలు తీర్చి పూజలు అందుకుంటున్నారు.

**జాతరకు ఏర్పాట్లు పూర్తి:**

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఎలాంటి అసౌకర్యం కలుగకుండా చలువ పందిళ్లు, క్యూలైన్లు ఏర్పాటుచేశామన్నారు. అదేవిధంగా భక్తులు కళ్యాణాన్ని శ్రద్ధగా వీక్షించే భజన, సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశామన్నారు. భక్తుల దాహిర్తిని తీర్చేందుకు త్రాగునీరు నల్లాలను ఏర్పాటు చేశామన్నారు. జాతరకు భక్తులు అధికసంఖ్యలో పాల్గొని కరోనా నిబంధనలు పాటిస్తూ విజయవంతం చేయాలని కోరారు.





## జాతర అభివృద్ధి పనులు పటిష్టంగా ఉండాలి
### కలెక్టర్ కె.శశాంక



**కురవి,ఫిబ్రవరి16,ప్రభాతవార్త:** మహాశివరాత్రి జాతరను పురస్కరించుకొని కురవి వీరభద్రస్వామి ఆలయ అభివృద్ధికి చేపడుతున్న పనులు పటిష్టంగా ఉండాలని జిల్లా కలెక్టర్ కె.శశాంక అధికారులను ఆదేశించారు. గురువారం మహాశివరాత్రి సందర్భంగా మండలకేంద్రంలో పర్యటించి ఆలయ అభివృద్ధి పనులను సంబందిత అధికారులతో సందర్శించి పరిశీలించారు. ఆలయ అభివృద్ధికి చేపట్టిన పనులను అధికారులను అడిగి తెలుసుకున్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా చూడాలన్నారు. ఆలయం ప్రక్కనే ఉన్న కళ్యాణ మండపాన్ని సందర్శించి పనులను పరిశీలించారు. మహిళలకు, చిన్నారులకు తొపులాటలు జరుగకుండా బారికెడ్లు ఏర్పాటు చేసి చర్యలు తీసుకోవాలన్నారు. అధికారులకు కేటాయించిన విధులు సక్రమంగా నిర్వర్తించాలన్నారు. కలెక్టర్ వెంట ఎంపిపి రవినాయక్, ఎంపిటిసి చిన్నంభాస్కర్, ఆలయ చైర్మన్ రామునాయక్, ఆర్డివో కొమురయ్య, ఆలయ కార్యనిర్వహణ అధికారి సత్యనారాయణ, నూతక్కి నర్సింహరావు, సుబ్బారావు, తానేశ్వర్, నరేష్,సన్యాసయ్య,స్వామి,తహాశీల్దారు ఇమ్మానుయెల్, డిఎస్పి రమణబాబు, సిఐ రవికుమార్, ఎస్ఐ తదితరులు పాల్గొన్నారు.

## జీడబ్ల్యూఎంసి జేఏసీ డైరిని ఆవిష్కరించిన చీఫ్‌విప్, ఎంఎయుడి స్పెషల్ చీఫ్ సెక్రటరి
### కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్, కూడా చైర్మన్, బల్దియా కమీషనర్



**ప్రభాతవార్తపోచమ్మమైదాన్:** గ్రేటర్ వరంగల్ మహానగర పాలక సంస్థ (జాయింట్ యాక్షన్ కమిటీ) జేఏసీ రూపొందించిన 2023 సంపుడైరీ క్యాలెండర్‌ను రాష్ట్ర ప్రభుత్వం చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్, రాష్ట్ర మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, అర్బన్ డెవలప్మెంట్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ అరవింద్‌కుమార్‌లు గురువారం హనుమకొండ కలెక్టర్‌లోని మినీ సమావేశ మందిరంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా స్పెషల్ చీఫ్ సెక్రటరీ వరంగల్ నగరంతో తనకు ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ గత 25 సంవత్సరాల క్రితం తాను బల్దియా కమీషనర్‌గా పని చేసిన కాలంలో ఏర్పడ్డ జాయింట్ యాక్షన్ కమిటీ యొక్క 26వ సంవత్సరపు డైరీని తన చేతుల మీదుగా ఇక్కడ ఆవిష్కరించడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో హన్మకొండ జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్, నగర కమీషనర్ ప్రావీణ్య, డిప్యూటి కమీషనర్లు, ఆనిసుర్, రహీద్, జోనా, శ్రీనివాస్‌రెడ్డితో పాటు జేఏసీ అధ్యక్షులు గౌరి శంకర్, జేఏసీ ముఖ్య నాయకులు గొల్కొండ శ్రీనివాస్, బొట్ల బిక్షపతి, ధర్మరావజు, రాజారపు భాస్కర్, బొట్ల రమేష్ పాల్గొన్నారు.

# భూకబ్జాచేసి సంపాదించిన కోట్ల రూపాయలతో బర్త్‌డే పార్టీలా

### అభివృద్ధి గాలికి వదిలేసి అక్రమార్జనతో కోట్ల సంపాదన
### బస్‌స్టాండ్, కలక్టరేట్ తూర్పు ప్రజలకు అందని ద్రాక్షేనా
### భూకబ్జాలతో సంపాదించి కోట్ల రూపాలతో బర్త్‌డే పార్టీలా
### కాంగ్రెస్ మాజీ మంత్రివర్యులు శ్రీమతి కొండా సురేఖ మురళీధర్ రావు





**వరంగల్ ప్రభాతవార్త ఫిభ్రవరి 16:** వందల కోట్ల విలువ చేసే భూములను కబ్జాలు చేసి కోట్ల రూపాయలతో బర్త్‌డే పార్టీలు నిర్వహించడం వరంగల్ తూర్పు ఎమ్మెల్యేకే చెల్లుతుందని కాంగ్రెస్ మాజీ మంత్రివర్యులు శ్రీమతి కొండా సురేఖ మురళీధర్ రావు అన్నారు. గురువారం ఎనిమిదవ రోజు నగరంలోని 21వ డివిజన్‌లో టిపిసిసి అధ్యక్షుడు ప్రారంభించిన హత్ సే హాత్ జోడో యాత్రలో భాగంగా స్థానికి డివిజన్ నాయకులతో, కాలనీ వాసులతో ప్రజలతో కలిసి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. పాదయాత్రలో బాగంగా డివిజన్‌లో ప్రతి కాలనీలో పర్యటించి డివిన్ సమస్యలను ప్రజలనుండి అడిగి తెలుసుకుని కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ప్రజలకు జరిగే లాబాలను వివరించారు. ఈ సంధర్భంగా మీడియాతో మాట్లాడుతూ వరంగల్ తూర్పులో ఎమ్మెల్యేతో పాటు కార్పోరేటర్లు అనుంగ అనుచరులు మొత్తం భూకబ్జాలకు పాల్పడి కోట్లకు పడగెత్తారని అన్నారు. అభివృద్ధి పేరుతో రాష్ట్రంలో కెసిఆర్ కుటుంబం నియోజక వర్గాల్లో ఎమ్మెల్యేలు మంత్రులు దోచుకుంటున్నారని ప్రజా సమస్యలు గాలికి వదిలేసి బర్త్‌డే పార్టీలు నిర్వహించడం విడ్డూరంగా ఉందని అన్నారు. అభికార పార్టీ అరాచకాలు ప్రజలు గమనిస్తున్నారని బెదిరంచి భయబ్రాంతులకు గురి చేసి తిరిగి అధికారంలోకి రావచ్చని రాష్ట్రంలో కెసిఆర్ నియోజక వర్గల్లో ఎమ్మెల్యేలు చూస్తున్నారని అన్నారు. రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ పాలనలో ఎలా ఉన్నారో రాష్ట్రం వచ్చాక కెసిఆర్ పాలనలో ఎలా ఉన్నారో గమనిస్తున్నారని ప్రభుత్వ ఉధ్యోగులు, కాంట్రాక్ట్ ఉధ్యోగులు కార్మికులు కర్షకులు వాణిజ్య వ్యాపార సబ్బండ వర్గాలు ఎవ్వరూ సతంతోషంగా లేరని అన్నారు. తెలంగాణలో సంతోషంగా పదవులతో సంపాదనతో ఒక కెసిఆర్ కుటుంబం, ఎమ్మెల్యేలు మంత్రులు ప్రజాప్రతినిధులు మాత్రమే సంతోషంగా ఉన్నారని హెద్దేవ చేశారు. తెలంగాణ ప్రజలు ఇప్పటికే కెసిఆర్‌ను గెలపించి తప్పు చేశామని భాదపడుతున్నారని ఇప్పుడు తప్పుచేసే పరిస్థితిలో లేరని రానున్న ఎన్నికల్లో ఎవరిని గెలిపించాలో నిర్ధారణ చేసుకున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో నల్గొండ రమేష్, మీసాల ప్రకాశ్, మడిపెల్లి కృష్ణ, కూరతోట సదానందం, చిప్పవెంకటేశ్వర్లు, సిద్దం రాము, కుసుమ సతీష్, సయ్యద్ వసీం, దాసరి రాజేశ్, డివిజన్ అధ్యక్షుడు మారేడు నర్సయ్య, కొమ్మల సందీప్, ఖలీల్, బొట్ల సదానందం, స్వప్న మురళి, మంతెన సునీత, గిరిగిర పుష్ప, బౌరిశెట్టి శ్రీలత, షేర్ల కిషోర్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## గట్టు మల్లిఖార్జున ఆలయాన్ని సంధర్శించిన సిపి

**వేలేరు ప్రభాతవార్త ఫిభ్రవరి 16:** మండలంలోని మల్లికుదుర్ల గ్రామ పరిధిలోని శ్రీ గట్టు మల్లిఖార్జున స్వామి ఆలయాన్ని గురువారం సాయంత్రం వరంగల్ పోలీస్ కమీషనర్ ఎవి.రంగనాధ్ సంధర్శించి స్వామి వారిని దర్శించుకున్నారు. మహాశివరాత్రి పర్వదినాన్ని పురష్కరించుకుని స్వామి వారి బ్రహ్మోత్సవాల సంధర్భంగా ఏర్పాట్లను పరిశీలించి భక్తుల సౌకర్యార్థం భద్రతా ఏర్పాట్లకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి చాడ సరిత, ధర్మాసాగర్ సిఐ ఒంటేరు రమేశ్, ఎస్సై కె.నవీన్ కుమార్, ఈవో అద్దంకి నాగేశ్వర్‌రావు, ఆలయ అర్చకులు వినయ్ శర్మ, ఆలయ సిబ్బంది తదితరులు పాట్గొన్నారు.



## ఊట్కూర్ సామాజిక కేంద్రం వార్షికోత్సవాన్ని విజయవంతం చేయండి : డాక్టర్ సామినేని



కామేపల్లి, ఫిబ్రవరి 14 (ప్రభాతవార్త): కామేపల్లి మండలం ఊట్కూరు సామాజిక కేంద్రం 8వ,వార్షి కోత్సవంను శుక్రవారం ఉదయం 10గంటలకు ఘనంగా నిర్వహించనున్నట్లు నిర్వాహకులు డాక్టర్ సామినేని రాఘవులు గురువారం తెలిపారు. వేడుకల్లో భాగంగా మృత్తిక దినోత్సవం, అంతర్జాతీయ మిల్లెట్స్‌పై చర్చ జరుగుతుందన్నారు. ఎల్‌వోర్టీ సీఈవో డాక్టర్ ముత్యాల రామయ్య అధ్యక్షతన జరిగే వేడుకల్లో డాక్టర్ మర్రి సత్యనారాయణరెడ్డి, సాగుబడి డెస్క్ నిర్వాహకులు పి.రాంబాబు, కెవికె సలహాదారు మల్లికార్జున్‌రెడ్డి, జేడీఏ విజయనిర్మల, ఏవో బి.తారాదేవి, ప్రముఖ శాస్త్రవేత్తలు, రైతు నేస్తం , రైతు రత్న అవార్డు గ్రహీతలు, నృత్య కళాకారుని ఏ.ఇందు, సర్పంచ్ కోడెం సులోచన, ఎంపీటీసీ ఏపూరి హేమమాలిని తదితరులు పాల్గొని ప్రసంగిస్తారని తెలిపారు. రైతులు, రైతు ప్రతినిధులు, గ్రామస్తులు, అధికారులు, ప్రజా ప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొని వార్షికోత్సవంను విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# మల్లికార్జున్ కుటుంబానికి అండగా ఉంటాం

కామేపల్లి, ఫిబ్రవరి 16, (ప్రభాతవార్త): మల్లికార్జున్ కుటుంబానికి తాము అండగా ఉంటామని భద్రాద్రి కొత్తగూడెం జడ్పీ చైర్మన్ కోరం కనకయ్య హామీ ఇచ్చారు. కామేపల్లి మండలం పండితాపురం గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన మేకల మల్లికార్జున్ దశదిన కర్మలకు గురువారం హాజరై వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... కార్యకర్తలు, నాయకులు కష్టసుఖాల్లో పాలు పంచుకోవడంలో తృప్తి ఉంటుందని కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా తనకు తెలియజేయాలని వారిని ఆదుకోవడంలో ముందుంటానని ఆయన హామి ఇచ్చారు. ఈ





కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ కూరాకుల నాగభూషణం యాదవ్, గ్రామ సర్పంచ్ మూడు దుర్గాజ్యోతి, మూడు కృష్ణ ప్రసాద్ నాయక్, డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, పగడాల నాగరాజు యాదవ్, చిత్తారు సింహాద్రి యాదవ్, బండారు ప్రభాకర్ యాదవ్, యాదవ సంఘం ఇల్లంద మండల అధ్యక్షులు పుట్ట ఉపేంద్రయాదవ్, స్థానిక మత్స్యశాఖ అధ్యక్షులు మేకల మల్లిఖార్జున్ యాదవ్, చింతల పెద్ద వెంకయ్య, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు బానోత్ నర్సింహానాయక్, గ్రామ పెద్దలు శీలం పుల్లయ్య, బండి ఉపేందర్, మేకపోతుల మహేష్, ఎల్‌హెచ్‌పీఎస్ మండల అధ్యక్షులు భూక్యా నాగేంద్రబాబు నాయక్, ఎమ్మార్పిఎస్ మండల అధ్యక్షులు పాటిబండ్ల ప్రసాద్, సోమనబోయిన మల్లికార్జున్, బి.శేఖర్ యాదవ్, మేకల మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

## కాంతమ్మ మృతదేహానికి నివాళ్లు అర్పించిన పోతినేని, నున్నా

కామేపల్లి, (ప్రభాతవార్త): కామేపల్లి మండలం మద్దులపల్లి గ్రామంలో సీపీఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జాజిరి శ్రీనివాసరావు మాతృమూర్తి జాజిరి కాంతమ్మ మృతి చెందటంతో సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్‌రావు, పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు ఆమె భౌతికకాయంపై గురువారం పూలమాలలువేసి నివాళులర్పించారు. కాంతమ్మకు ఒక కుమారుడు, ఇద్దరు కూతుళ్లున్నారు. వారి కుమారుడు సీపీఎం పార్టీ సత్తుపల్లి మండల కార్యదర్శిగా, పార్టీ జిల్లా కమిటీ సభ్యులుగా పనిచేస్తున్నారు. కాంతమ్మకు సంతాపం తెలుపుతూ వారి కుటుంబానికి సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకులు పాల్గొని నివాళులర్పించారు. పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు భారతి, పార్టీ రాష్ట్ర నాయకులు బి.హైమావతి, జిల్లా కమిటీ సభ్యులు దుగ్గి కృష్ణ, చలమల విఠలావు, కొండెబోయిన నాగేశ్వరరావు, మండల కార్యదర్శి అంబటి శ్రీనివాస్‌రెడ్డి, శాఖ కార్యదర్శి అడప



ఉపేందర్, మండల నాయకులు బాదావత్ శ్రీనివాస్, కుందనపల్లి నరేందర్, వజ్రామారావు, రైతు సంఘం నాయకులు సకినాల శ్రీనివాస్, గుండా వెంకటరెడ్డి, జిల్లా నాయకులు బొంతు రాంబాబు, తాళ్ళపల్లి కృష్ణ, పోలెబోయిన ముత్తయ్య, ఇమ్మడి రామనాధం, మహిళా సంఘం జిల్లా నాయకురాలు మెరుగు రమణ, కృష్ణఅర్జున్‌రావు, సీఐటీ నాయకులు ఉపతల వెంకన్న, రాజశేఖర్, రామనాధం, పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు భూక్యా వీరభద్రంలు అంతిమయాత్రలో పాల్గొని సంతాపాన్ని వారి కుటుంబానికి సానుభూతిని వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పాల్గొని సంతాపాన్ని తెలిపారు. కళ్యాణం వెంకటేశ్వరరావు, వై విక్రం ,సీపీఎం జిల్లా నాయకులు జబ్బార్, మాచర్ల గోపాల్, ఇమ్మడి గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## చింతచెట్టు కొమ్మ విరిగి పడటంతో ఒకరికి తీవ్ర గాయాలు

కామేపల్లి, ఫిబ్రవరి 16 (ప్రభాతవార్త): చింతచెట్టుపై కాయలను కోసి కిందకి దిగుతున్న సమయంలో ప్రమాదవశాత్తు చెట్టుకొమ్మ విరగడంతో ఓ వ్యక్తి కింద పడి తీవ్రంగా గాయపడిన సంఘటన కామేపల్లి మండలం పండితాపురంలో గురువారం చోటు చేసుకుంది.

అందుకు సంబంధించిన వివరాలు స్థానికుల కథనం మేరకు ఇలా ఉన్నాయి.... తమ్మిన్ని సీతయ్య చింతచెట్టు ఎక్కి కాయలు కోసి కిందికి దిగుతున్న క్రమంలో ప్రమాదవశాత్తు చెట్టు కొమ్మ విరిగి కింద పడిపోవడంతో తీవ్రంగా గాయపడ్డాడు. గాయపడిన అతన్ని చికిత్స నిమిత్తం ఖమ్మం ఆస్పత్రికి కుటుంబీకులు తరలించారు.

## నేడు కామేపల్లి మండలంలో మాజీ ఎంపి పొంగులేటి పర్యటన

కామేపల్లి, ఫిబ్రవరి 16 (ప్రభాతవార్త):



ఖమ్మం మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి శుక్రవారం కామేపల్లి మండలంలో పర్యటిస్తారని పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జీ తుంబూరు దయాకర్‌రెడ్డి గురువారం తెలిపారు. మధ్యాహ్నం 3గంటలకు కామేపల్లి పంచాయితీ పరిధిలోని గోపాలపురం గ్రామంలో పర్యటిస్తారని పేర్కొన్నారు. నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని దయాకర్ రెడ్డి కోరారు.

# ఇల్లెందు వార్త



## ఆదివాసీ సమస్యలపై పోరాడాలి : తుడుందెబ్బ



గుండాల, ఫిబ్రవరి 16 (ప్రభాతవార్త): ఆదివాసీల సమస్యలపై ఉమ్మడి ఖమ్మం ఆదివాసీ ఎంఎల్‌ఏలు అసెంబ్లీలో మాట్లాడక పోవడం సరైంది కాదని ఆదివాసీ సమస్యలపై పోరాటాలు చేయాలని తుడుందెబ్బ రాష్ట్ర కార్యదర్శి కొడెం వెంకటేశ్వర్లు అన్నారు. మండల పరిధిలోని మామకన్ను గ్రామంలో ఆ సంఘం ముఖ్య నాయకుల అత్యవసర సమావేశం గురువారం జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ఆదివాసీ, గిరిజన ఎంఎల్‌ఏలు అసెంబ్లీలో ప్రవేశపెట్టిన ఖైతి లంబాడ, వాల్మీకి, బోయ, తదితర 9 కులాలను యస్‌టి జాబితాలో కలిపే తీర్మానంపై, 2005 అటవీహక్కుల చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని అన్నారు. ఆదివాసీలు సాగు చేసుకుంటున్న పోడుభూములకు షరతులతో కూడిన పట్టాలు ఇవ్వాలని తీర్మానాలు చేస్తే వ్యతిరేకించకుండా (టిఎపి) తీర్మానం లేకుండా ఆమోదించడం రాజ్యాంగ విరుద్ధమన్నారు. ప్రస్తుత ప్రజాప్రతినిధులకు ఈ ప్రాంత ఆదివాసీల ఓట్లుకావాలేతప్ప వారి సమస్యలు పట్టించుకోరా అని ప్రశ్నించారు. ఈ సమావేశంలో ముక్తి రాజు, బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే హరిప్రియ



కామేపల్లి, ఫిబ్రవరి 16 (ప్రభాతవార్త): కామేపల్లి మండలంలో వివిధ శుభకార్యాలకు ఇల్లందు శాసన సభ్యురాలు బానోత్ హరిప్రియ హరిసింగ్ నాయక్ గురువారం హాజరైయ్యారు. ముచ్చర్ల శ్రీలక్ష్మీ ఫంక్షన్‌హాల్‌లో నూతన వధూవరులు వెంకటేష్ మౌనికలను ఆశీర్వదించారు. అలాగే వెంకటలక్ష్మీ జరిగిన శుభకార్యంలో నిరీక్షన్ సౌమ్య నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కామేపల్లి బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు ధనియాకుల హన్మంతరావు, ముచ్చర్ల సర్పంచ్ జాటోత్ జాయ్ లూసీ, కొత్త లింగాల ఆలయ కమిటీ చైర్మన్ మల్లెంపాటి శ్రీనివాసరావు, నాయకులు వడియాల కృష్ణారెడ్డి, మూడు కృష్ణప్రసాద్ నాయక్, ఉపసర్పంచ్ బత్తుల పుల్లయ్య, దేవెండ్ల కృష్ణయ్య, ఎల్లమద్ది నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## సుందర్ సూర్యకు ఘన సత్కారం



కామేపల్లి, ఫిబ్రవరి 16 (ప్రభాతవార్త): ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా ఎన్నికైన జాటోత్ సుందర్ సూర్యను కామేపల్లి మండలం ముచ్చర్లలో మండల పాస్టర్ల ఫెలోషిప్ ఆధ్వర్యంలో గురువారం పూలమాలలు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జాటోత్ జాయ్ లూసి, పాస్టర్లు పాల్గొన్నారు.

# శివరాత్రి వేళ హోరెత్తిస్తున్న మద్యం దుకాణాలు

-యంఆర్‌పిలతో పనిలేదు. - ఇప్పటికే అన్ని జాతర కేంద్రాలకు మద్యం సరఫరా - నిబంధనలకు విరుద్ధంగా లూజు అమ్మకాలు

దమ్మపేట రూరల్, ప్రభాతవార్త :

అడిగేవాడు లేకపోతే దోచుకునేవాడికి ఎదురేముంది అన్నట్లుగా , నియంత్రించాల్సిన అధికారులు, అధుపులో మద్యం దుకాణాల పనితీరును పరిశీలించాల్సిన అధికారులు ఆమ్యామ్యాలకు అలవాటుపడి నిబంధనలకు పాతరేస్తుంటే మద్యం ధరలు అమాంతం పెరగక ఏమవుతాయని మద్యంబాబులు మధనపడుతున్నారు. ఇప్పటికే మద్యం ఉపకేంద్రాలు (బెల్టుషాపులు) మండలంలో లెక్కలేనన్ని ఉన్నప్పటికీ వాటికి యదేశ్చగా మద్యం వాహానాలలో దర్జాగా సరఫారా అవుతుందని స్థానికులు వాపోతున్నారు. అధుపుచేయాల్సిన అఅధికారులు మాత్రం ఎక్కడా దాడులు చేసి కేసులు చేసిన సంఘటనలే కరువయ్యాయంటే ఏమేరకు ముడుపులు అందుతున్నాయో బాదితులు ఆలోచించుకోవాల్సిన అవసరం లేకపోలేదు. ఇప్పటికే శివరాత్రి పర్వదినం రానున్న సమయంలో మద్యం ప్రియులకు మందు రేట్లు అధికంగా చేసి అమ్ముతున్నారని మండలంలో పలుచోట్ల మద్యం దుకానాల వద్దనే నేరుగా లూజు మందును కూడా విక్రయిస్తున్నారని





మందుబాబులు వాపోతున్నారు. ఇక బెల్టుషాపుల విషయానికి వస్తే ఇక్కడ దొకని బ్రాండ్ మధ్యాలు ఉండనే ఉండవు.కానీ ధరలను పట్టుకోవడం అతి సామాన్యుడికి చాలా కష్టమైన పని. ఎందుకంటే వాస్తవంగా బ్రాండెడ్ మధ్యం బాటిళ్ళు కావాలంటే అవి లైసెన్సు ఉన్న మధ్యం కేంద్రాల వద్దనే విక్రయించాల్సి ఉంటుంది. కానీ అక్కడ వాటిని యంఆర్‌పి లకే విక్రయించాల్సి ఉంది. అంతా నిజాయితీగా వ్యాపారాలు చేసుకుంటూ పోతే లక్షల రూపాయలను దారాళంగా పాటల రూపంలో టెండర్ల ద్వారా షాపులు దక్కించుకున్నదానికి ప్రతిఫలం ఉండదుకదా. అందుకే వాటిని గుట్టుచప్పుడు కాకుండా బెల్టులకు అధిక ధరలకు విక్రయిస్తారు, వాటిని ఇంకా అధిక ధరలు వెచ్చించి సామాన్య మందుబాబులు తన స్వంతం చేసుకుంటుంటారు. ఇదంతా జగమెరిగిన సత్యం ఐనప్పటికీ ఏ ఒక్క అధికారి కూడా ఇటువైపు బెల్టుషాపుల వైపు కానీ లేదా లైసెన్సు షాపుల వైపు స్టాకు విషయాలపై గానీ కన్నెత్తి చూడరంటే చూడరు. ఎందుకంటే మీకు తెలిసిందే కదా. ఇంకో విషయం ఏమంటే 18 సంవత్సరాల లోపు వారికి మధ్యం దుకాణాలలో మధ్యం విక్రయించకూడదని ప్రగల్భాలు పలుకుతుంటారు. పెద్దమనుషులు చెట్లక్రింద, చీకటి హోటల్స్ లలో కూర్చొని కూలికోసం పనిచేసుకునే కొందరి మైనారిటీ పిల్లలను ఉపయోగించుకొని మధ్యం తెప్పించుకుంటున్నారంటేనే ఏమేరకు నిబంధనలు అమలులో ఉంటున్నాయో ఆలోచించాల్సి ఉంది. మద్యంబాబుల ఎదుర్కొంటున్న అధికధరల మాఫియాపై సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## పదవతరగతి విద్యార్థులకు మెటీరియల్స్ పంపిణీ

దమ్మపేట రూరల్ ,ఫిబ్రవరి 16 ప్రభాతవార్త :

ఆశ్రమ పాఠశాలల్లో పదవతరగతి చదువుచున్న గిరిజన విద్యార్థులకు 10/10 జిపిఏ సాధించాలనే 60రోజుల ప్రత్యేక ప్రణాళికలో భాగంగా చేతి వాచ్, ఆల్ఇన్‌వన్ మ్యాప్ బుక్స్,జామెట్రీ బాక్స్‌లు,నోట్‌బుక్స్,ప్యాడ్స్, స్కేల్స్ వంటి ప్రత్యేక కిట్‌ను అంకంపాలెం గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయులు తోలెం వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో గురువారం విద్యార్థినిలకు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐటిడిఏ పివో గౌతమ్‌పోట్రు ఆదేశానుసారం ఏప్రియల్ 3 వతేదీనుండి పదవ తరగతి విద్యార్థులకు జరగబోయే పబ్లిక్ పరిక్షలలో పదికి పదిశాతం జిపిఏ సాధించడమే లక్ష్యంగా ఉపాధ్యాయులు పనిచేయాలని ఆదేశించారని తెలిపారు.

దానిలో బాగంగానే ఆశ్రమాలలో విద్యార్థులకు అధనపు తరగతులు నిర్వహించడం, వారి ఆరోగ్యంపట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం జరుగుతందని అన్నారు. విద్యార్థుల తల్లి దండ్రులు ఇట్టి విషయాన్ని గమనించి తమ




పిల్లలను తమ స్వంత ఇండ్లకు తీసుకువెళ్ళకుండా, పాఠశాలల్లోనే ఉండేలా నచ్చజెప్పాలని, ఉపాధ్యాయులకు సహకరించాలని ఆయన సూచించారు. మొత్తం 98 మంది విద్యార్థులకు కిట్స్ అందించామని,విద్యార్థులు కూడా 10జిపిఏ సాధించాలని పట్టదలతో ఉన్నట్లు ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో వారెడ్న్ భవాని, ఉపాధ్యాయులు రమణ,నాగేంద్రమ్మ, సంధ్యారాణి, అనూష,కృష్ణప్రసాద్, రామకృష్ణ,వీరభద్రం, రత్నం, రవి,వాణీ, పుష్ప. పాంచాలి,భారతి తదితరులు ఉన్నారు.

# కేసీఆర్ క్రికెట్ ఛాంపియన్ షిప్ ప్రారంభం

ప్రభాతవార్త ప్రతినిధి-హన్మకొండ

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మాన్య శ్రీ కల్వకుంట్ల చంద్రశేకర్ రావు జన్మదినాన్ని పురష్కరించుకొని భారత రాష్ట్ర సమితి విదార్థి విభాగం అండ్ కాకతీయ క్రికెట్ అకాడమీ వారు సంయుక్తంగా నిర్వహిస్తున్న వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కేసీఆర్ క్రికెట్ చాంపియన్ షిప్-2023ను రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్ కుమార్, రాష్ట్ర ప్రభుత్వ చీప్ విప్ దాస్యం



వినయ్ భాస్కర్‌లు ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టాస్ వేసి మ్యాచ్‌లను అధికారికంగా ప్రారంభించారు.అనంతరం బ్యాటింగ్,బౌలింగ్ వేస్తూ ఉత్సాహ పరిచారు.కేసీఆర్ నిండు నూరేళ్ల ఆయుర్ ఆరోగ్యాలతో వర్ధిల్లుతూ గొప్పగా దేశానికి సేవ చేయాలని వారు భగవంతున్ని ప్రార్థిస్తూ కేక్ కట్ చేసి ముందస్తు



శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం వినోద్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని రంగాల్లో ప్రథమ స్థానంలో ఉందని పార్లమెంట్ సాక్షిగా కేంద్ర ప్రభుత్వమే ఒప్పుకోవడం గొప్ప విషయమని అన్నారు.ఉద్యమ నేత తెలంగాణ రథసారథి కల్వకుంట్ల చంద్రశేకర్ రావు జన్మదినం సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా అనేక సామాజిక,క్రీడా, సేవా కార్యక్రమాలను గులాబీ అభిమానులు నిర్వహిస్తున్నారని అందులో భాగంగా ప్రభుత్వ చీప్ విప్ వినయ్ భాస్కర్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్‌వి మరియు కాకతీయ క్రికెట్ అకాడమీ వారు గత మూడేండ్లుగా గొప్ప టోర్నమెంట్‌ను నిర్వహించడం అభినందనీయమని వినోద్ కుమార్ అన్నారు.

వాడవాడలా కేసీఆర్ క్రికెట్ ట్రోఫీని నిర్వహించి అందులో నుండి ఆటగాళ్లను దేశానికి అందించేందుకు వేదికలుగా నిలవాలని అన్నారు.టోర్నమెంట్‌లో పాల్గొనే టీంలకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం చీప్ విప్ వినయ్ భాస్కర్ మాట్లాడుతూ ఆనాటి ఉద్యమ నేత నేటి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదినాన్ని పురష్కరించుకుని గత మూడేండ్లుగా బీఆర్ఎస్‌వి మరియు కెసిఏ ఆధ్వర్యంలో నియోజకవర్గ పరిధిలోని యువతలోని క్రికెట్ చాంపియన్ షిప్‌ను వెలికి తీసి రాష్ట్ర,జాతీయ



స్థాయిలో అందించేందుకు కేసీఆర్ క్రికెట్ ఛాంపియన్ షిప్‌ను విజయవంతంగా నిర్వహిస్తున్నామన్నారు.

కాబట్టి యువత క్రిడా స్ఫూర్తితో తమ ప్రతిభకు పదును పుడుతూ టోర్నమెంట్ విజయవంతానికి కృషి చేయాలని కోరారు.ఇందులో పాల్గొంటున్న సుమారు 50 జట్లకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కూడా చైర్మన్ సుందర్ రాజ్ యాదవ్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ అజిజ్ ఖాన్, పలువురు కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# అశ్వారావుపేట వార్త



## కెసిఆర్ జన్మదిన వేడకలకు హాజరవ్వండి

దమ్మపేట రూరల్ ,ఫిబ్రవరి 16 ప్రభాతవార్త :

రాష్ట్ర ముఖ్యమంత్రి కె.చంద్రశేఖరరావు జన్మదిన వేడుకలు స్థానిక ప్రాధమిక ఆరోగ్యకేంద్రంలో ఘనంగా నిర్వహించబడతాయని బిఆర్‌యస్ మండల పార్టీ అధ్యక్ష,కార్యదర్శులు గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. నేటి ఉదయం 9గంటలకు మండలంలోని పార్టీ కార్యకర్తలు, అభిమానులు, వివిద ప్రజా ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని మండల అధ్యక్షుడు దొడ్డాకుల రాజేశ్వరరావు, కార్యదర్శి దొడ్డా రమేష్ కోరారు.

## శాసన మండలి డిప్యూటీ చైర్మన్‌గా డాక్టర్ బండా

ప్రభాతవార్త ప్రతినిధి-హన్మకొండ



తెలంగాణ శాసన మండలి డిప్యూటీ చైర్మన్ డాక్టర్ బండా ప్రకాష్ ముదిరాజ్ పదవీబాధ్యతలు చేపట్టిన తర్వాత మొదటి సారిగా వరంగల్‌కు విచ్చేసిన సందర్భంగా వర్ధన్నపేట మాజీ శాసనసభ్యులు, ఓబీసీ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యులు వన్నాల శ్రీరాములు, ఢీంబాయ్ టీవీ సీఈవో, తెలంగాణ ఆన్ లైన్ మీడియా వర్కింగ్ జర్నలిస్టు అసోసియేషన్ రాష్ట్ర కోశాధికారి, ఐజేయూ జాతీయ కౌన్సిల్ ఫార్మర్ మెంబర్ వేముల సదానందం నేత గురువారం శాలువ కప్పి, పుష్పగుచ్ఛం అందజేసి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.శాసన మండలి డిప్యూటీ చైర్మన్ పదవి డాక్టర్ బండా ప్రకాష్ ముదిరాజ్ వన్నె తెచ్చి మరిన్ని ఉన్నత పదవులు అదిరోహించాలని ఈ సందర్భంగా వారు ఆకాంక్షించారు.

## హన్మకొండ బస్టాండ్ అభివృద్ధికి చర్యలు

-చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్



ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:

హనుమకొండ ఆర్టీసి బస్టాండ్ విస్తరణ, ఆధునీకరణ కోసం చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్ భాస్కర్



అన్నారు. ఆర్‌టిసి మేనేజింగ్ డైరెక్టర్ విసి సజ్జనార్‌తో కలిసి బస్టాండ్ అభివృద్ధి, సుందరీకరణపై సమీక్ష సమావేశం నిర్వహించి అనంతరం బస్టాండ్ పరిసరాలలో కలియతిరుగుతూ ప్రయాణికులతో ఆర్టీసీ అందిస్తున్న సేవల గురించి తెలుసుకుంటూ అనంతరం చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై సజ్జనార్ దృష్టికి చీఫ్ విప్ తీసుకెళ్లారు. 13 ఎకరాల్లో ఉన్న హనుమకొండ బస్టాండ్ నుండి వివిధ డిపోలకు చెందిన 1600 బస్సులు ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేరవేస్తూ ప్రజా రవాణాలో అత్యంత ముఖ్యపాత్రను పోసిస్తున్నాయని చీఫ్‌విప్ అన్నారు. దాదాపు 45 ఏండ్ల క్రితం నిర్మించబడ్డ హనుమకొండ బస్టాండ్‌ను మారుతున్న కాలానికి అనుగుణంగా ఆధునీకరించాల్సిన అవసరం తప్పకుండా ఆర్టీసి అభివృద్ధిపై వ్యూహాత్మకంగా వ్యవహరిస్తున్న ముఖ్యమంత్రి కేసిఆర్, సంబంధిత మంత్రి అజయ్‌కుమార్ అలాగే రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ చైర్మన్ గోవర్ధన్‌రెడ్డి, సంస్థ ఎండి.సజ్జనార్‌ల చొరవతో హనుమకొండ ఆర్టీసి బస్టాండ్‌ను సుందరంగా తీర్చిదిద్దుతామ న్నారు.

# రేపటి నుండి కోటిలింగాల జాతర ప్రారంభం

-మూడు రోజుల పాటు నిర్వహణ- జిల్లాల్లో అతి పెద్ద జాతర -మౌలిక సదుపాయాలు కల్పించాం : ఆలయ చైర్మన్





**కారేపల్లి, ప్రభాతవార్త, ఫిబ్రవరి 16**

భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాల్లో అతి పెద్ద జాతరగా భావించే కోటిలింగాల జాతర మహా శివరాత్రి పర్వదినాన మంగళవారం ప్రారంభం అవుతుంది. ఆరు మండలాలతోపాటు ఇతర ప్రాంతాలలోని వేలాది మంది భక్తులు ప్రతి ఏడాది కోటిలింగాలలో వెలసిన శివలింగాన్ని సందర్శించుకుని పక్కనే బుగ్గవాగులో స్నానం ఆచరించి ప్రత్యేక పూజలు నిర్వహించుకోవడం ఆనవాయితీగా వస్తుంది. ఈ ప్రాంతంలో 3 రోజుల పాటు శివనామస్మరణతో పాటు పరిసరాలు మారుమోగుతాయి. కాకతీయుల నాటి కోటిలింగాల ఏటివద్ద శివుడు స్వయంభూగా వెలిసారు. ఈ ప్రాంతంలో 108 శివలింగాలు, నాగేంద్రుడు, సాలెపురుగు, గజంతో కూడిన శివలింగంకూడిన ఆకృతులు దాతల సహకారంతో ప్రతిష్ఠించి ఆలయ విశిష్ఠతను చాటారు. ఈ ప్రాంతంలో పోలంపల్లికి చెందిన ఆదివాసీ గిరిజనులు జాతరను నిర్వహించటం ఆనవాయితీగా వస్తుంది. ఆదివాసీలైన అలెం కుటుంబీకుల స్థలంలో ఈ ఆలయ నిర్మాణం పూరి ్తచేసుకోవడంతోపాటు ఆదివాసీలే కమిటి సభ్యులుగా ఏర్పడి పర్యవేక్షణా ఏర్పాట్లు చేస్తుంటారు. భక్తులకు మౌలిక సదుపాయలు అంతంత మాత్రంగానే ఉన్నా కమిటి నిర్వాహకులు సాధ్యమైనంత వరకు తమ వంతు కృషి చేస్తున్నారు జాతరకు వచ్చే వేలాది మంది భక్తులకు ప్రయాణీకులకు ఇబ్బంది కలుగుతున్నా ఇటీవలే ప్రభుత్వం ఇల్లందు ప్రదాన రహదారి మార్గం నుండి కోటిలింగాల ఆలయానికి వచ్చే వరకు బిటి నిర్మాణపనులు చేపట్టారు. ప్రముఖులు, ప్రజాప్రతినిధులు, ఈ జాతరకు వచ్చే క్రమంలో పోలీసు శాఖ కారేపల్లి రూరల్ సిఐ ఆరీఫ్ ఆలీఖాన్,ఎస్ఐ కుశకుమార్‌ల ఆద్వర్యంలో ప్రత్యేక బందోబస్తు ఏర్పాట్లు నిర్వహించారు. ఈ జాతర ఏర్పాట్లకు సంబంధించి చైర్మన్ అలెం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఆలయానికి వచ్చే భక్తులకు కనీస వసతులు కల్పించేందుకు తమ వంతు సహకారం అందిస్తున్నామన్నారు తాగునీటి అవసరాలు తీర్చటానికి మంచినీటి టాపులు, వాగులో భక్తులకు ఇబ్బందులు కలగకుండా ప్రత్యేకంగా స్నానాలు ఆచరించటానికి ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. ఆలయ సమీపంలోని బావుల వద్ద మోటార్లు పెట్టి భక్తులకు స్నానాలకు ఇబ్బంది లేకుండా చేస్తున్నామన్నారు. వివిధ శాఖల సమన్వయంతో శాశ్వత వసతులు కలి ్పంచే విదంగా చర్యలు తీసుకోవాలని కోరారు.

# బాధిత కుటుంబాలను పరామర్శించిన కాంగ్రెస్ నేతలు





**కారేపల్లి, ప్రభాతవార్త, ఫిబ్రవరి 16**

సింగరేణి మండలం విశ్వనాధపల్లి , మంగలితండా గ్రామాలలో గురువారం రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల, రాష్ట్ర పిసిసి సభ్యులు వైరా నియోజకవర్గ ఇంచార్జి దారావత్ రామ్మూర్తి నాయక్‌లు బాదిత కుటుంబాలను పరామర్శించారు. విశ్వనాధపల్లి పంచాయతీ లింగంబంజరలో పురం నారాయణ తల్లి భద్రమ్మ దశదిన కర్మలకు హాజరై చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అదేవిధంగా మంగలితండా పంచాయతీలో బానోతు కుమారి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో బానోతు మల్సూరు కుటుంబసభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేసారు. కుటుంబానికి అండగా ఉంటామని ఎలాంటి ఇబ్బందులు జరగకుండా తమ వంతు సహాయం అందిస్తామన్నారు. కాగా అదే గ్రామానికి చెందిన దివ్యాంగురాలు చంద్రావతి అనారోగ్యంతో బాధపడుతున్న క్రమంలో ఆమెను ఓదార్చి కుటుంబానికి ఆర్ధిక సహాయం అందజేసారు. వారి కుమార్తెలైన రోజా,రూపలకు సంబంధించి విద్య కొనసాగించే క్రమంలో తమ వంతు సహకారం అందిస్తామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో దారావత్ భద్రునాయక్, గడ్డం వెంకటేశ్వర్లు, పురం గోవర్దన్, అంజన్‌కుమార్‌యాదవ్, కొణిజర్ల సర్పంచ్ రామారావు, పిల్లలమర్రి లక్ష్మణ్, నరేష్, బాలాజి, కోటేష్, రామదాసు తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద విద్యార్థికి ట్రైనీ కలెక్టర్ రాధిక గుప్తా చేతుల మీదుగా ఆర్థిక సహాయం అందజేత



**వైరా, ఫిబ్రవరి16,ప్రభాతవార్త:**

ట్రైనీ కలెక్టర్ రాధిక గుప్తా గురువారం గొల్లపూడి ప్రాధమిక పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆ పాఠశాలలోని నిరుపేద విద్యార్థినికి వైద్య సహాయానికి అవసరమయ్యే ఖర్చు రూ.10వేలతో ఆ పాఠశాలలో పనిచేసే దయాకర్ రూ.5వేలు మిగిలిన ఉపాధ్యాయులందరూ కలిసి రూ.5వేలు మొత్తం రూ.10వేలు ట్రైనీ కలెక్టర్ చేతుల మీదుగా ఆ విద్యార్థి తల్లిదండ్రులకు అందజేశారు. పాఠశాలలోని ప్రతి గదిని కలియతిరుగుతూ విద్యార్థులతో మాట్లాడుతూ వారి యొక్క విద్యా సామర్థ్యాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ట్రైనీ కలెక్టర్ మాట్లాడుతూ గొల్లపూడి ప్రాథమిక పాఠశాల విద్యార్థులు బోధన అభ్యసన ప్రక్రియలో చాలా చురుకుగా ఉన్నారని, వారిని ఈ రకంగా తీర్చిదిద్దుతున్న ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుల యొక్క పనితీరును అభినందించారు. ప్రతి తరగతి గదిలో చాలా ఎక్కువ సంఖ్యలో బోధన అభ్యసన సామాగ్రిని తయారు చేసి విద్యార్థులకు అర్థమయ్యే విధంగా ఇక్కడ బోధన చేస్తున్నారని నాకు అర్థమైందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ రాధిక గుప్తా, ఎస్ఎంసి చైర్మన్ షేక్ సలీం, ప్రధానోపాధ్యాయులు డి.సత్యనారాయణ, డిఎస్ఎన్ ఉపాధ్యాయులు పద్మావతి, నాగరాణి, దయాకర్, వాసు తదితరులు పాల్గొన్నారు.

## 5వ వార్డులో 300 మందికి కంటి పరీక్షలు

**వైరా, ఫిబ్రవరి16,ప్రభాతవార్త:** వైరా మున్సిపాలిటీ పరిధిలోని 5వ వార్డులో సాయిబాబా మందిరంలో రెండో విడత కంటి వెలుగు శిబిరం గురువారం ప్రారంభమైంది. శిబిరాన్ని కౌన్సిలర్ మాదినేని సునీత ప్రారంభించారు. మొదటి రోజు కంటి వెలుగు శిబిరంలో 300 మందికి కంటి పరీక్షలు నిర్వహించామని, మంచి స్పందన లభించిందని వైరా ప్రభుత్వ వైద్యురాలు డాక్టర్ ఉదయలక్ష్మి తెలిపారు. ఈ కార్యక్రమం వార్డు నందు వారం రోజులపాటు నిర్వహిస్తామని, శిబిరంలో కంటి పరీక్షలు నిర్వహించి ఉచితంగా కంటి అద్దాలు అందిస్తామని, ప్రతిఒక్కరూ తప్పనిసరిగా పరీక్షలు చేయించుకోవాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో కంటి వైద్యనిపుణులు ఆప్తాల్మిక్ పెద్దప్రోలు మాధురి, హెల్త్ అసిస్టెంట్‌లు డేటా ఎంట్రీ డిఈవో వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం

**వైరా, ఫిబ్రవరి16,ప్రభాతవార్త:**




వైరా మండలం గరికపాడు గ్రామంలో వధూ వరులు సత్య నారాయణ, స్వాతిలను డిసిసిబి చైర్మన్ కూరా కుల నాగభూషణం ఆశీర్వదించారు. ఈ కార్య క్రమంలో గరికపాడు సొసైటీ చైర్మన్ అయిలూరి కృష్ణారెడినడ, తిరుమలరావు, శ్రీను, బాలు పాల్గొన్నారు.




## శివరాత్రికి ముస్తాబైన రామలింగేశ్వర స్వామి ఆలయం

**కారేపల్లి, ప్రభాతవార్త, ఫిబ్రవరి 16**





మహాశివరాత్రి పర్వదినాన వందలాది మంధి భక్తులకు దర్శనం ఇచ్చేందుకు సింగరేణి మండలం గేటుకారేపల్లి సమీపంలో బుగ్గవాగు వద్ద శ్రీఉమా సమేత రామలింగేశ్వరస్వామి దేవాలయం ముస్తాబైంది. ప్రతి ఏడాది శివరాత్రి పర్వదినం సందర్బంగా ఆలయాన్ని దర్శించుకుని భక్తులు శివలింగానికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహిస్తుంటారు 15 గ్రామాల ప్రజలు వందలాది మంది తరలివచ్చి బుగ్గవాగులో స్నానాలు ఆచరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. 3 రోజుల పాటు జరిగే ఈ ఉత్స వాలలో ముత్యాలమ్మ, బొడ్రాయి, ఆంజనేయసా ్వమి అభిషేకాలు, ఏకాదశ రుద్రాభిషేకాలు, రాత్రి 8 గంటలకు స్వామివారి కళ్యాణం, నిత్య అభిషేకాలు, నిర్వహిస్తున్నట్లు పర్సా అనంతరామయ్య ట్రస్ట్ వంశపారంపర్య ధర్మకర్త పర్సా పట్టాబిరామారావు, కార్యనిర్వహణాధికారి కె వేణుగోపాలాచార్యులు తెలిపారు.

## పలు శుభకార్యాల్లో పాల్గొన్న మదన్‌లాల్



**వైరా, ఫిబ్రవరి16,ప్రభాతవార్త:**

వైరా మున్సిపాలిటీ పరిధిలోని 4వ వార్డు ద్వారకానగర్‌లో వివాహ వేడుకల్లో పాల్గొన్న బానోతు మదన్‌లాల్ వాడపల్లి ఉదయ్, పావని నూతన దంపతులను ఆశీర్వదించారు. అనంతరం 8వ వార్డు బోడేపూడి కాలనీ కన్నెగంటి శామ్యూల్ శంకర్ గ్రేస్ దంపతుల కుమారుడు ఇవాన శ్యామ్ తొలి జన్మదిన వేడుకల్లో పాల్గొన్న మదన్‌లాల్ చిన్నారి ఇవాన్ శ్యామ్‌ను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మాదినేని దుర్గాప్రసాద్, రాచబంటి నాగేశ్వరరావు, వాడపల్లి రామారావు, గంగారావు, యండ్రాతి గోపాలరావు, వీరబాబు యాదవ్, ద్వారకానగర్ యూత్ తదితరులు పాల్గొన్నారు.

## మదన్‌లాల్ ఆధ్వర్యంలో ఘనంగా ముఖ్యమంత్రి కెసిఆర్ జన్మదిన వేడుకలు

### *6000 బైక్‌లతో ర్యాలీ*

**వైరా, ఫిబ్రవరి16,ప్రభాతవార్త:**

వైరా మాజీ శాసనసభ్యులు బానోతు మదన్‌లాల్ ఆధ్వర్యంలో నేడు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి, సంక్షేమ పధకాల సారధి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించనున్నారు. కొణిజర్ల మండలం తనికెళ్ల నుండి ఉదయం 9.30 గంటలకు ర్యాలీ ప్రారంభం అవుతుంది. మధ్యాహనం 12.30 గంటలకు వైరా మండలం గండగలపాడు వద్దకు ర్యాలీ వస్తుంది. 6000 బైక్‌లతో భారీ ర్యాలీని నిర్వహిసూనత ప్రత్యేక పూజలు మదన్‌లాల్ నిర్వహించనున్నారు. భారస శ్రేణుల మధ్య కెసిఆర్ పుట్టినరోజు వేడుకలను ఘనంగా మదన్‌లాల్ జరుపుకోనున్నారు. ఇప్పటికే కెసిఆర్ పుట్టినరోజు సందర్భంగా ఫ్లెక్సీలు కూడా ఏర్పాటు చేశారు.

# నేడు ' డబుల్ బెడ్ రూమ్ ' ఇళ్లు గృహ ప్రవేశాలు

సత్తుపల్లి, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త:

పేదవాడి ఇంటి కళ సాకారం కావాలని ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రయోగాత్మకంగా ప్రవేశపెట్టిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు సత్తుపల్లిలో పూర్తి చేసుకొని నేడు (శుక్రవారం) లబ్దిదారులు గృహ ప్రవేశాలు చేయడానికి సిద్దమైయ్యాయి. బీఆర్ఎస్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదినం సందర్భంగా పట్టణంలోని జేవీఆర్ పార్కుకు ఎదురుగా రూ. 5 కోట్ల 30 లక్షల వ్యయంతో నిర్మించిన 96 నూనత డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను ఈ సందర్భంగా ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ఆధ్వర్యంలో లబ్దిదారులతో శుక్రవారం లాంఛనంగా గృహ ప్రవేశాలు చేయనున్నారు. ఈ డబుల్ బెడ్ రూమ్ లబ్దిదారుల ఎంపిక పారదర్శకంగా ఆర్డీఓ సీహెచ్. సూర్యనారాయణ ఆధ్వర్యంలో తహసీల్దార్ టి. శ్రీనివాసరావు, తదితర అధికారుల ఆధ్వర్యంలో లాటరీ



పద్దతిలో లబ్దిదారులను ఎంపిక చేయడం జరిగింది. ఎంపికైన 96 మంది లబ్దిదారులు నేడు ఉదయం 10. గం॥ లకు ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి లబ్దిదారులచే గృహ ప్రవేశాలు చేయించనున్నట్లు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం పేర్కొంది. నేడు జరిగే ఈ గృహ ప్రవేశాలకు డబుల్ బెడ్ రూమ్ వద్ద సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకను పెద్ద ఎత్తున నిర్వహించ తలపెట్టారని ప్రజా ప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తరలి వచ్చి కార్యక్రమాన్ని విజయవం చేయాలని క్యాంపు కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది.

ముఖ్యమంత్రి కేసీఆన్ జన్మదినం సందదర్భంగా శుక్రవారం నియోజకవర్గంలోని అన్ని మండల కేంద్రాలైన సత్తుపల్లి, పెనుబల్లి, వేంసూరు, తల్లాడ, కల్లూరు కేంద్రాలలో జన్మదిన వేడుకలు బీఆర్ఎస్ పార్టీ అభిమానులు, ప్రజా ప్రతినిధులు పెద్ద ఎత్తున హాజరై అంగ రంగ వైభవంగా సీఎం జన్మదిన వేడుకలు జరుపుకోవాలని ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా అన్ని ప్రాంతాలలో హరితహారం కింద మొక్కలు నాటడం మరియు ఇతర ముఖ్యమైన కార్యక్రమాలు కూడా చేపట్టాలని పార్టీ అభిమానులకు, నాయకులకు ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య కోరారు.




## నమ్మకంగా ఉండి దిన దినాభివృద్ధి సాధించాలి



తల్లాడ, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త

నమ్మకంగా ఉండి దినదిన అభివృద్ధి సాధించాలని ఖమ్మం మాజీ ఎంపి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆకాంక్షించారు. తల్లాడ రింగ్ రోడ్ సెంటర్లో ఏర్పాటు చేసిన లోహిత జ్యూయలరీ మార్ట్‌ను ఖమ్మం మాజీ ఎంపి పొంగులేటి శ్రీనివాసరెడ్డి గురువారం ప్రారంభించారు. మల్లవరం ఉప సర్పంచ్ ఎర్రి నరసింహారావు ఆధ్వర్యంలో ఈ షాప్‌ను ఏర్పాటు చేయగా నరసింహారావు దంపతులు పొంగులేటికి తొలి బంగారాన్ని అమ్మి లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి మాజీ చైర్మన్ మువ్వా విజయబాబు, డైరెక్టర్ తుళ్ళూరు బ్రహ్మయ్య, గోపిశెట్టి వెంకటేశ్వరరావు, మాజీ ఎంపిపి సరికొండ లక్ష్మీపద్మావతి, గణేశుల రవి, ఆపద వెంకట రామారావు, తుమ్మలపల్లి రమేష్, సరికొండ అప్పలరాజు, అనుమోలు సర్వే, జవ్వాజి నగేష్, నరసింహారెడ్డి, మీర్జా మైబు, సరికొండ హరీష్‌రాజు, చల్లా ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ సేవా రత్న అవార్డులు అందుకున్న తల్లాడ మండల వాసులు



తల్లాడ, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త

తల్లాడ మండలానికి చెందిన ఇరువురికి కరీంనగర్‌లో జరిగిన సేవా రత్న - 2023 అవార్డును కరీంనగర్ జిల్లా, మందని ఎమ్మెల్యే డి. శ్రీధర్‌బాబు చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. తల్లాడకు చెందిన గొల్లమందల పద్మ గత మూడు సంవత్సరాల నుండి చేస్తున్న సేవా కార్యక్రమాలకు అవార్డు అందుకోగా, గోపాలపేటకు చెందిన సామాజిక కార్యకర్తతో పాటు అధ్యాపకులుగా విధులు నిర్వహిస్తున్న కణితి రమేష్‌బాబుకు అవార్డు దక్కింది. ఈ కార్యక్రమంలో శ్రీధర్‌బాబుతో పాటు రాజు, పటేల్ పాల్గొన్నారు.



## ఏసిపిని కలిసిన ఎక్సైజ్ సిఐ

సత్తుపల్లి, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త:



కల్లూరు ఎసిపిగా బాధ్యతలు స్వీకరించిన బొజ్జా రామనుజంను సత్తుపల్లి ఎక్సైజ్ సీఐ బి. రాంప్రసాద్ మర్యాధ పూర్వకంగా కలిశారు. సత్తుపల్లిలోని ఏసిపి కార్యాలయంలో గురువారం బొజ్జ రామానుజంను ఎక్సైజ్ సిఐ రాంప్రసాద్ మర్యాధపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

## నూతన వధువును ఆశీర్వదించిన ఎమ్మెల్యే సండ్ర



తల్లాడ, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త

తల్లాడకు చెందిన దింటకుర్తి రామకోటం రాజు - రాధ దంపతుల ద్వితీయ కుమార్తె సుస్మిత వివాహ వేడుక ఖమ్మంలోని వీడియోస్ కాలనీలోని వారి ఇంటి వద్ద జరిగిన కార్యక్రమంలో సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య హాజరై నూతన వధువును ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైరా వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ దూపాటి భద్రరాజు, నాయకులు గోపిశెట్టి వెంకటేశ్వర్లు, బద్దం కోటిరెడ్డి, పీఆర్‌టీయు జిల్లా నాయకులు పూనాటి వెంకటేశ్వరరావు, టిపిటిఎఫ్ రాష్ట్ర మాజీ కార్యదర్శి దారంశెట్టి శ్రీనివాసరావు, పకీరమ్మ, నీలాద్రి ఆలయ కమిటి డైరెక్టర్ పెరిక నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## ˜క్రీడాకారులు గెలుపోటములను హుందాగా స్వీకరించాలి



తల్లాడ, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త

˜క్రీడాకారులు గెలుపోటములను హుందాగా స్వీకరించాలని తల్లాడ ఎస్సై సురేష్ అన్నారు. స్థానిక లూర్దుమాత చర్చిలో వాలీబాల్ పోటీలలో గెలుపొందిన ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను ఎస్సై సురేష్ చేతుల మీదుగా గురువారం పంపిణీ చేశారు. లూర్దుమాత పాస్టర్ సురేష్ ఆధ్వర్యంలో ఈ పోటీలు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో తల్లాడ మాజీ జట్పీటిసి మూకర ప్రసాద్, నాయకులు పొట్టేటి బ్రహ్మారెడ్డి, గరిడేపల్లి వెంకటేశ్వరరావు (జీవిఆర్), ఛార్లెస్, మధు, మోజేష్, రవి, చల్లా నాగులు తదితరులు పాల్గొన్నారు.

## సౌత్ జోన్ త్రోబాల్ పోటీలకు కల్లూరు క్రీడాకారులు ఎంపిక

కల్లూరు, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త



ఈ నెల 16వ తేదీ నుంచి 20వ తేదీ వరకు సీనియర్ సౌత్ జోన్ త్రోబాల్ పోటీలకు ఖమ్మం జిల్లా త్రోబాల్ అసోసియేషన్లకు చెందిన సీనియర్ క్రీడాకారులు నురుగు గోపి, కొసనం కార్తీక్‌లు ఎంపికైనట్లు తెలంగాణ రాష్ట్ర త్రోబాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి జగన్మోహన్ గౌడ్ తెలిపారు. ఈ పోటీలు కేరళ రాష్ట్రం ఎర్నాకులం నందు జరుగు సీనియర్ జాతీయ స్థాయి త్రోబాల్ పోటీల్లో పాల్గొన్నట్లు ఖమ్మం జిల్లా త్రో బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు తల్లపురెడ్డి గౌతమ్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి కంద్రతి రాధాకృష్ణ, కోశాధికారి పోటు కవిత తెలిపారు. ఈ క్రీడాకారులు ఎంపిక పట్ల తోపుడు బండి ఫౌండేషన్ అండ్ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ షేక్ సాధిఖ్ క్రీడాకారులకు మౌలిక వసతులు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా కల్లూరు మండల వ్యాయామ ఉపాధ్యాయులు, వ్యాయామ దర్శకులు తప్పెట్ల లక్ష్మీనరసయ్య, పి. వీరరాఘవయ్య, జయరావు, విజయకుమారి, పివి. సత్యనారాయణరెడ్డి అభినందనలు, ఆశీస్సులు అందజేశారు. క్రీడాకారులు యొక్క పర్యవేక్షణ ప్రభుత్వ ఉన్నత పాఠశాల హెచ్ఎం గడిపర్తి మాధవరావు వ్యవహరిస్తున్నారు.

## ఉచిత హోమియో ఆరోగ్య వైద్య శిబిరం



కల్లూరు, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త

కల్లూరులోని శ్రీ షిరిడి సాయి రామ ధ్యానమందిరం నందు గురువారం శ్రీ షిరిడి సాయిరాం ధ్యాన మందిరం నిర్వహణ కమిటి వారి ఆధ్వర్యంలో వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో దీర్ఘకాలిక వ్యాధులు, సీజనల్ వ్యాధులు ఉన్న వారికి ఉచిత వైద్యం నిర్వహించి సలహాలు, సూచనలు తెలిపి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పెనుబల్లి, కల్లూరు, తల్లాడ మండలాలకు చెందిన 200 మందికిపైగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు దీపికారెడ్డి, నీలిమ, శ్రీనివాస్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## పంజాబ్ సీఎం భగత్‌సింగ్ మాన్‌ను కలిసిన సండ్ర

సత్తుపల్లి, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త:



హైదరాబాద్ జేఆర్‌సి కన్వెన్షన్ నందు పంజాబ్ రాష్ట్ర ప్రభుత్వ అడిషనల్ చీఫ్ సెక్రటరీ ఎ. వేణు ప్రసాద్ ఐఏఎస్, వినిత దంపతుల కుమార్తె వివిధ, శ్రీకర్‌ల వివాహ వేడుకకు హాజరైన పంజాబ్ ముఖ్యమంత్రి భగత్ సింగ్ మాన్‌ను గురువారం సత్తుపల్లి నియోజకవర్గ శాసన సభ్యులు సండ్ర వెంకటవీరయ్య మర్యాధపూర్వకంగా కలిశారు. ఖమ్మం బీఆర్ఎస్ పార్టీ బహిరంగ సభకు విచ్చేసిన సందర్భంలో పంజాబ్ సీఎం భగత్ సింగ్ మాన్ పరిచయం ఉంది. మరలా ఈ వివాహ వేడుకలలో మరో సారి ఆయనను కలుసుకొని పలకరించారు. అనంతరం ఎమ్మెల్యే సండ్ర నూతన వధూవరులు వివిధ, శ్రీకర్‌లను ఆశీర్వదించారు.

# రాష్ట్రాన్ని అప్పులు పాలు చేసిన కేసీఆర్‌కు బుద్ధి చెప్పాలి

*నేలకొండపల్లి, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త:*

రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి ప్రజలను మోసం చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్‌కు ప్రజలు బుద్ధి చెప్పాలని బిజేపి జిల్లా ప్రధాన కార్యదర్శి నున్నా రవికుమార్ పిలుపు నిచ్చారు. ప్రజా గోస బిజేపి భరోసా శక్తి కేంద్రాల సమావేశాలలో భాగంగా గురువారం రాయగూడెం గ్రామంలో బిజేపి పార్టీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో నున్నా రవికుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజా ప్రయోజనాల దృష్ట్యా డబుల్ ఇంజన్ బిజేపి సర్కార్‌ను ప్రజలు ఆదరించాలని ఆయన చెప్పారు. యువతకు ఉపాధి అవకాశాలు కల్పించకుండా



రాష్ట్ర ప్రభుత్వం యువతను మోసం చేస్తోందని ఆయన ఆరోపించారు. రైతులకు రుణమాఫీ చేయకుండా మోసం చేస్తున్నారని ఆయన విమర్శించారు. దళితులను, బడుగు, బలహీన వర్గాలను కేసిఆర్ ప్రభుత్వం మోసం చేస్తోందని ఆయన దుయ్యబట్టారు. ముఖ్యమంత్రి కేసిఆర్ కుటుంబం అధికారాన్ని అడ్డుపెట్టుకుని రాష్ట్రంలోని సంపదను దోచుకున్నదే కాక, ఇప్పుడు బిఆర్ఎస్ పార్టీ పేరుతో దేశాన్ని దోచుకోవాలని చూస్తున్నారని ఆయన ఆరోపించారు. రాష్ట్రంలో బిజేపి పార్టీ అధికారం లోకి రావాలంటే ప్రజలు అందరూ సంపూర్ణ మద్దతు ఇవ్వాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రాయగూడెం గ్రామ బిజేపి శక్తి కేంద్రం ఇంచార్జ్ కళింగ వెంకటేశ్వర్లు, బిజేపి జిల్లా కార్యవర్గ సభ్యులు కోటి హనుమంతరావు, బూత్ అధ్యక్షుడు సూరేపల్లి వెంకటేశ్వర్లు, మండల బిజేపి ప్రధాన కార్యదర్శి సూరేపల్లి జా నరత్నం, మండల నాయకులు గుడవర్తి




## తెలంగాణలో రాజన్న రాజ్యం తెచ్చేందుకే ప్రజా ప్రస్థానం పాదయాత్ర: రవీందర్‌రెడ్డి

### పాలేరులో షర్మిల పాదయాత్రను జయప్రదం చేయండి

*తిరుమలాయపాలెం, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త :*



వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ వ్యవస్థాపకురాలు ఆంధ్రప్రదేశ్ మాజీ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి తనయ వైఎస్ షర్మిల ఈ నెల 20, 21న వరంగల్ జిల్లా ప్రజా ప్రస్థానం పాదయాత్ర ముగించుకొని ఖమ్మం జిల్లాలోని పాలేరు నియోజెకవర్గ పరిధిలోని తిరుమలాయపాలెం మండలం మాదురిపురం వద్ద ప్రారంభం కానున్న ప్రజాప్రస్థానం పాదయాత్రకు భారీగా వైఎస్ఆర్ అభిమానులు వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై ఘన స్వాగతం పలకాలని షర్మిల వ్యక్తిగత సహాయకులు నంద్యాల రవీందర్‌రెడ్డి గురువారం పేర్కొన్నారు. ఈ సందర్బంగా ఆయన వార్త రిపోర్టర్‌తో మాట్లాడుతూ.... ఎందరో విద్యార్థులు బలిదానాలతోసాధించుకున్న తెలంగాణలో కొలువుదీరిన కేసీఆర్ ప్రభుత్వం కుటుంబ పాలనతో పాటు రాష్ట్రంలో నియంత పాలన కొనసాగుతుందని అన్నారు. రూ. లక్షల కోట్లు ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తూ రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశారని విమర్శించారు. తెలంగాన రాష్ట్రంలో రాజన్న రాజ్యం తీసుకుంచేందుకు షర్మిల ప్రతి కుటుంబ సమస్యలు తెలుసుకుంటూ మండెటెండను సైతం లెక్కచేయకుండా పాదయాత్ర చేస్తుందన్నారు. తెలంగాణలో రానున్న అసెంబ్లీ ఎలక్షన్‌లో వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ అధికారంలోకి రావటం ఖాయమన్నారు. ప్రజాప్రస్తానం పాదయాత్రలో అడుగడుగున షర్మిలకు ప్రజలు నీరాజనం పలుకులున్నారన్నారు. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలే దేశంలో ఎన్నో రాష్ట్రాలు అమలు చేస్తున్నాయని వివరించారు. ప్రజా ప్రస్థానం పాదయాత్ర 4వేల కిలో మీటర్లు పూర్తి చేసుకొని ఈ నెల 20,21వ తేదీలలో పాలేరు నియోకవర్గంలోని తిరుమలాయపాలెం మండలం మాధురిపురం స్టేజీ నియోజకవర్గంలో 13రోజుల పాటు పాదయాత్ర ఉంటుందని ఆయన వివరించారు.

## బకాయిదారుల ఇళ్లను జప్తు చేయడం అన్యాయం

*నేలకొండపల్లి, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త:*

జేఎల్‌జే రుణాల బకాయిదారుల ఇళ్లను డిసిసిబి బ్యాంక్ వారు జప్తు చేయడం అన్యాయమని కాంగ్రెస్ సేవాదళ్ పాలేరు నియోజకవర్గం కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు వెల్లడించారు. డిసిసిబి బ్యాంక్ వారు చేస్తున్న జప్తులను వెంటనే నిలుపుదల చేయాలని ఆయన డిమాండ్ చేసారు. గురువారం పార్టీ కార్యాలయం నందు జరిగిన విలేకరుల సమావేశంలో బచ్చలకూరి నాగరాజు మాట్లాడుతూ జేఎల్‌జే గ్రూప్ క్రింద రుణాలు పొందిన ఖాతాదారులను రుణాల బకాయిలను కట్టలేదని ఇళ్లను జప్తు చేయడం సరికాదని ఆయన అన్నారు. రుణాల బకాయిదారులకు కొంత సమయం ఇవ్వాలని ఆయన చెప్పారు. బకాయిలు కట్టలేదని ఖాతాదారులను ఇబ్బంది పెడితే డిసిసి బ్యాంక్ బ్రాంచ్‌ను ముట్టడిస్తామని ఆయన



హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల అంజనీ, పాలేరు నియోజకవర్గం కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ పగిడికత్తుల సుదర్శన్, మండల యువజన కాంగ్రెస్ నాయకులు యడవల్లి నాగరాజు, శ్రీనాథ్, వీరబాబు పాల్గొన్నారు.

## వివాహ వేడుకలకు హాజరైన ఎమ్మెల్యే కందాళ



*నేలకొండపల్లి, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త:*

చెరువుమాధారం గ్రామం నందు గురువారం జరిగిన పలు వివాహ వేడుకల కార్యక్రమాలకు పాలేరు శాసనసభ్యుడు కందాళ ఉపేందరరెడ్డి హాజరై వధూవరులను ఆశీర్వదించారు. గ్రామం నందు నూతన వధూవరులు బొలికొండ సరిత మేరి, జోషి సందీప్ దంపతులు, బోయిన వేణుమాధవ, త్రివేణి దంపతులను శాసనసభ్యుడు కందాళ ఉపేందరరెడ్డి ఆశీర్వదించారు. అలాగే, అమరగాని ప్రసాదు, త్రివేణి దంపతుల కుమార్తె అన్నప్రాసన వేడుకకు ఆయన హాజరై చిన్నారి దాత్రిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం, నేలకొండపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య, పైనంపల్లి పిఏసిఎస్ చైర్మన్, డిసిఎంఎస్ డైరక్టర్ డాక్టర్ నాగుబండి శ్రీనివాసరావు, నేలకొండపల్లి ఎంపిడివో కే.జమలారెడ్డి, మండల బిఆర్ఎస్ నాయకులు మారగాని పద్మారావు, కుండా శ్రీనివాసరావు, కుక్కల సామేలు, టి.సత్యనారాయణ, వాకదాని నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## 25కేవి విద్యుత్ ట్రాన్స్‌ఫారంను ప్రారంభించిన ఉన్నం

*నేలకొండపల్లి, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త:*



ముజ్జుగూడెం, అనాసాగరం, గువ్వల గూడెం గ్రామాలలో లోఓల్టేజి సమస్యను నియంత్రించేందుకు గాను ముజ్జుగూడెం గ్రామం నుందు గురువారం ఏర్పాటు చేసిన 25కేవి విద్యుత్ ట్రాన్స్‌ఫారంను ముజ్జుగూడెం గ్రామ సర్పంచ్, నేలకొండపల్లి మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నాచేపల్లి పిఏసిఎస్ చైర్మన్ తన్నీరు సత్యనారాయణ, విద్యుత్ లైన్‌మెన్ శ్రీనివాసరెడ్డి, పలువురు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## అవినీతి ప్రభుత్వ పాలనను అంతమొందించాలి



*రాయపర్తి, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త*

అవినీతి టిఆర్ఎస్ ప్రభుత్వ పాలనను అంతమొందించాలంటే భారతీయ జనతా పార్టీ అధికారంలోకి రావాలని బిజెపి పార్టీ జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి కర్ర శ్రీనివాస్‌రెడ్డి(కేఎస్ఆర్) అన్నారు. గురువారం మండలంలోని సన్నూరు గ్రామంలో బిజెపి కార్నర్ మీటింగ్ నిర్వహించారు. రాభోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ ప్రభుత్వానికి ఓటమి తప్పదని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు వడ్లకొండ రవి, జిల్లా అధికార ప్రతినిధి గడ్డం నరేందర్, బిజెవైఎం జిల్లా కార్యదర్శి రాపాక ప్రశాంత్, రావుల అనిల్, గణేషన, ప్రవీణ్,ముకేష్ పాల్గొన్నారు.

## మంత్రి ఎర్రబెల్లిపై నిందలు వేస్తే సహించేది లేదు

*రాయపర్తి, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త*

పాలకుర్తి నియోజకవర్గ అభివృద్ధి ప్రధాన తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావుపై నిందలు వేస్తే సహించేది లేదని మహబూబ్‌నగర్ గ్రామ ప్రజలు అన్నారు. గురువారం మండలంలోని మహబూబ్‌నగర్ గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గ్రామస్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బుధవారం హాత్ సే హాత్ జోడో యాత్రలో భాగంగా పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలో టిపిసిసి అధ్యక్షుడు అనుముల రేవంత్‌రెడ్డి మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావుపై అసత్య ఆరోపణలు చేస్తూ మహబూబ్‌నగర్ గ్రామంలో 80 ఎకరాల భూమిని కబ్జా చేశాడని మాట్లాడారని, వారీ మాటల్లో ఎలాంటి నిజం లేదని వారన్నారు. తమ గ్రామంలో ఎలాంటి భూమి కబ్జాకు గురి కాలేదని, కబ్జా చేసినట్లు నిరుపిస్తే బహిరంగ చర్చకు వస్తారా అని ప్రశ్నించారు. 30ఏళ్ల రాజకీయ జీవితంలో ఓటమి ఎరుగని మంత్రి ఎర్రబెల్లిపై నిందలు వేయడం సరికాదని అన్నారు. మంత్రి ఎర్రబెల్లి భూ కబ్జాకు పాల్పడినట్లు నిరూపిస్తే ముక్కు నేలకురాస్తానని, దీనికి వారు సిద్ధమా అని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు గాదె రవీందర్‌రెడ్డి, లక్కం సురేష్, చిక్కొంద వీరస్వామి, పెండ్లి కొమురెల్లి, పెండ్లి మల్లారెడ్డి, చెన్నబోయిన వెంకన్న, ఎర్రయా, చెన్నబోయిన రవి, ఈసీరెడ్డి రాజు, యార మల్లయ్య, గూడ రాజు, ఎలుకపెల్లి బీరయ్య తదితరులు పాల్గొన్నారు.



## అంగన్వాడీ కేంద్రంలో అక్షరాభ్యాసం



*తిరుమలాయపాలెం, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త :*

మండలంలోని సుబ్లేడు సెక్టార్ పరిధిలో గల మహమ్మదాపురం అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు గురువారం గనంగా అక్షరభ్యాసం నిర్వహించారు. దీనిలో భాగంగా అంగన్వాడీ టీచర్ చిన్నారుల చిట్టి చేతులతో పలకపై అక్షరాలు దిద్దించారు. గ్రామానికి చెందిన కటకం హన్మంతరావు దంపదులు అంగన్వాడీ కేంద్రానికి ప్యూరిఫైడ్ వాటర్ ఫిల్టర్‌ను, చిన్నారులకు పలకలను వితరణగా అందజేశారు. ఈ సందర్బంగా గ్రామాస్థులు వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ శ్వేత, ఆయా జయమ్మ, తల్లిదండ్రులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ నిర్దేశిత లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలి

## రాష్ట్ర ప్రభుత్వం ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి వీడియో కాన్ఫరెన్స్ సమీక్షలో ఉన్నత స్థాయి అధికారులకు ఆదేశాలు




**ఖమ్మం, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త ః**
ప్రభుత్వ నిర్దేశిత లక్ష్యాలను అధికారులు సకాలంలో పూర్తి చేసే దిశగా చర్యలు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి గురువారం పేర్కొన్నారు. హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రాష్ట్ర స్ధాయి ఉన్నత అదికారులతో కలిసి కంటి వెలుగు,రెండు పడక గదుల నిర్మాణాలు, పోడు రభూములు, 58,59,76,118 ప్రభుత్వ జీవోల ప్రకారం చేయవల్సిన క్రమబద్ధీకరణపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా సీఎస్ మాట్లాడుతూ.... జిల్లాలోకంటి వెలుగు శిబిరాల నిర్వహణ పట్ల శ్రద్ధ వహించాలని, రానున్న వేసవి దృష్టిలో ఉంచుకొని శిబిరాల వద్ద అవసరమైన చల్లని నీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచడం వంటి ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లాలకు కంటి వెలుగు ప్రిస్కిప్షన్ కళ్ళద్దాల పంపిణీ జరుగుతుందని, వాటిని సదరు లబ్దిదారులకు అందించిన తర్వాత లబ్దిదారుని ఫోటో వెబ్ సదరు లబ్దిదారులకు అందించిన తర్వాత లబ్దిదారుని ఫోటో వెబ్ సైట్‌లో అప్‌లోడ్ చేయాలని సూచించారు. రాష్ట్రంలో జీహెచ్ఎంసీ మినహాయించి పట్టణ ప్రాంతాలలో నిర్మించిన 42వేల 432 పడక గదుల ఇండ్ల లబ్దిదారులకేటాయింపు చేయాల్సి ఉండగా ఇప్పటి వరకు 6620 మాత్రమే జరిగిందని, ఫిబ్రవరి 26నాటికి పెండింగ్‌లో ఉన్న ఇండ్ల లబ్దిదారుల ఎంపిక పూర్తి చేసి వివరాలు ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలని సీఎస్ అన్నారు. ప్రభుత్వం అందించిన ప్రోఫార్మా 1 ప్రకారం అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా సమాచారం త్వరితగతిన అందించాలని, అధికారులు వారి దగ్గర ఉన్న సమాచారం మేరకు నివేదిక తయారు చేయాలని సీఎస్ తెలిపారు. పోడు భూముల పట్టాల పంపిణీ ఫిబ్రవరి నెలాఖరు నుంచి చేపట్టాలని సీఎం కేసీఆర్ నిర్ణయించాలని , ఆ మేరకు జిల్లా స్ధాయికమిటీ వద్ద పెండింగ్‌లో ఉన్న ధరఖాస్తులు త్వరగా ఆమోదించాలని సీఎస్ సూచించారు. జిల్లాలో ఆమోదించిన ధరఖాస్తుల్లో పట్టాదారు ఫోటో, ఇతర వివరాలు పోలీగాన్ చెక్‌చేసి సరిగ్గా ఉన్న ధరఖాస్తులు వెంటనే పట్టా పాస్ పుస్తకాల ముద్రణ పంపాలని సీఎస్ అన్నారు. తెలంగాణకు హరితహారం క్రింద వచ్చే సంవత్సరంలో అవసరమైన మొక్కల పెంపకం నర్సరీలో పూర్తి చేయాలని సీఎస్ అన్నారు. జిల్లాలో మొక్కలు నాటే స్దలాల గుర్తింపు, రిజిస్ట్రేషన్ వంటి అంశాలు పక్కాగా జరిగేలా ప్రణాళిక సిద్దం చేయాలని, వేసవి దృష్టిలో మొక్కల సంరక్షణ అవసరమైన చర్యలు తీసుకోవాలని సీఎస్ సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా జీవో 58ప్రకారం ఆమోదించిన ధరఖాస్తుదారులు పట్టాలను స్దానిక మంత్రి, ప్రజాప్రతినిధులు ఆధ్వర్యంలో పంపిణీ పూర్తి చేయాలని సీఎస్ ఆదేశించారు. పెండింగ్ ధరఖాస్తుల దృవీకరణ పూర్తి చేయాలని, ఫీల్డ్ వెరిఫికెషన్ 100శాతం పూర్తి కావాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ మాట్లాడుతూ.... కంటి వెలుగు ప్రిస్కిప్షన్ కళ్ళద్దాల పంపిణీ చేపట్టినట్లు తెలిపారు. జీవో 59క్రింద 301మంది ధరఖాస్తులదారులకు డిమాండ్ నోటీస్ ఇచ్చినట్లు మిగిలిన వారికి వెంటనే ఇచ్చేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఆదేశ్యాల మేరము చర్యలు చేపడుతున్నట్లు ఆయన అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ స్నేహలత మొగిలి, ఎన్ మధు సూదన్, ఖమ్మం మున్సిపల్ కమీషనర్ ఆదర్శ్ సురబి, డీఆర్వో శిరీష, ఆర్డీవోలు రవీంద్రనాద్, సూర్యనారాయణ, డీఆర్డీవో విద్యాచందన, డీఎం అండ్ హెచ్‌వో డా॥ బి మాలతి, డీటీడబ్ల్యువో కృష్ణనాయక్, ఎస్డీవోలు ప్రకాష్‌రావు, మంజుల, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ఆరోగ్య ఉప కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్

**ఖమ్మం, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త ః**
2వ విడత కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా గురువారం జిల్లా కలెక్టర్ విపి గౌతమ్, వివి పాలెం ఆరోగ్య ఉప కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ గురువారం చేశారు. ఈ సందర్భంగా ప్రిస్కిప్షన్ కళ్ళద్దాలు ఎన్ని వచ్చాయి. ఎన్ని పంపిణీ చేశారు. వివరాలు అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ స్వయంగా వివి పాలెం లోని గుగులోత్ కృష్ణ ఇంటికి వెళ్ళి, వారి ఇంట్లో కంటి వెలుగు కార్యక్రమంలో పరీక్షలు చేసుకొని ప్రిస్ప్రిప్షన్ కళ్ళద్దాలు పొందిన వారిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. గుగులోతు కృష్ణకు, గుగులోత్ కావేరికి ప్రిస్కిప్షన్ కళ్ళద్దాలు అందినట్లు వీటితో కంటి చూపు చాలా మెరుగైనట్లు ఇప్పుడు చక్కగా కనిపిస్తున్నట్లు ఆనందం వెల్లిబుచ్చారు. పరీక్షలు ఉచితంగా నిర్వహించి, ఉచితంగా మందులు, కళ్ళద్దాలు అందించడం చాలా గొప్ప విషయమని వారు తెలిపారు. ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి రీడింగ్ కళ్ళద్దాలు వెంటనే ఇవ్వడం జరుగుతున్నట్లు, ప్రిస్కిప్షన్ కళ్ళద్దాలు అవసరమైనవారికి సరఫరా కోసం ఇండెంట్ చేసి, వారి వారి ఇండ్ల వద్దకే అందించే విధంగా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. జిల్లాకు 1888 ప్రిస్కిప్షన్ కళ్లద్దాలు ప్రాథమకి ఆరోగ్య కేంద్రాలకు చేరగా, ఇప్పటికే 1305 కళ్ళద్దాలు లబ్దిదారులకు ఆందజేసినట్లు ఆయన అన్నారు. జవనరి 18న ప్రారంభమైన కంటి వెలుగు కార్యక్రమం 100 పనిదినాల పాటు కొనసాగుతుందని, 55బృందాల ద్వారా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన అన్నారు. ప్రతి ఒక్కరూ కంటి పరీక్షలు చేయించుకుని కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. కలెక్టర్ తనిఖీ సందర్భంగా జిల్లా వైద్య, ఆరోగ్య అదికారిణి డా॥ బి మాలతి, వైద్యాధికారిణి డా॥ సంధ్యారాణి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## స్పోర్ట్స్ పాఠశాలల ప్రవేశాలకు విద్యార్థుల ఎంపికలు

### -ఐటిడిఏ పీవో గౌతమ్‌పోట్రు

**భద్రాచలం, ప్రభాతవార్త :**
2023 -2024 విద్యా సంవత్సరమునకు గాను పూర్వ ఖమ్మం జిల్లా గిరిజన సంక్షేమ శాఖ పరిధిలో నిర్వహించబడుతున్న రెండు మోడల్ స్పోర్ట్స్ స్కూల్ కిన్నెరసాని (బాలురు), కచేనపల్లి (బాలికలు), వాటర్ స్పోర్ట్స్ అకాడమీ బోయినపల్లి హైద్రాబాద్ నందు, 5వ



తరగతి ఇంగ్లీష్‌మీడియం పాఠశాలల్లో ప్రవేశాలకు గిరిజన విద్యార్థిని, విద్యార్థులకు జిల్లా స్థాయి ఎంపికలు నిర్వహించడం జరుగుతుందని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి గౌతమ్‌పోట్రు ఒక ప్రకటనలో తెలిపారు. భద్రాద్రికొత్తగూడెం జిల్లాకు చెందిన విద్యార్థిని, విద్యార్థులకు మోడల్ స్పోర్ట్స్ స్కూల్ కిన్నెరసాని పాల్వంచ నందు, ఖమ్మం జిల్లాకు చెందిన విద్యార్థిని, విద్యార్థులకు గిరిజన ఆశ్రమ హై స్కూల్ ఉసిరికాయలపల్లి ఖమ్మం జిల్లా నందు, ఈ నెల 25 నుండి 28 తేదీలలో జరుగు జిల్లా స్థాయి ఎంపికలకు 5వ తరగతి నందు ప్రవేశం కొరకు 31 ఆగష్టు 2023 నాటిని 9 నుండి 11 సంవత్సరాల వయస్సు గల ఆసక్తి గల గిరిజన విద్యార్థిని, విద్యార్థులు హాజరుకావాలని ఆయన అన్నారు. జిల్లా స్థాయి ఎంపికలలో బ్యాటరీ టెస్టు (9 అంశాల నందు) ప్రతిభ కనబరిచిన విద్యార్థిని, విద్యార్థులు మోడల్ స్పోర్ట్స్ స్కూల్ కిన్నెరసాని నందు 18 మార్చ్ 2023 నుండి 21 మార్చి 2023 తేదీలలో తుది ఎంపికలు నిర్వహించి ప్రతిభ కనబరిచి విద్యార్థిని, విద్యార్థులకు 5వ తరగతిలో ప్రవేశం కల్పించడం జరుగుతుందని అన్నారు. కావున సంబంధిత వ్యాయామ ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు, ఇట్టి విషయాన్ని గమనించి విద్యార్థిని,విద్యార్థులకు జిల్లా స్థాయి ఎంపికలకు హాజరగునట్లు చూడాల్సిందిగా ఆయన తెలిపారు. పూర్తి వివరాలకు గిరిజన సంక్షేమ శాఖ భద్రాచలం సంచాలకులు ఆర్.రమాదేవీ, గిరిజన సంక్షేమ శాఖ ఐటిడిఏ భద్రాచలం ఉపసంచాలకులు కృష్ణనాయక్‌ల 8978477345, 9440154345లను సంప్రదించాల్సిందిగా ఆయన సూచించారు.



## మంత్రి సబితా ఇంద్రారెడ్డిని కలిసిన వ్యాయామ ఉపాధ్యాయులు

**మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 16ః**
రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డిని హైదరాబాద్‌లో గురువారం ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు ఆధ్వర్యంలో వ్యాయామ ఉపాధ్యాయులు కలిశారు. తమసమస్యలను పరిష్కరించాలని కోరుతూ మంత్రికి వినతిపత్రం అందజేశారు. సమస్యల పరిష్కారానికి రాష్ట్రప్రభుత్వం తరుపున తాను అన్నివేళలా కృషిచేస్తానని హామీనిచ్చినట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో బి.రాఘవరెడ్డి, బి .కృష్ణమూర్తిగౌడ్, సుబ్రహ్మణ్యం, పోలెబోయిన అనిల్‌కుమార్, దినేష కుమార్‌గౌడ్, కిషోర్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యాల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలి



### -ఎస్పీ డాక్టర్ వినీత్.జి ఐపిఎస్
### -పోలీసులకు మెగా వైద్య శిబిరాన్ని ప్రారంభించిన ఎస్పీ

**కొత్తగూడెం,క్రైమ్ ప్రభాతవార్త:**
జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు జిల్లా పోలీసు శాఖలో పనిచేసే అధికారులు, సిబ్బంది కొరకు మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. రెండు రోజుల పాటు జిల్లాలోని పోలీసులందరికీ వైద్య పరీక్షలు నిర్వహించడానికి ఏర్పాటు చేసిన ఈ శిబిరాన్ని జిల్లా ఎస్పీ డాక్టర వినీత్.జి ఐపిఎస్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ విధులలో నిమగ్నమై ఉంటున్న పోలీస్ అధికారులు, సిబ్బంది ఆరోగ్యాలను దృష్టిలో ఉంచుకుని ప్రత్యేకంగా వారి కోసం ఈ వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారన్నారు. జిల్లా పోలీసు శాఖలో పనిచేసే ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గుండె, ఊపిరితిత్తులు, ఎముకలు, న్యూరాలజీ, కంటి చికిత్సలు, ఇతర ఆరోగ్య సంబంధిత చికిత్సల కొరకు నిపుణులైన వైద్యులను పిలిపించి ఈ శిబిరాన్ని ఏర్పాటు చేశారని తెలిపారు. పోలీస్ సిబ్బంది సంక్షేమానికి అన్ని రకాలుగా కృషి చేయడానికి ఎలలప్పుడూ మందుంటామని తెలిపారు. ఇచ్చట వైద్య పరీక్షలలలో ఎవరికైనా ఆరోగ్య సమసయలు ఉన్నటుల తేలితే వారిని పోలీసు శాఖ తరపున మెరుగై చికిత్స చేయించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన వైద్య బృందానికి, పోలీసు అధికారులకు కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం నూతనంగా నిర్మితమవుతున్న పోలీస్ అతిధి గృహం నిర్మాణ పనులను పరిశీలించారు. త్వరలోనే అన్ని రకాల క్రీడలకు సంబంధించి సౌకర్యాలను అందిస్తామని కూడా ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల ఎస్పీ ఆపరేషనస టి.సాయి మనోహర్, ఏఆర్ డిఎస్పీ విజయ్‌బాబు, భద్రాచలం ఏఎస్పీ పంకజ్ పరితోష్ ఐపిఎస్, కొత్తగూడెం డిఎస్పీ షేక్ అబ్దుల్ రెహమాన్, పాల్వంచ డిఎస్పీ వెంకటేష్, ఇల్లందు డిఎస్పీ రమణమూర్తి, సిఐలు, ఆర్ఐలు, ఎస్ఐలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.